సమావేశము - III
వాల్యూము - II
నెం. 4

వెల : రూ. 11-00
20 మార్చి, 2015
శుక్రవారము,
(శక సం. 1936,
ఫాల్గుణం - 29)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక

1. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు ... 1
2. 2015-2016 సంవత్సరపు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్లకొరకు అభ్యర్థనలు ... 11
3. కోత తీర్మానముల ప్రతిపాదన ... 12
4. సభా కార్యక్రమము : తెలుగుదేశం పార్టీ సభ్యుల సస్పెన్షన్ ఎత్తివేయుట గురించి ... 18
5. సభా కార్యక్రమము : వాయిదా తీర్మానాల అనుమతి గురించి ... 20
6. అనధికార తీర్మానాలు : ... 21
   1. తెలంగాణ సంస్కృతిని పెంపొందించడానికి ఒక విధానాన్ని రూపొందించడం గురించి
   2. రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో అవసరమైన డాక్టర్లు, వైద్య పరికరాలు, మందులను సమకూరుస్తూ 100 పడలక ఆసుపత్రులను నెలకొల్పడం గురించి
7. 2015-2016 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై చర్చ ... 22
8. సభా కార్యక్రమము ... 22
9. 2015-2016 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై చర్చ (కొనసాగింపు) ... 22
10. పంజాగుట్ట ఆఫీసర్స్ కాలనీ ప్రక్కన ఉన్న పార్క్‌లో పూర్తిగా కాలిపోయి గుర్తు తెలియని శవంపై హోం శాఖ మంత్రి వివరణ ... 39
11. 2015-2016 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై చర్చ (కొనసాగింపు) ... 39

# తెలంగాణ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూధనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| ఉప కార్యదర్శులు | : | డా.వి. నరసింహాచార్యులు |
| | | శ్రీమతి టి. సుశీల |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |
| | | శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీమతి ఎ. చంద్రభాగ |
| | | శ్రీమతి వి. ఎస్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

# తెలంగాణ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

## (మూడవ సమావేశము – ఐదవ రోజు)

## శుక్రవారం, మార్చి 20, 2015

(సభ ఉ. గం. 9.30 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

### నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

MR. SPEAKER: Question Hour.

### గుర్తింపు పొందిన వివిధ పత్రికలలో ప్రకటనలు

*71-(853)-Q.- శ్రీ ఎన్.వి. ఎస్. ఎస్. ప్రభాకర్ (ఉప్పల్):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో సమాచార, పౌర సంబంధాల శాఖ గుర్తింపుతో సర్క్యులేషన్‌లో ఉన్న దిన, వార, పక్షం, నెలవారీ మ్యాగజైన్ల సంఖ్య ఎంత;

(ఆ) ఏ ప్రాతిపదికపై ఈ మ్యాగజైన్లకు ప్రకటనలను ఇవ్వడమవుతున్నది;

(ఇ) రాష్ట్రంలో ఇప్పటివరకు అట్టి మ్యాగజైన్లకు ఇచ్చిన ప్రకటనల కోసం ఖర్చు చేసిన మొత్తం పరిమాణం ఎంత?

ఆర్థిక శాఖ మంత్రి ముఖ్యమంత్రి తరపున (శ్రీ ఈటెల రాజేందర్):– (అ) తెలంగాణ జిల్లాల నుండి రుజువు ప్రచురణ కలిగి వున్న భారత వార్తా పత్రికల రిజిస్ట్రార్ ధృవపత్రం ఆధారంగా 165 చిన్న దినపత్రికలను ఎంపానెల్డ్ చేయడం జరిగింది. ఐ&పిఆర్ శాఖలో ఎటువంటి పత్రికలు ఎంపానల్డ్ చేయబడలేదు.

(ఆ) ఆర్.ఎస్ ఐ ధృవపత్రం, రెగ్యులారిటి సారాంశం (సామాజిక ఆర్థిక/రాజకీయ/విద్యా మొదలైనవి) సంపాదకీయాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల వర్తింపు, న్యూస్ ప్రింట్ వినియోగం (మ్యాప్‌లిథో/ఆర్ట్ పేపర్), పుటల సంఖ్య (బ్లాక్ & వైట్/కలర్)ను తగు విధంగా పరిశీలనలోకి తీసుకొని తాత్కాలిక ప్రతిపదికన నియతికాలిక మ్యాగజైన్లలో ప్రకటనలను జారీ చేయడమవుతుంది.

(ఇ) నియమించిన తేదీ నుండి ఇప్పటి వరకు రూ. 34,24,500/– లు

**శ్రీ.ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ :** అధ్యక్షా, ప్రభుత్వానికి సంబంధించిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు కావచ్చు, ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను ప్రజలలోకి తీసుకువెళ్లడానికి ప్రచార సాధనాలు కీలకపాత్ర పోషిస్తాయి. దీనిలో కొన్ని పత్రికలు, ప్రచార సాధనాలు పరిశీలించినట్లయితే ఎలక్ట్రానిక్ మీడియా కూడా అత్యంత కీలకమైనటువంటి భూమిక పోషిస్తున్నవని మనకు తెలుసు. ఈ ప్రశ్న ముఖ్య ఉద్దేశం, ఆంతర్యము, పథకాలకి విస్తృత స్థాయిలో ప్రచారం కావాలన్నది, తెలంగాణ ప్రభుత్వం 'కళ్యాణలక్ష్మి', 'షాదిముబారక్' వంటి కార్యక్రమాలు జూన్ రెండు నుంచి అమలు జరుపుతున్నవి. కాని గడిచిన మూడు మాసాలు పెళ్లిల్లకు ప్రధానమైనటువంటివి. కాని వాస్తవంగా ఎస్.సి., ఎస్.టి., మైనారిటీ, వర్గాల వారికి ఈ పథకాలు ఆశించినంత స్థాయిలో చేరడం లేదు. నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నదేమంటే ప్రభుత్వం ఏవైతే సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెడుతోందో వాటికి సరైనటువంటి ప్రచారం జరగడం లేదు. కనుక ప్రచార సాధనాలను సమ దృష్టితో చూసి నిధులు అందించాలన్నది నా మనవి. దీనితోపాటు ఏజెన్సీలకు సంబందించి ప్రకటనలను ఇచ్చే అవకాశం ఒక ఏజెన్సీకి మాత్రమే ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తున్నది. కాని అలా కాకుండా అన్ని ఏజెన్సీలకు ప్రచార బాధ్యతలు ఇవ్వాలని కోరుతున్నాను. మరొక విషయం మాస పత్రికలు, పక్ష పత్రికలు, వార పత్రికల గురించి తెలుపుతున్నాను. రాష్ట్రంలో ప్రధానమైనటువంటి కులాలు, వెనుకబడిన కులాలు, దళిత, గిరిజన, ఇతర కుల సంఘాలకు సంబంధించినటువంటి మాస, వార, పక్షపత్రికలు నడుస్తున్నాయి. ఈ రోజు ప్రభుత్వం కొన్ని కులాల వారికి మాత్రమే చేపడుతున్నటువంటి పథకాలు అమలు, బాగా విరివిగా జరగాలంటే ఆ కుల సంఘాలకు సంబంధించినటువంటి మాస, పక్షపత్రికలను

గుర్తించి వాటికి ప్రకటనలు ఇస్తే అవి కింది స్థాయి వారి వరకు వెళ్లే అవకాశం వుందని, అలాగే వీటికి కావలసినటువంటి నిధులు కేటాయించాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

**శ్రీ ఈటల రాజేందర్ః** అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన దానిలో అనేక మంచి సూచనలు వున్నాయి. అలాగే ఒకే ఏజెన్సీకి ప్రకటన బాధ్యత ఇవ్వాలని ప్రభుత్వానికి లేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత మొట్టమొదటిసారిగా పారదర్శకత వుండాలని, ఒక మంచి పద్ధతిని ప్రవేశపెట్టాలనే సంకల్పంతో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కమిటీ ఒకటి తయారుచేసి గతంలో మొత్తం ఎటువంటి వ్యవహారాలు జరిగాయో వాటిని కమిటీ సమీక్షించి, ప్రభుత్వానికి పదిహేడు సిఫార్సులను చేసింది. ఇంత గొప్ప కార్యక్రమాలు జరుగుతున్నా వాటికి నిధులు అందిస్తున్నా, పథకాలకు సరైనటువంటి ప్రచారం జరగలేదని ముఖ్యమంత్రిగారన్నారు. ఏ కార్యక్రమాలు చేసిన ఉట్టి ప్రచారం కాకుండా దానిని మంచిగా అమలులోనికి తేవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం మూడింటిని అమలు చేయాలనుకున్నది. 1. Government will announce a new Empanelment Policy. 2. Government will not allow any misuse of funds towards Advertisement. 3. We will consult all and take a Policy Decision. ఇప్పటికే 'షాదీముబారక్', 'వాటర్ గ్రిడ్', 'సన్న బియ్యాన్ని నాలుగు నుంచి ఆరు కిలోలకు' పెంచినటువంటి ప్రజాకర్షక కార్యక్రమాలకు ప్రకటనలిచ్చుకొనే సాంప్రదాయం ఉంది. నానీ తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ప్రచారం ఎందుకు చేసుకోలేక పోయిందన్నది ఒక అంశం. మరియు ప్రజలను విద్యావంతులను చేస్తే కళ్యాణలక్ష్మి వంటి పథకాలు గ్రాస్ రూట్ లెవెల్‌కి వెళతాయన్నది రెండవ అంశం. గత సంవత్సరం ముప్పైలక్షల రూపాయలు ఖర్చు చేసినా కూడా ఫలితాలు ఆశించిన స్థాయిలో లేవు, కనుక వచ్చే సంవత్సరం లోపు పథకాలకు విస్తృత స్థాయిలో ప్రచారం జరగాలని నిధులను అలకేషన్ చేశాము. ఒక ఏజెన్సీకి కోట్ల రూపాయలు ఇచ్చే విధంగా కాకుండా కుల సంఘాల పత్రికలు, చిన్న పత్రికలు, ప్రజలకు దగ్గరగా గ్రాస్ రూట్‌లెవెల్లో మంచి సంబంధం కలిగిన పత్రికలను తెలంగాణ ప్రభుత్వం ఆదరిస్తుంది. అలాగే తెలంగాణ ప్రభుత్వం నీ, నా అనే బేధ భావం లేకుండా పారదర్శకత పాటిస్తుందని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

**శ్రీ.ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ః** అధ్యక్షా, ప్రధాన దిన పత్రికలు, ప్రచార సాధనాలకు సంబంధించిన విషయంలో వాటి యొక్క సర్క్యులేషన్‌ని బట్టి, పాపులారిటీని బట్టి, దిన పత్రికలను ఎలాంటి వివక్ష లేకుండా సమ దృష్టితో చూస్తూ ప్రకటనలివ్వాలని, అలాగే ఛానల్స్‌కి సంబంధించి ఒక కార్యక్రమాన్ని ప్రజలలోకి తీసుకెళ్లాలంటే మనకున్న ఏకైక సాధనం, మార్గం టి.వి. అలాగే టి.విల ద్వారా మన పథకాలు లబ్దిదారునికి చేరే విధంగా, లబ్ధిదారుడు వాటిని గుర్తించే విధంగా ప్రచారం జరగాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ ఈటల రాజేందర్ః** అధ్యక్షా, వచ్చే ఆర్థిక సంవత్సరానికి మనం ఏ కార్యక్రమాలు తీసుకున్నామో వాటిని గ్రాస్ రూట్ లెవెల్‌కి తీసుకెళ్లడానికి, ప్రజల చెంతకు చేరడానికి తప్పకుండా ప్రయత్నం చేస్తాం, అలాగే చిన్న పత్రికలు చాలా ముఖ్య పాత్ర వహిస్తాయి, కనుక ఎక్కడ వివక్షకు తావులేకుండా చూస్తాము. కాని గతంలో పరిచయం వున్న వారికి లక్షలు, లక్షలు ఇచ్చే పద్ధతి ఏదైతే వుందో, అలాకాకుండా సమానంగా అందరికి సమ న్యాయం జరిగే విధంగా, ప్రచారం కలిగే విధంగా, రాబోయే కాలంలో తప్పకుండా ప్రయత్నం చేస్తామని చెబుతున్నాను.

**మిస్టర్ స్పీకర్ః ప్రశ్న నెం.72 (942)**

**కాకతీయ రాజుల ప్రాచీన కట్టడాలు**

*72(942)-Q.- సర్వశ్రీ ఆరూరి రమేష్ (వర్ధన్‌పేట), ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ (ఉప్పల్):– ఎస్.టి. సంక్షేమం, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) స్టేషన్ ఘన్‌పూర్, జనగాము ప్రాంతాలలో ప్రఖ్యాతి గాంచిన కాకతీయ సామ్రాజ్యానికి చెందిన అనేక కోటలు, ఇతర ప్రాచీన నిర్మాణాలు ఉనికిలో ఉన్నాయన్న విషయం వాస్తవమేనా;

(ఆ) సదరు నిర్మాణాలన్నియు శిథిలావస్థ పరిస్థితిలో ఉన్నాయన్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా;

(ఇ) వాటిని అభివృద్ధి చేసి, పర్యాటక సర్క్యూట్‌లో చేర్చడానికి ఏదేని ప్రణాళికతో ప్రభుత్వం ముందుకురావడం జరుగుతుందా?

ఎస్.టి. సంక్షేమ, పర్యాటక, సాంస్కృతిక శాఖా మంత్రి (శ్రీ చందులాల్ అజ్మీరా):– (అ) అవునండీ

(ఆ)&(ఇ) ఈ ప్రాంతంలో, ఆర్థిక సంఘం గ్రాంట్లను వినియోగిస్తూ రూ. 110.00 లక్షల వ్యయంతో ఇదివరకే కోటలు, దేవాలయాలు, పురాతన కట్టడాల పరిరక్షణ, పునరుద్ధరణను చేపట్టడం జరిగింది. వరంగల్ పర్యాటక సర్క్యూట్ అభివృద్ధి చెందిన తర్వాత ఈ ప్రదేశాలు కూడా పర్యాటకులను ఆకర్షిస్తాయి.

**శ్రీ.ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ః** అధ్యక్షా, కాకతీయ రాజుల యొక్క రాజ్యానికి, మన తెలంగాణకి చాలా దగ్గర సంబంధం వుంది.

అలాగే దీనిలో అంతర్భాగంగా మనం వున్నాము. ఆ చరిత్రని, వైభవాన్ని, సంస్కృతిని, పూర్తిగా పరిరక్షించవలసిన బాధ్యత మన అందరి పైనా వుందని నేను ఈ సంధర్భంగా భావిస్తున్నాను. మంత్రిగారు సమాధానం చెబుతూ ఘనపూర్‌కి సంబంధించినటువంటి దేవాలయాల గురించి చెప్పారు. ఈ దేవాలయల అభివృద్ధికి ప్రభుత్వం ద్వారా కొంత ప్రయత్నం జరిగింది. కాని వాస్తవంగా చూస్తే వీటికి చాలా పెద్ద చరిత్ర వుంది. వీటితోపాటుగా చాలా శక్తివంతమైనటువంటి శివ, విష్ణు దేవాలయాలు వున్నాయి. వీటితోపాటు అనుబంధంగా శైవ దేవాలయాలు కూడా అక్కడ వున్నటువంటి మాట వాస్తవమే. ఏ స్థాయిలో అయితే అభివృద్ధి చేయాలో ఆ స్థాయిలో అభివృద్ధికి కావలసినటువంటి ప్రణాళికలు మనం రూపొందించుకోలేదనే మాట వాస్తవం. ఇరవైరెండు కట్టడాలు శిథిలావస్థలో వున్నాయి. ఏ రోజు పడిపోతాయోనన్న భయంతో ప్రజలు వున్నారు.

9.45 ఉ. ఆనాటి కట్టడాలు, డిజైన్లు, స్కల్ప్చర్‌ని కాపాడడానికి అనేక మంది ప్రముఖులు భారతదేశంలో ఉన్నారు. ఆనాటి స్ట్రక్చర్స్‌ని కాపాడడం కోసం ప్రత్యేకంగా నిష్ణాతులను పిలిపించవలసిన అవసరం ఉందని భావిస్తున్నాను. గౌరవ ఉపముఖ్యమంత్రి గారు ఇక్కడే సభలో ఉన్నారు. మొన్న కేంద్రప్రభుత్వం కూడా వరంగల్లుకి సంబంధించిన విషయమై ప్రత్యేక దృష్టిసారించి, రూ. 500 కోట్లు కేటాయిస్తామని చెప్పడం జరిగింది. ముందుగా రూ. 40.54 కోట్లు విడుదల చేయడం జరిగింది. ఈ శిథిలావస్థలో ఉన్నటువంటి దేవాలయాలను మనం కాపాడుకోవలసిన అవసరం ఉందని భావిస్తున్నాను. మన రాష్ట్రంలో యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోకపోతే ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి ఉంది. ఈ మధ్యనే నేను సందర్శించడం జరిగింది. అక్కడ రాళ్లను, శిలలను, వాటి మీద చెక్కిన రాతలను చూడడం జరిగింది. నిధి, నిక్షేపాలను కూడా వాళ్లు చూపిస్తున్నారు. కేటాయించిన కేటాయింపులు సరిపోవు కాబట్టి అదనంగా నిధులు మంజూరు చేస్తే బాగుంటుందని మీ ద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

శ్రీ ఏ. చందూలాల్ : అధ్యక్షా, కాకతీయ చరిత్ర వైభవాన్ని ప్రపంచానికి చాటడానికి వివిధ పథకాలను చేయబోతున్నాము. ఘన్‌పూర్, ములుగు దేవాలయాలకు సంబంధించి రెండు కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను చేపట్టబోతున్నాము. వారు చెప్పినట్లుగా, కట్టడాలకు, గుళ్ళు, గోపురాలకు సంబంధించి ప్రభుత్వం తగు చర్య తీసుకుంటుదని మనవి చేస్తున్నాను.

శ్రీ హనుమంత్ షిండే (జుక్కల్): అధ్యక్షా, జుక్కల్ నియోజకవర్గంలో కౌలాస్ ఖిల్లా అనే పురాతన ఖిల్లా ఉంది. అక్కడ పురాతనమైన బురుజు, ఎలివేటెడ్ ప్లేస్‌లో ఉంది. ఆ బురుజు మీద నిలబడితే జుక్కల్ నియోజకవర్గంలోని ప్రతి ప్రదేశం కనబడుతుంది. అంతేకాకుండా అక్కడ ఫిరంగులున్నాయి. భవాని మాత మందిరం కూడా ఉంది. ప్రతి సంవత్సరం దసరా పండుగకు వేలాది మంది అక్కడికి వచ్చి మొక్కులు తీర్చుకోవడం జరుగుతుంది. కాని అక్కడికి వెళ్లడానికి రహదారి సరిగ్గా లేదు. కౌలాస్ ఖిల్లాను పర్యాటకకేంద్రంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఆర్. రవీంద్రకుమార్ (దేవరకొండ): అధ్యక్షా, మా దేవరకొండ నియోజకవర్గంలో ఒక పురాతన ఖిల్లా ఉంది. దేవరకొండ అనే పేరు ఎలా వచ్చిందంటే, ఆ గ్రామం చుట్టూ కొండలు ఉండడం వల్ల, వాటి మీద దేవుళ్లు ఉండడం వల్ల ఆ పేరు వచ్చింది. అదే విధంగా వెలమరాజులు పరిపాలన చేసినప్పుడు పెద్దఎత్తున ఖిల్లాను అభివృద్ధి చేయడం జరిగింది. మన రాష్ట్ర చిహ్నమైన పూర్ణకుంభం దేవరకొండ ఖిల్లానుండి సేకరించడం జరిగింది. దేవరకొండ ఖిల్లా దగ్గర నిక్షేపాలు, వజ్రాలు, వైడూర్యాలు ఉన్నాయని కొంతమంది దుండగులు బాంబ్ బ్లాస్ట్ చేసి అక్కడున్న ప్రదేశాన్ని విచ్ఛిన్నం చేశారు. దేవరకొండ ఖిల్లాను అభివృద్ధి చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. అటు నాగార్జున సాగర్, ఇటు శ్రీశైలం ప్రాజెక్ట్‌కు వచ్చే పర్యాటకులకు దేవరకొండ ఖిల్లాను కూడా చూడడానికి అనుకూలంగా ఉంటుందని తెలియజేస్తున్నాను. అందరికీ అనుకూలంగా ఉండే దేవరకొండ ఖిల్లాను అభివృద్ధి చేయడం కోసం, రహదారులకు, కోటబురుజ నిర్మాణానికి రూ. 10 కోట్లు మంజూరు చేయాలని నేను గతంలో ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ముఖ్యమంత్రి గారు ఆలోచన చేసి దేవరకొండ ఖిల్లాను అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఏ. చందూలాల్ : అధ్యక్షా, కాకతీయ సర్క్యూట్‌కి సంబంధించి 90 కోట్ల రూపాయలను కేటాయించాలని గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు ప్రతిపాదనలు పంపించడం జరిగింది. ఆ డబ్బు మంజూరయ్యింది. ఫండ్స్ రిలీజ్ కాగానే వెంటనే పనులు చేపట్టడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. కౌలాస్ ఖిల్లాకు సంబంధించి యాభై లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. అదే విధంగా దేవరకొండ ఖిల్లాకు సంబంధించిన విషయం కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

మిస్టర్ స్పీకర్ : సభ్యులకి ఒక సూచన. మీరు రిలవెంట్ క్వశ్చన్స్ అడిగితే మినిస్టర్లకు సమాధానం చెప్పడానికి బాగుంటుంది. వేరే వేరే

సబ్జెక్ట్‌కి వెళ్తే ఆన్సర్ చెయ్యడానికి ఇబ్బంది వస్తుంది కాబట్టి రిలేటెడ్ క్వశ్చన్స్ అడగండి.

శ్రీ పువ్వాడ అజయ్‌కుమార్ (ఖమ్మం): అధ్యక్షా, ఖమ్మం పట్టణంలో ఒక పురాతన ఖిల్లా ఉంది. గతంలో టూరిజం డిపార్ట్‌మెంట్ దాన్ని అభివృద్ధి చేయడం జరిగింది. స్తంభాద్రి ఉత్సవాల సమయంలో ఖమ్మం ఖిల్లా దగ్గర కూడా ఉత్సవాలు జరుగుతాయి. ప్రస్తుతం ఈ ఖిల్లా పరిస్థితి చాలా ఘోరంగా ఉంది. రెండు నెలల క్రితం మా జిల్లా మంత్రి వర్యులు ఆ ఖిల్లాపైకి వెళ్లారు. అన్నీ పరిశీలించి, దాన్ని అద్భుతంగా డెవలప్ చేస్తామన్నారు కాని దాని గురించి మాట్లాడడం లేదు. ఈ ఖిల్లాకు చుట్టుపక్కల ..... ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్ ఆంక్షల ప్రకారం రెండు వందల మీటర్ల రేడియస్‌లో ఎటువంటి ప్రైవేట్ కట్టడాలకి అనుమతులు ఇవ్వడం లేదు. ప్రైవేట్ స్థలాలున్నాయి కాని ఇళ్లు కట్టుకోడానికి పర్మిషన్స్ ఇవ్వడం లేదు. పేదవారికి వంద గజాలు, రెండు వందల గజాల స్థలం ఉన్నా ఇళ్లు కట్టుకోలేకపోతున్నారు. ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్ ఆంక్షను కొంత సడలిస్తే పేద వాళ్లు ఇళ్లు కట్టుకునే పరిస్థితి ఉంటుంది. వాళ్లు కట్టుకున్న ఇళ్లన్నీ అక్రమ ఇళ్లు అవుతున్నాయి. ఈ విషయమై ప్రభుత్వం పరిశీలించి ఆంక్షలు సడలించడానికి అవకాశం ఉందా? మా ఖమ్మం ఖిల్లాకు ప్రభుత్వం నిధులు కేటాయించి అభివృద్ధి పరచడానికి అవకాశం ఉందా అనేది మంత్రి గారు పరిశీలించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ : అధ్యక్షా, శిధిలావస్థలో ఉన్న కట్టడాలు ఇంకా ఏమైనా ఉన్నాయా, వాటి గురించి దృష్టికి ఏమైనా వచ్చాయా అని మంత్రి గారిని అడిగాను. భాగవతం రాసిన పోతన సమాధి శిధిలావస్థలో ఉందని, దానిని మెరుగుపరచడానికి ప్రయత్నం చేస్తున్నామనే మాట మంత్రి గారి నుండి వస్తుందేమోనని ఆశించాను, దాని గురించి వారు ప్రస్తావన చెయ్యలేదు. పాలకుర్తి సోమనాథ కవి స్వగృహం, వారి సమాధి శిధిలావస్థలో ఉన్నాయి. దాని గురించి కూడా మంత్రి గారు చెప్పడం మరచిపోయారు. పోతన, సోమనాథ సమాధులు శిధిలావస్థలో ఉన్నాయని చెప్పాను. కనీసం అక్కడున్న శివ, విష్ణు మందిరాలకు రోడ్లను మనం వెయ్యలేని పరిస్థితిలో ఉన్నాము. వీటిని వార్‌ఫుటింగ్ మీద టేకప్ చెయ్యాలని కోరుతున్నాను. కేంద్రం గుర్తించింది అధ్యక్షా. కడియం శ్రీహరి గారు పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. అటువంటిది రాష్ట్ర ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుందనే విషయం పైన సమాధానం చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం): అధ్యక్షనా నియోజకవర్గంలో వాజేడు మండలంలోని లోటుపిట్ట గ్రామం వద్ద ఒక ఖిల్లా ఉంది. మే 9,10,11 తేదీలలో ఏటూరునాగారం, మంధని, మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర నుండి లక్షా యాభై వేల మంది జాతరకు వస్తారు. అక్కడకి వెళ్లడానికి రోడ్లు సరిగ్గా లేవు, మంచినీటి సౌకర్యం లేదు. ఇంతకు ముందు ప్రభుత్వాలకు కూడా ఈ విషయమై విజ్ఞప్తి చేయడం జరిగింది. ఆ కోటను అభివృద్ధి చేయడానికి రూ.10-15 కోట్లు ఇవ్వాలని, ఈ విషయమై పరిశీలించాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ గంగుల కమలాకర్ (కరీంనగర్): అధ్యక్షా, కరీంనగర్ జిల్లాను ఎలగొండల జిల్లాగా పిలిచేవారు. మానేరు నది రిజర్వాయర్ ఒడ్డున ఎలగొండుల ఖిల్లా ఉంది. ఆ ఖిల్లాకి సంబంధించి గతంలో సెంట్రల్ గవర్నమెంట్ టూరిజం డెవలప్‌మెంట్‌కి అయిదు కోట్ల రూపాయలు రిలీజ్ చెయ్యడం జరిగింది. లైటింగ్, డెకొరేషన్ చేస్తున్నారు. ఆ ఖిల్లాను అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలని, టూరిజం స్పాట్‌గా చెయ్యాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎలగొండుల ఖిల్లాను మంచి టూరిజం స్పాట్‌గా చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ డి. మనోహర్ రెడ్డి (పెద్దపల్లి): అధ్యక్షా, కాకతీయుల ప్రాచీన కట్టడాలు కేవలం వరంగల్ జిల్లాలోనే కాదు యావత్ తెలంగాణలో ఉన్నాయి. తెలంగాణలోని శిధిలావస్థలో ఉన్న దేవాలయాలకు సంబంధించి ఈ ప్రభుత్వం తీసుకున్నటువంటి చర్య ఏమిటి? కరీంనగర్ జిల్లా నగునూరు గ్రామంలోని శివాలయం పూర్తిగా శిథిలమయ్యింది. రామగుండం నియోజకవర్గంలో ఒక త్రికూటాలయం ఉంది. అది కుడా శిధిలావస్థలో ఉంది. వేములవాడ, కొండగట్టు, ధర్మపురి దేవాలయాలను పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

**10.00 ఉ.**

శ్రీ ఏ. చందులాల్: అధ్యక్షా, బొమ్మెర పోతన పథకం కాకతీయ సర్క్యూట్‌లో ఉంది. ఖమ్మం అభివృద్ధి కొరకు రూ.20లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. పురావస్తు చట్టం ప్రకారం భారత ప్రభుత్వానికి సంబంధించిన సవరణ మన పరిధిలోకి రాదని తెలియజేస్తున్నాను. కరీంనగర్ జిల్లా జగిత్యాలో త్రికుటుంబ భూముల కోసం రూ.20లక్షలు కేటాయించడం జరిగింది. పులివెందుల కోటలో సౌండ్ అండ్ లైటింగ్ కొరకు కోటి రూపాయలని విడుదల చేయడం జరిగింది. అతి త్వరలో ఈ పనులను కూడా ప్రారంభిస్తామని తెలియజేస్తున్నాను. ఇవన్నీ ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి.

శ్రీ కడియం శ్రీహరి (ఉప ముఖ్యమంత్రి–విద్యాశాఖ): గౌరవ మంత్రివర్యులు చాలా సమాచారాన్ని ఇవ్వడం జరిగింది. వారి

సమాచారానికి సప్లిమెంటరీగా వరంగల్-కరీంనగర్ మెగా టూరిజం సర్క్యూట్‌కు సంబంధించిన 89కోట్ల 93లక్షల రూపాయల ప్రతిపాదనను రాష్ట్రప్రభుత్వం నుంచి కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. దీనిలో 88కోట్ల71లక్షలు కేంద్ర ప్రభుత్వం, ఒక కోటి ఇరవై లక్షలు రాష్ట్ర ప్రభుత్వం షేర్ చేసుకోవలసిన అవసరం ఉంటుంది. ఇంతకు గౌరవ సభ్యులు ప్రభాకర్ గారు అడిగినట్లుగా చరిత్ర ప్రసిద్ధి గాంచిన 17 కట్టడాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ఇందులో పొందుపరచడం జరిగింది. ఇందులో కొలనుపాక టెంపుల్స్, పాలకుర్తి సోమనాథ దేవాలయం, పోతన పుట్టిన ప్రదేశం -బమ్మెర, గన్‌పూర్ టెంపుల్స్, పాండవుల గుట్టలు, వరంగల్ ఫోర్ట్, వెయ్యి స్తంభాల గుడి, భద్రకాళి టెంపుల్, పద్మాక్షి టెంపుల్, బాలంపేట టెంపుల్స్ అండ్ లేక్, లక్నవరం ఐల్యాండ్, ఐనవోలు టెంపుల్, పాకాల స్యాంక్చ్యురీ, తాడువాయి స్యాంక్చ్యురీ, మంథని టెంపుల్, రామగిరి ఫోర్ట్ ఈ 17 ప్రదేశాలను కూడా ప్రభుత్వం గుర్తించి వీటిని అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ప్రపోజల్స్‌ను పంపించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం కూడా in principle acceptance ఇచ్చి ఉత్తర్వులు కూడా జారీ చేసింది. నిధులు రిలీజ్ అయిన వెంటనే ప్రభుత్వం ఈ ప్రదేశాలన్నింటిని కూడా అభివృద్ధి పరచడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని సభ్యులందరికి తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

*73(639)-Q.- శ్రీమతి డి.కె. అరుణ (గద్వాల్):- ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 2014-15 బడ్జెటులో కేంద్రప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి రూ. 14,443.00 కోట్లను మంజూరు చేసి, ఇప్పటివరకు రూ. 2,483 కోట్లను మాత్రమే విడుదల చేసి విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, మిగిలిన రూ. 11,960 కోట్ల మొత్తాన్ని పొందడానికి తీసుకున్న చర్యలేమిటి?

ఆర్థికశాఖ మంత్రి (శ్రీ ఈటెల రాజేందర్):- (అ) అవునండీ, కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ పుస్తకాలు, గత రాబడుల ఆధారంగా కేంద్ర సహాయ పథకాల క్రింద 2014-15 బడ్జెటు అంచనాలలో రూ. 14,443.00 కోట్లను తెలంగాణ ప్రభుత్వం అంచనా వేసింది. 26-02-2015 నాటికి కేంద్ర ప్రభుత్వం నుండి రూ. 4,124.68 కోట్ల మొత్తం అందింది.

(ఆ) మిగిలిన మొత్తాన్ని విడుదల చేయించుకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించడం జరుగుతున్నది.

శ్రీమతి డి.కె. అరుణ: అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం నుంచి మన రాష్ట్రానికి 14,443 కోట్ల రూపాయల రాబడిని అంచనా వేస్తున్నామని గత బడ్జెట్‌లో మన ప్రభుత్వం చెప్పడం జరిగింది. దానిలో మనకు ఇప్పటివరకూ 4124.61కోట్ల రూపాయలు మాత్రమే వచ్చాయని మంత్రి గారు చెప్పడం జరిగింది. ఈ నిధుల్లో మనం ఎంత వరకు ఖర్చు చేశామని, ఇంకా ఎంతవరకు నిధులు రావాలని, ఖర్చు చేసిన దానిపై U.C.ని ప్రభుత్వానికి పంపించకపోయినందునే మనకు నిధులు రాలేదనే ఒక భావన కూడా ఉన్నది. మనకు కేంద్ర నుంచి రావాల్సిన నిధుల్లో కేవలం 4,124.61కోట్లు అనగా దాదాపుగా 33శాతం నిధులు మాత్రమే మనకు రావడం జరిగింది. ఇంకా 10,219 కోట్లరూపాయల వరకు రావాల్సిన అవసరమున్నది. నిధులు రావాల్సిన ఆయా శాఖల మంత్రులు కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి ఆ నిధులను రాబట్టుకోవాలని లేదా ఆర్థికమంత్రి గారు అన్ని శాఖల తరుపున కేంద్రంతో చర్చలు జరిపి తెలియజేయాలని కోరుతున్నాను. ఆయా శాఖల్లో కావలసిన అభివృద్ధి పనులను చేపట్టడానికి , మార్చి నెల ముగిస్తున్నందున త్వరగా ఈ నిధులు రాబట్టుకోవడానికి చర్యలు చేపట్టాలని, ఎప్పటిలోగా ప్రభుత్వం ఆ నిధులను రాబడుతుందనే విషయాన్ని తెలియజేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, 14,443కోట్లల్లో మొత్తం కూడా కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినదే కాకుండా దాంట్లో రాష్ట్రప్రభుత్వ వాటా కూడా కలిసి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం నుంచి 11,781.25కోట్ల రూపాయలు రావలసి ఉండగా 4,306.27కోట్ల రూపాయలు ఇప్పటికే రావడం జరిగింది. అయితే కేంద్ర ప్రభుత్వం రివైజ్డ్ ఎస్టిమేట్స్‌లో వాళ్లవాళ్ల బడ్జెట్‌ను అంచనా వేసుకొని మీ రాష్ట్రానికి ఇన్ని నిధులను ఇవ్వలేమని, వాళ్లు మళ్లీ కట్‌షాట్ చేసుకున్నారు. చివరగా మనకు 8వేల కోట్ల రూపాయలు మాత్రమే వస్తాయనే సమాచారం మనకు ఇవ్వడం జరిగింది. ఒకవేళ ఈ లెక్కల ప్రకారం ఇవ్వదలచినట్లయితే మన రాష్ట్రానికి మరో 4వేల కోట్ల రూపాయలు రావాల్సిన అవసరమున్నది. బడ్జెట్‌లో కేంద్రం నిధులిస్తామని చెప్పినటువంటి శాఖలను నేను ఇప్పటికే నాలుగైదు సార్లు పరిశీలనకై సంప్రదించడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు మరియు అధికారులు అనేక సార్లు కూడా కేంద్రానికి వెళ్లి రావడం జరిగింది. డిసెంబర్ నెలలో మంత్రులను కూడా శాఖల వారిగా వారికి రావాల్సిన నిధుల బకాయి వివరాలను తెలియజేసి వాటిని రాబట్టుకోవడం కోసం కేంద్రం దగ్గరికి పంపించడం జరిగింది. అన్ని శాఖల మంత్రులు మరియు అధికారులు కేంద్రంతో రెండు, మూడు సార్లు

సంప్రదించడం జరిగింది. పంచాయతిరాజ్‌శాఖ మంత్రి గారు కేంద్ర ప్రభుత్వం నుంచి చెక్‌ను కూడా స్వయంగా తీసుకొని వచ్చిన సందర్భం కూడా ఉంది. కొత్తగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడినందున ప్రజలకు అనేక ఆస్పిరేషన్ ఉంటాయి , అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేయాల్సిన అవసరం ఉన్నందున, నిధుల సమీకరణ అనేది అత్యంత ప్రధానమైన అంశం. కేంద్ర ప్రభుత్వాన్ని FRBM సడలింపు చేయాలని కోరినప్పటికి కూడా వాళ్లు చేయలేదు. కొత్తగా రాష్ట్రం ఏర్పడినందున కొంత గ్రాంట్ అడిగినప్పటికి దానిని కూడా వాళ్లు చేయలేదు. సమైక్య రాష్ట్రంలో CST వాటా బకాయి 12వేలు కోట్ల రూపాయలు ఉండగా, దాంట్లో తెలంగాణ వాటాకు రూ. 5వేల కోట్లపైచిలుకు వచ్చేటువంటి ఆస్కారమున్నది. GST యింప్లిమెంటేషన్ చేయాలంటే మీరు బకాయిలు పడిన వాటాను, మాకు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా తాత్సారం చేస్తున్న డబ్బులను మాకు ఇచ్చి విశ్వాసాన్ని పాదుకొల్పాలని, ఆ తరువాత మాత్రమే ఈ విధానాన్ని అమలు చేయాలని కేంద్ర ఆర్థికశాఖ మంత్రిగారిని అనేక సార్లు అభ్యర్థించడం జరిగింది. ఫిబ్రవరి వరకు తీసుకొన్న డబ్బులు కాకుండా రావలసిన మిగతా డబ్బుల కోసం తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి గారు, మంత్రులందరం కూడా ప్రయత్నం చేస్తామని మీ ద్వారా సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీమతి డి.కె. అరుణః అధ్యక్షా, మనది కొత్త రాష్ట్రం. మన కొత్త రాష్ట్రంలో ప్రజలకు ఎన్నో ఆకాంక్షలను కలిపించడం జరిగింది. కేంద్రం నుంచి రావాల్సిన నిధుల్లో కేంద్రం వాటాగా రూ.11,781.25 కోట్లు మరియు మిగతాది రాష్ట్రవాటగా ఉంటుందని మంత్రి గారు చెప్పడం జరిగింది. దానిలో కేవలం రూ.8వేల కోట్లే వచ్చే అవకాశముందని చెప్పడం జరిగింది. కేంద్రం నుంచి రావాల్సిన వాటాలో దాదాపుగా 3వేల కోట్ల రూపాయల పైచిలుకు నష్టపోతున్నాము. కేంద్రం నుంచి రూ.4,124.61 కోట్లు వచ్చినప్పటికికూడా వాళ్లు చెప్పినదాంట్లోనే ఇంకా 4వేల కోట్లు రావాల్సిన అవసరమున్నదని ఆర్థిక శాఖ మంత్రి గారు చెప్పడం జరిగింది. కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేదిశగా, కేంద్రం నుంచి మనకు రావాల్సిన ప్రతి పైసాను కూడా రాబట్టుకునేందుకై ప్రతిపక్షాలన్నింటిని కూడా కలుపుకొని కేంద్రం వద్దకు వెళ్లాలని ఆర్థిక మంత్రి గారిని కోరుతున్నాను. మనకు కేంద్రం నుంచి రావాల్సిన ప్రతి రూపాయిని కాకుండా వదలకుండా కేంద్రం నుండి రాబట్టుకోవడానికి కేంద్రంపై ఒత్తిడి తెచ్చే విధంగా అక్కడ ఉన్నటువంటి మన రాష్ట్ర ఎంపీలను మరియు ఇక్కడినుండి అన్ని పక్షాలను కలుపుకొని ఒక కమిటీగా వెళ్లి నీటిని సాధించికునే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ః అధ్యక్షా, గౌరవ సభ్యురాలే స్పష్టం చేయడం జరిగింది. అలకేట్ చేయబడిన డబ్బులను పరిగణలోకి తీసుకోకుండా వారు ఆయా శాఖలను బేరీజు వేసుకొని ప్రతి రాష్ట్రానికి కూడా ఇంత మొత్తంలో నిధులు వచ్చే ఆస్కారమున్నదని చెబుతారు. అలకేట్ చేసినప్పటికీ అవి మంజూరు చేయబడవనే విషయాన్ని తమరి ద్వారా సభ్యులకు మనవి చేస్తున్నాను. మిగిలినవి రూ.4వేల కోట్ల పైచిలుకే. కావున, ఆ విషయంలో ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటున్నాము. రాష్ట్రానికి డబ్బుల ఆవశ్యకత ఎంత ఉందనే విషయాన్ని నేను చెప్పవలసిన అవసరం లేదు. అవసరమైన సందర్భంలో మీ అనుభవాన్ని కూడా పరిగణనలోకి తీసుకొని కేంద్ర ప్రభుత్వాన్ని అడిగే ఆస్కారం ఉన్నప్పుడు తప్పకుండా ఆవిధంగా చేస్తాము.

ప్రభుత్వ న్యాయవాదుల మరియు స్టాండింగ్ కౌన్సిల్ల కొరకైన ఖర్చు వివరములు

*74(947)-Q.- సర్వశ్రీ మలిపెద్ది సుధీర్ రెడ్డి (మేడ్చల్), ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ (ఉప్పల్):- గృహ, న్యాయ మరియు దేవదాయ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రభుత్వ న్యాయవాదుల మరియు స్టాండింగ్ కౌన్సిల్లపై చేసిన ఖర్చులను మరియు ప్రభుత్వానికి అనుకూలంగా నిర్ణయించబడిన కేసుల సంఖ్యను ప్రభుత్వము పరిశీలించినదా;

(ఆ) అయితే వాటి యొక్క వివరాలు; మరియు

(ఇ) న్యాయపరమైన అంశాలలో ప్రభుత్వము వీగిపోకుండా చూచుటకు తీసుకొన్న చర్యలు?

న్యాయ శాఖ మంత్రి (శ్రీ ఇంద్రకరణ్ రెడ్డి, ఎ.):- (అ) అవునండి, ప్రతి ప్రభుత్వ న్యాయవాదికి ప్రతి నెలకు రూ. 55,000/-ల చొప్పున చెల్లించబడుచున్నది మరియు ప్రత్యేక న్యాయవాదులకు ప్రతినెలకు రూ. 75,000/-ల చొప్పున చెల్లించబడుచున్నది. స్టాండింగ్ కౌన్సిల్స్‌కి నెలకు కనీస గౌరవ వేతనముగా రూ. 15,000/-, ఒకవేళ రీటేయినర్ ఫీజు మరియు కేసువారి ఫీజు రూ. 15,000/-లకు దాటినచో ఛార్జి తీసుకొను సమయములో వారి నుండి పొందిన అభీష్టము ననుసరించి అంతకన్న ఎక్కువగా కూడ చెల్లించబడుతున్నది. స్టాండింగ్ కౌన్సిల్ల కొరకైన ఖర్చును సంబంధించిన రాష్ట్ర స్వంత అధీనబద్ద సంస్థలు, కార్పొరేషన్లు, స్థానిక సంస్థలు మొదలగు సంస్థలు భరించవలసి ఉంటుంది. ఫిబ్రవరి నెలాఖరు వరకు పరిష్కరించబడిన 4327

కేసులలో 4134 కేసులు ప్రభుత్వమునకు అనుకూలంగా ఉన్నాయి.

(ఆ) 2014, ఆగస్టు నుండి 2015, ఫిబ్రవరి వరకు చేసిన ఖర్చులు ఈ క్రింది విధంగా ఉన్నవి.

ప్రత్యేక ప్రభుత్వ న్యాయవాదులకు : 75,000x4x7= రూ. 21,00,000/-

ప్రభుత్వ న్యాయవాదులకు : 55,000x18x7= రూ.69,30,000/-

(ఇ) న్యాయధికారుల యొక్క పనితీరును సమీక్షించేందుకు 06-12-2000వ తేదీనాటి న్యాయశాఖ జీ.ఓ.ఎమ్.ఎస్. నెం.187లో జారీ చేయబడిన న్యాయధికారుల (నియామకము, షరతులు మరియు సర్వీసు) ఆదేశ సూచనలు, 2000లో తగిన రక్షణ కల్పించడమైనది.

శ్రీ ఎమ్. సుధీర్ రెడ్డి: అధ్యక్షా, మంత్రి గారు సమాధానంలో సంతృప్తి మాత్రం లేదు. ప్రభుత్వ ప్లీడర్‌లు 22 మంది పనిచేస్తున్నారు. తెలంగాణలోని సబ్ కోర్టు, స్పెషల్ కోర్టు, మున్సిఫ్ కోర్టు, సబార్డినేట్ కోర్టుల్లో ఎంత మంది పనిచేస్తున్నారనే విషయంలో సవివరణ లేదు. సివిల్, క్రిమినల్ కేసులు ఎన్ని ఫైల్ అయ్యాయి ఎన్ని పూర్తయ్యాయి ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వచ్చిన ఎన్ని కేసులు వచ్చాయనే విషయాల్లో స్పష్టత ఇవ్వాలని మంత్రి గారిని కోరుతున్నాను. నాకున్న సమాచారం ప్రకారం 4,372 కేసులు డిస్పోజ్ కాబడ్డాయని, క్రిమినల్ కేసులు, మిస్‌లేనియస్ పిటీషన్స్ చాలా వరకు పెండింగ్‌లో ఉన్నట్లు తెలిసింది. కావున, వీటన్నింటిని త్వరితగతిన పూర్తి చేసినట్లయితే ప్రభుత్వానికి నష్టం కలుగకుండా ఉంటుందని మీ ద్వారా మనవి చేస్తున్నాను. ప్రభుత్వ ప్లీడర్స్, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ already working and appointed by the Government after 2nd June, 2014 for the civil and criminal cases, వాళ్లకిచ్చే జీతభత్యాల గురించి మీరు చెప్పిన విషయంలో కొంత క్లారిటి రావాలని మంత్రి గారికి తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

**10.15 ఉ.** ఇక సుప్రీం కోర్టులో ఎన్ని కేసులు పెండింగు ఉన్నాయి? టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఏమైనా డిస్పోజ్ అయ్యాయా? వాటిని తొందరగా డిస్పోజ్ చేయించేందుకు న్యాయశాఖ కార్యదర్శి గానీ, అడ్వకేట్ జనరల్ గానీ, జిల్లా కలెక్టర్లు గానీ సమీక్షిస్తున్నారా? ప్రభుత్వంపై వేసిన కేసుల్లో చాలావరకు ప్రభుత్వం ఓడిపోయే పరిస్థితి ఉంటుంది. నా నియోజకవర్గంలో ఆర్ అండ్ బి రహదారి విస్తరణ జరుగుతుంటే ఒకరు కోర్టును ఆశ్రయించగా ఇంతవరకు ఆ కేసు నంబరు కావడంలేదు. ప్రభుత్వ న్యాయవాదులు సక్రమంగా తమ విధులను నిర్వర్తించకపోవడంవలన కేసులు ఓడిపోయే ప్రమాదం ఉంది కాబట్టి వీటిమీద ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ప్రత్యేకంగా తెలంగాణకు హైకోర్టు ఏర్పాటు పెండింగ్‌లో ఉంది కాబట్టి హైకోర్టును విభజించాలని ఈ సభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించారు. మంత్రిగారు ఈ విషయంలో దిల్లీకి వెళ్లి న్యాయశాఖతో సంప్రదింపులు జరిపి ఆ ప్రక్రియను తొందరలో ముగించాలని కోరుతున్నాను.

శ్రీ ఏ.ఇంద్రకరణ్ రెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు కోరినట్లు ఫిబ్రవరి నెలాఖరువరకు పరిష్కరించబడిన కేసులు 4,327 కాగా 4,134 కేసులలో ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వచ్చింది. దాదాపు 90శాతం పైగా కేసులలో ప్రభుత్వ న్యాయవాదులు సమర్థంగా కోర్టులలో వాదించడంతో ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వచ్చింది. ప్రతి రెండు నెలలకొకసారి అడ్వకేట్ జనరల్ ఆధ్వర్యంలోని కమిటీ సమీక్షిస్తుంది కాబట్టి కేసులు పరిష్కారం కాకుండా ఎక్కడైనా పెండింగ్ ఉంటే కూడా పరిష్కరించడానికి ప్రయత్నం జరుగుతుంది. జిల్లాలలోని ప్రభుత్వ న్యాయవాదులు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఉంటారు కాబట్టి జిల్లా కలెక్టర్ ప్రతి రెండు నెలలకొకసారి సమీక్షించి వారి పనితీరు నివేదికలను ప్రభుత్వానికి పంపిస్తున్నారు.

శ్రీ ఎం.సుధీర్‌రెడ్డి: అధ్యక్షా, హైదరాబాదు చుట్టుపక్కలలోని రంగారెడ్డి జిల్లాలోని కోర్టులలో చాలా పోస్టులు మంజూరైనా భర్తీకాకపోవడంతో ఖాళీగా ఉన్నాయి. వాటిని ఎప్పటిలోగా భర్తీ చేస్తారు? ప్రధానంగా మేడ్చల్‌లో కోర్టులో పోస్టులు మంజూరైనా కూడా పోస్టింగ్ ఇవ్వకపోవడంతో ఖాళీగా ఉన్నాయి. కొన్ని కోర్టులలో అటెండర్ పోస్టులు కూడా చాలా ఖాళీగా ఉన్నాయి కాబట్టి వాటిని ఎప్పటిలోగా భర్తీ చేస్తారో చెప్పాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్: అధ్యక్షా, మంత్రిగారి సమాధానం ఏమాత్రం సంతృప్తికరంగా లేదు. రాష్ట్రంలోని కోర్టులలో ప్రభుత్వ న్యాయవాదులు, స్టాండింగ్ కౌన్సెళ్లు ఎంతమంది? వారికి జీతభత్యాలు ఏమిస్తున్నారు, వారి పనితీరు ఎలా ఉందని అడిగారు. మంత్రిగారు సమాధానంలో కేవలం 22మంది మాత్రమే ఉన్నట్లుగా తెలిపారు. వారి సమాధానం సరైనది కాదు. వారు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. 4,327 కేసులలో 434 కేసులలో ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వచ్చిందని లిఖితపూర్వక సమాధానంలో ఉంది. నాలుగు ప్రధానమైన సందర్భాల్లో మన విధానపరమైన లోపాలవల్ల హైకోర్టు, సుప్రీంకోర్టు మన రాష్ట్రాన్ని మందలించాయా? లేదా? మన విధానం సరైనది అయినపుడు ప్రభుత్వం తరపున వాదిస్తున్న న్యాయవాదులు సరైన ఆధారాలు చూపించకపోవడంవల్ల సుప్రీంకోర్టు తప్పు పట్టిందన్న

విషయం మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. సుప్రీంకోర్టులో మన రాష్ట్రానికి చెందిన కేసులు అనేకం పెండింగ్ ఉన్నాయి. మన రాష్ట్రం తరఫున సుప్రీంకోర్టులో ఎవరు వాదిస్తున్నారు, ఏమి వాదిస్తున్నారో ప్రభుత్వం తెలుసుకోవాలి. ప్రభుత్వానికి అనుకూలంగా 4,134 కేసులలో తీర్పు వచ్చిందని చెప్పారు. ఇటీవల ముఖ్యమంత్రిగారు ఈ సభలోనే మాట్లాడుతూ వివిధ కోర్టులలో ప్రభుత్వానికి రావలసిన పన్నులు కొన్ని వందల కోట్ల రూపాయలు పెండింగ్‌లో పడ్డాయని, ఆగిపోయాయని చాలా స్పష్టంగా చెప్పారు. కానీ గౌరవ మంత్రిగారు ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పులు వచ్చాయని చెప్పారు. నా నియోజకవర్గంతోబాటు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో ఏ చిన్న క్రిమినల్, సివిల్‌కేసు నమోదైనా ప్రభుత్వం ఓడిపోవడం జరుగుతున్నది. మొన్న మా నియోజకవర్గంలో ఒక కార్యక్రమానికి శంకుస్థాపన చేస్తే మరుసటిరోజే కోర్టు స్టే ఇచ్చింది. మన ప్రభుత్వ న్యాయవాదులు ఆయా కోర్టులలో ఆధారాలు చూపించి సరైన వాదనలు చేయకపోవడంవల్లే ఈరకమైన పరిస్థితి వస్తుందని నేను భావిస్తున్నాను. ప్రభుత్వ న్యాయవాదులు, స్టాండింగ్ కౌన్సెళ్ల పనితీరు సమీక్ష ఏ స్థాయిలో జరుగుతున్నది? ఎన్ని కేసులు పెండింగ్‌లో ఉన్నాయి, ఎన్ని కేసులలో తీర్పు వచ్చింది? ఆయా తీర్పులలో ఎన్ని ప్రభుత్వానికి అనుకూలంగా వచ్చాయి? ఎన్ని కేసులలో ప్రభుత్వం ఓడిపోతున్నది? కేసులు గెలవడానికి ప్రభుత్వపరంగా ప్రభుత్వ న్యాయవాదులు ఏమి చేయాలనే మెకానిజం రూపొందించుకోకపోతే ప్రభుత్వం అప్రతిష్ట పాలయ్యే అవకాశం ఉంటుందని నేను భావిస్తున్నాను. ఈ విషయాలపై మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

డా.జి. చిన్నారెడ్డి(వనపర్తి): అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ 4327 కేసులు పరిష్కరించబడితే అందులో 4134 కేసులలో ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వచ్చిందని చెప్పారు. మెజారిటీ కేసులలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పు వస్తుందని అందరూ భావిస్తున్నారు. గౌరవసభ్యులు ప్రభాకర్ చెప్పినట్లుగా ప్రభుత్వ న్యాయవాదులు గానీ, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు గానీ సరిగా వాదించకపోవడంవల్ల ప్రభుత్వం ఎక్కువ కేసుల్లో ఓడిపోతున్నదని అందరూ అనుకుంటున్నారు. రాష్ట్రంలో ఎన్ని కేసులు పెండింగ్ ఉంటే 4,327 కేసులు పరిష్కరించబడ్డాయి? మొత్తం ఎన్ని కేసులున్నాయో చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను. తెలంగాణ రాష్ట్రంలో మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులు, సబ్‌కోర్టులు, జిల్లాకోర్టులు, ప్రత్యేకకోర్టులు ఎన్ని ఉన్నాయో చెప్పాలని కూడా మంత్రిగారిని కోరుతున్నాను. జూన్ 2వ తేదీనాడు తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడింది. ఆ తేదీ నాటికి ఎంతమంది ప్రభుత్వ న్యాయవాదులు, ప్రత్యేక ప్రభుత్వ న్యాయవాదులు నియమితులై ఉన్నారో కూడా చెప్పాలి. అడ్వకేట్ జనరల్ గారు ప్రభుత్వ న్యాయవాదులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ల పనితీరును సమీక్షిస్తారని చెప్పారు. ఎంత కాలానికి ఒకసారి సమీక్ష జరుగుతున్నది? జిల్లా స్థాయిలో పనిచేస్తున్న సహాయ ప్రభుత్వ న్యాయవాదులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ల పనితీరును జిల్లా కలెక్టర్ సమీక్షించే అవకాశమున్నదా? అదే విధంగా న్యాయశాఖ కార్యదర్శి సమీక్షించే అవకాశమున్నదా? ఒకవేళ సమీక్షించి ఉంటే తప్పు చేసిన లా ఆఫీసర్ల మీద ఏమి చర్యలు తీసుకున్నారో కూడా చెప్పాలి. హైకోర్టులో కేసు ఓడిపోయినచో సుప్రీంకోర్టుకు వెళతారు. సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వంపై ఎన్ని కేసులు పెండింగ్ ఉన్నాయో కూడా చెప్పాలి. సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం తరఫున కేసులు వాదించడానికి అడ్వకేట్ ఆన్ రికార్డు అని ఒకరిని నియమించుకుంటాం. అడ్వకేట్ ఆన్ రికార్డుని నియమించినపుడు వారికి ఎంత రెమ్యునరేషన్ ఇస్తున్నారు? కేసు ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని దేశంలో పేరెన్నికగన్న న్యాయవాదులు నియమించుకోవడం జరుగుతుంది. అలా నియమించుకుంటున్నవారి పేర్లు, వారికిచ్చే రెమ్యునరేషన్ చెప్పమని కోరుతున్నాను. న్యాయస్థానాలలో ప్రభుత్వ కేసులు వాదిస్తున్నవారిని స్ట్రీమ్‌లైన్ చేయకపోతే ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పులు వచ్చే అవకాశముంది. అపుడు రాష్ట్ర ప్రజలతోబాటు ప్రభుత్వం కూడా ఎక్కువగా నష్టపోయే అవకాశముంది. టీఆర్ఎస్ కార్యాలయంలో ఉన్న లీగల్ సెల్ మాత్రమే ప్రభుత్వ న్యాయవాదులకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తున్నట్లుగా సమాచారముంది. వారి రోల్ కూడా చెప్పాల్సిందిగా గౌరవమంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను.

డా. కె. లక్ష్మణ్ (ముషీరాబాద్): అధ్యక్షా, ప్రభుత్వ న్యాయవాదులకు ఎంత డబ్బు ఖర్చు అవుతుందని గౌరవసభ్యులు అడగలేదు. ప్రభుత్వ న్యాయవాదులవల్ల ప్రభుత్వానికి ఎంత మేలు జరుగుతుందనేది ఆ ప్రశ్న ఉద్దేశం. ప్రభుత్వ భూములపై ప్రైవేట్ వ్యక్తులు కోర్టులో కేసులు వేసినపుడు చాలావరకు ప్రైవేట్ వ్యక్తులే ఆ కేసులు గెలుస్తున్నారని మా దృష్టికి వచ్చింది. ప్రభుత్వ ఆస్తులు ప్రైవేట్‌వారికి ధారాదత్తం అవుతున్నాయి. ఒంగోలుకు చెందిన ఒక వ్యక్తి ఈ బస్తీ నాదని కొట్లాడుతున్నప్పుడు ఆ భూమి ప్రభుత్వానిదని స్పష్టంగా తెలిసినపుడు కూడా ప్రభుత్వ న్యాయవాదులు సరైన వాదనలు, ఆధారాలు చూపించకపోవడంతో ప్రైవేట్ వ్యక్తులు ఆ కేసులలో గెలవడంవల్ల పేదలకు అన్యాయం జరుగుతున్నది. అటువంటి విషయాలను దృష్టిలో పెట్టుకొని అటువంటి పరిస్థితులు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ప్రభుత్వ భూములు, ఆస్తులు

కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ న్యాయవాదుల పనితీరు ఎలా ఉంది, అందుకు అవసరంవైన చర్యలేమి తీసుకుంటున్నారు అడిగారు కానీ వారి జీతభత్యాలు ఎంత ఇస్తున్నారనేది ఇక్కడ పాయింట్ కాదు. ముఖ్యమంత్రిగారు కూడా ఇటీవల స్పష్టంగా చెప్పారు. చాలా మంది ప్రైవేట్ వ్యక్తులు ప్రభుత్వ భూములను మావని చెప్పుకుంటూ అడ్డుపడుతున్నారు. మంచి పేరున్న న్యాయవాదులను నియమించి ప్రభుత్వ భూములను కాపాడి పేదలకు ఇస్తామని చెప్పారు. అటువంటి ఆలోచన ఏమైనా ప్రభుత్వానికి ఉందా? ఉంటే చెప్పాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఏ. జీవన్‌రెడ్డి (ఆర్మూర్): అధ్యక్షా, నేను కూడా ఒక న్యాయవాదినే. గతంలో హైకోర్టులో కూడా ప్రాక్టీస్ చేశాను. గత పాలకులు న్యాయవాదుల గురించి గానీ, న్యాయవాదుల సంక్షేమం గురించి గానీ ఎప్పుడూ పట్టించుకున్న పాపానపోలేదు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషిస్తూ దాదాపు 30 శాతం తెలంగాణ ఉద్యమం నడిపించిన న్యాయవాదులు.........

MR.SPEAKER: Please confine to the subject.

10.30 ఉ. **శ్రీ ఎ. జీవన్ రెడ్డి :** అధ్యక్షా, నేను కూడా ఒక న్యాయవాదినే, గతంలో హైకోర్టిలో కూడా ప్రాక్టీస్ చేశాను, గత పాలకులు న్యాయవాదుల గురించి గాని, న్యాయవాదుల సంక్షేమం గురించి గాని ఎన్నడు పట్టించుకున్న పాపానికి పోలేదు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషిస్తూ దాదాపు 30 శాతం తెలంగాణా ఉద్యమాన్ని నడిపించింది న్యాయవాదులే. గౌరవనీయులు, రాష్ట్రముఖ్యమంత్రివర్యులు న్యాయవాదుల గురించి 100 కోట్ల సంక్షేమ నిధిని ప్రకటించారు. మరి ఆ నిధులలో న్యాయవాదుల గురించి ఈ బడ్జెట్ లో ఏమైనా నిధులు కేటాయించారా? కేటాయిస్తే అది ఎవరికి చెందుతుంది? అంటే హైకోర్టులో వున్న లైఫ్ మెంబర్లకా, లేదా మిగిలిన మెంబర్లకా ఆ నిధులు ఎవరికి చెందుతాయి? ఏ విధంగా కేటాయిస్తారు? గతంలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు మా జిల్లా ఆర్మూరుకు వచ్చినప్పుడు ఒక సబ్ కోర్టును మంజూరు చేశారు. ఆ విషయం ఏమైందని కూడా గౌరవ మంత్రివర్యులను అడగడం జరుగుతున్నది. గతంలో గౌరవ ముఖ్యమంత్రిగారు తన ప్రాణాన్ని సైతం లెక్క చేయకుండా ఆమరణ నిరాహార దీక్ష చేస్తూ పోలీసుల చేతిలో నిర్బంధించ బడినపుడు, మొట్టమొదటి సారిగా స్పందించిన వారు, నల్ల కోట్లు వేసుకున్న మా న్యాయవాదులే.

(మైక్ కట్ చేయడంతో కొంత మంది కాంగ్రెస్ సభ్యులు మైక్ ఇవ్వాలని కోరారు.)

(అంతరాయం)

**మిస్టర్ స్పీకర్ :** చైర్ నుండి ఏదైన అప్పీల్ చేస్తే అది గౌరవ సభ్యులందరికి వర్తిస్తుంది.

**శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి :** పెండింగ్ కేసుల పరిష్కారం విషయంలో హైకోర్టు లో ప్రతి నెల అడ్వకేట్ జనరల్ రివ్యూ చేయడం జరుగుతుంది. మూడు నెలలకొకసారి ప్రభుత్వం లా సెక్రెటరీ గారి ఆధ్వర్యంలోను, కలెక్టర్ గారు జిల్లా లెవెల్ లోను రివ్యూ చేసి పెండింగ్ కేసుల విషయంలో డీటేల్స్ మొత్తం పంపించడం జరుగుతుంది. స్టాండింగ్ కౌన్సిల్‌లోను, జిల్లా కోర్టులన్నింటిలోను ఖాళీలను భర్తీ చేయడం కూడా జరుగుతుంది. జూన్ రెండవ తారీకున రాష్ట్రం ఏర్పడిన సందర్భంగా ముఖ్యంగా హైకోర్టు బైఫర్‌కేషన్‌కి సంబంధించిన సమస్యలు ఇంకా వున్నందున పోస్టుల భర్తీ విషయంలో ముందుకు వెళ్లలేకపోతున్నాము. దీనికి సంబంధించి ఇంకా సమయం పడుతుంది. తెలంగాణ ప్రాంతంలో కోర్టుల సంఖ్య గాని గవర్నమెంటు ప్లీడర్ల సంఖ్య గాని చాల తక్కువగా వుంది. గతంలో కూడా తెలంగాణా ప్రాంతంలో కోర్టుల సంఖ్య చాలా తక్కువగా వుంది. దీనిని గురించి ముఖ్యమంత్రి గారు కూడా కేసుల పరిష్కారం విషయంలో నాలుగు సార్లు రివ్యూ చేశారు. ఎంతోమంది గౌరవ సభ్యులు అడిషనల్ కోర్టులు, సబ్ కోర్టులు కావాలని కోరారు. హైకోర్టు బైఫర్‌కేషన్ అయిన తరువాత ఇంకా కొన్ని కోర్టులు, కొత్త బిల్డింగులు ఏర్పాటు చేసుకునే అవకాశం వుంది. స్టాండింగ్ కౌన్సిల్ కి సంబంధించి నలుగురు ప్రత్యేక జి.పి.లు, పదిహేడు జి.పి.లు, నలభై ఏడు మంది అసిస్టెంట్ జి.పి.లను అతి త్వరలోనే నియమించడానికి ప్రభుత్వం అన్ని రకాలుగా సిద్ధంగా వుంది. సుప్రీంకోర్టులో ఇద్దరు అడ్వకేట్లు ప్రస్తుత రికార్డు ప్రకారం ప్రభుత్వం ఏమి రికార్డు ఇచ్చింది? కేసు తీవ్రతను బట్టి, అవసరాన్ని బట్టిసీనియర్ న్యాయవాదులను నియమించవలసి వుంటుంది. అంతే కాకుండా పరిష్కారం కొరకు సుప్రీంకోర్టులో వున్న వివరాలను కూడా మీ అందరికి పంపడం జరుగుతుంది. మనం సమైఖ్య రాష్ట్రంలో వున్నప్పుడు జూనియర్ సివిల్ జడ్జ్ పోస్టుల భర్తీ విషయంలో పరీక్షలు ముగిసిన తరువాత కూడా అడ్వకేట్ల ఆందోళనతో హైకోర్టు జడ్జ్‌మెంటు ప్రకారం పరీక్ష పేపర్లు అన్ని సీల్ చేసి పెట్టాలి. కోర్టు జడ్జిమెంటు తరువాతనే దానిని పరిష్కరించడం జరుగుతుందని చెప్పడం జరిగింది. మన గౌరవ ముఖ్యమంత్రిగారు అసెంబ్లీ రిజల్యూషన్ చేసి హైకోర్టు బైఫర్‌కేషన్ కొరకు లా సెక్రటరీ గారి ఆధ్వర్యంలో పార్లమెంటు సభ్యులతోను, JAC సభ్యులతోను

ఢిల్లీలోని న్యాయశాఖ మంత్రి శ్రీ సదానందగౌడ గారిని కలవడం జరిగింది. ఆయన దీని ప్రాసెస్ తప్పకుండా చేపడతామని చెప్పినందుకు చాల కృతజ్ఞతలు. జూన్ రెండవ తేదీన మన రాష్ట్రం ఏర్పడింది. జూన్ రెండు, 2016 నాటికైన హైకోర్టు బైఫర్‌కేట్ అయితే బాగుంటుంది. హైకోర్టు నిర్మాణానికి సంబంధించి గచ్చిబౌలి లో స్థలం కూడా కేంద్ర మంత్రిగారు కూడా ఒప్పుకోవడం జరిగింది. కనుక హైకోర్టు వచ్చిన తరువాత కేసుల విషయంలోను, నాలుగవ తరగతికి సంబంధించిన ఉద్యోగాల భర్తీ చేయడానికి కూడా అవకాశం వుంటుందని తెలియజేయడం జరుగుతుంది. ముఖ్యంగా జీవన్ రెడ్డి గారు అడిగినట్లు న్యాయవాదుల సంక్షేమం కొరకు ఎన్నికల మానిఫెస్టోలో 100 కోట్ల రూపాయలు కేటాయించారు. ఈ సందర్భంగా న్యాయవాదులందరు ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞతలు కూడా తెలియజేయడం జరిగింది. ఆ 100 కోట్ల సంక్షేమ నిధిని ఫిక్స్‌డ్ డిపాజిట్‌ల కొరకు బ్యాంకులకు పంపడం జరిగిందని ఆర్థిక మంత్రిగారు కూడా చెప్పడం జరిగింది. కొత్తగా కోర్టుకు వచ్చిన జూనియర్ అడ్వకేట్లను లైబ్రరీ మరియు మిగిలిన సదుపాయాల విషయంలో ఏ విధంగా ఉత్సాహపరచాలి ఏ విధంగా ప్రోత్సహించాలనే విషయంలో ఆ నిధిని ఏ విధంగా వుపయోగించుకోవాలనేవిషయంలో ఒక ప్రణాళికను తయారు చేయవలసిన అవసరం వుంది. జీవన్ రెడ్డి గారు అడిగిన సబ్ కోర్టులు గురించి చెప్పాలంటే, బైఫర్‌కేషన్ తరువాత కొత్త కోర్టుల సంఖ్య పెరుగుతుంది. దానికి సంబంధించిన కోర్టుల సంఖ్య కూడా పెరుగుతుంది. తెలంగాణా ప్రాంతంలో ఏర్పడే కొత్తకోర్టులు, వాటికి సంబంధించిన కోర్టులను పటిష్టం చేసుకుందాం. దీనికి తగిన ప్రణాళిక తయారు చేసుకుందాం. ఇంకా మీకేమైనా సమాధానం రాకపోయినట్లైతే వ్రాత పూర్వకంగా పంపిస్తామని సభాపూర్వకంగా మనవి చేసుకుంటున్నాము.

MR. SPEAKER: The L.A.Q. No.875 (79) is postponed at the request of the Member.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

*694-Q.- Sri Rasamai Balakishan, Smt. Konda Surekha, Sarvasri Aroori Ramesh, Muthireddy Yadagiri Reddy, Chintala Kanaka Reddy, Bonath Shankar Nayak, N.V.S.S. Prabhakar:- Will the Minister for S.T. Welfare & Tourism and Culture be pleased to state:

(a) whether it is a fact that there is a proposal to construct Telangana Kala Bharathi in Hyderabad and Kaloji Cultural Center in Warangal;

(b) if so, the details thereof; and

(c) the time by which the said works will be taken up and completed?

Minister for Tourism and Culture (Sri T. Srinivas Yadav):- (a) Yes, Sir.

(b) & (c) Initial budgetary allocation of Rs. 15 Crores each has been made during the year 2014-15 for 'Telangana Kala Bharathi' and 'Kaloji Kala Kendram' and the designs and arehitectural plans for these Projects are under preparation.

*904-Q.- Sarvasri S.A. Sampathkumar and Ajay Kumar Puvvada:- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the Telangana Bhavan, Maintenance at New Delhi is in worst condition;

(b) whether it is a fact that even after spending crores of rupees on the maintenance of the said building, the officials are not maintained it properly;

(c) whether it is also fact that sufficient staff have not recruited for its maintenance;

(d) if so, measures taken in this regard?

Chief Minister (Sri K. Chandrashaker Rao):- (a) No Sir.

(b) No Sir.

(c) The advisory committee constituted by the Government of India for bifurcation of staff is yet to submit its report. At present, the Guest house is being maintained with the staff provisionally allocated to serve in Telangana Bhavan.

(d) Efforts are being made to take some personnel on outsourcing/deputation basis to improve the maintenance/functioning of the Telangana Bhavan. Once the Advisory Committee report is submitted, the actual vacancies and the additional requirements can be arrived at and action taken for filling up the same at the earliest.

*648-Q.- Sarvasri Anumula Revanth Reddy, Dayakar Rao Errabelli, Sandra Venkata Veeraiah, Manchireddy Kishan Reddy, Arekapudi Gandhi, Tammannagari Ram Mohan Reddy:- Will the Minister for Housing be pleased to state:

(a) whether it is a fact that partial payment has been made to 46,000 houses of beneficiaries under Indiramma Housing Scheme;

(b) whether it is also a fact that Government has not paid single pie to 90,000 houses, though the beneficiaries have constructed houses upto lintel level;

(c) if so, the reasons therefor;

(d) whether CBCID has completed its equiry on Indiramma Housing Scheme and submitted its report;

(e) if so, the details thereof and the action taken against the persons involved therein?

Minister for Housing (Sri A. Indrakaran Reddy):- (a) Yes.

(b) No

(c) Does not arise

(d) No. CBCID report is awaited.

(e) Does not arise.

*861-Q.- Sarvasri Ashannagari Jeevan Reddy, Guvvala Balaraju, Smt. Ajmeera Rekha, Sri Aroori Ramesh, Smt. Gongidi Sunitha and Sri Chinta Prabhakar:- Will the Minister for Housing, Law and Endowments be pleased to state:

(a) whether it is a fact that the Government has committed for the welfare of the Advocates of Telangana;

(b) whether the Government has sanctioned any funds towards Advocates Welfare Funds;

(c) if so, the details thereof; and

(d) the other welfare measures being initiated therefor?

Minister for Law (Sri A. Indrakaran Reddy):- (a) Yes Sir.

(b) Yes Sir.

(c) An amount of Rs. 100 crores have been allotted inthe Budget provision for the Financial Year 2015-16.

(d) The Telangana State Government implementing the scheme for selection of advocates' trainees for imparting training by attaching them to the Law Officers working in the High Court of Judicature at Hyderabad for the State of Andhra Pradesh, other Appellate Courts and inthe Courts subordinate to the High Court of Judicature at Hyderabad with a monthly stipend of Rs.6,000/- each.

*859-Q.- Sarvasri Guvvala Balaraju, Putta Madhukar, Vemula Veeresham, Durgam Chinnaiah, Bigala Ganesh, Smt. Aruna D.K., Sarvasri Jeevan Reddy Thatiparthi and Ravindra Kumar Ramavath:- Will the Deputy Chief Minister (Revenue) be pleased to state:

(a) whether it is a fact that in the recent past a huge sum of money was siphoned off from the Chief Ministers Relief Fund under the guise of claiming medical reimbursement through fake medical bills issued by certain private hospitals in the State;

(b) if so, whether any enquiry is ordered in this regard; if so the details thereof and the action taken by the Government; and

(c) the details of extent of the Goverfnment money calimed through fake medical bills and recovery made so far?

Deputy Chief Minister (Revenue) (Sri Mohd. Mehmoodali):- (a) The matter is under investigation.

(b) Yes Sir, the investigation report is awaited from CID.

(c) Under investigation.

Now, the question hour is over. The remaining questions are deemed to have been answered.

## 2015-2016 సంవత్సరానికి వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు

SRI POCHARAM SRINIVAS REDDY (HON'BLE MINISTER FOR AGRICULTURE, HORITCULTURE, SERICULTURE, ANIMAL HUSBANDRY, FISHERIES, DIARY DEVELOPMENT CORPORATION, SEEDS CORPORATION): Speaker sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.6985,46,17,000/- under Demand No.XXVII (27) – Agriculture. "

"That the Government be granted a sum not exceeding Rs.750,01,71,000/- under Demand No. XXVIII (28) – Animal Husbandry and Fisheries. "

SRI MOHAMMED MEHMOOD ALI (HON'BLE DEPUTY CHIEF MINISTER, REVENUE): Speaker sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.1686,80,75,000/- under Demand No.V (5) – Revenue, Registration and Relief. "

SRI KADIAM SRIHARI (HON'BLE DEPUTY CHIEF MINISTER, EDUCATION): (Deputizing the Minister for Excise & Prohibition & Sports & Youth Services): Speaker sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs. 260,02,31,000/- under Demand No.VI (6) – Excise Administration. "

SRI T. SRINIVAS YADAV (HON'BLE MINISTER FOR COMMERCIAL TAXES, CINEMATOGRAPHY): Speaker sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.403,49,13,000/- under Demand No.VII (7) – Commercial Tax Administration. "

SRI KADIAM SRIHARI (HON'BLE DEPUTY CHIEF MINISTER, EDUCATION): (Deputizing the Minister for Transport): Speaker sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.89,26,04,000/- under Demand No.VIII (8) – Transport Administration. "

SRI NAYANI NARASIMHA REDDY (HON'BLE MINISTER FOR HOME, PRISONS, FIRE SERVICES, SAINIK WELFARE, LABOUR & EMPLOYMENT): Speaker sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.4312,73,08,000/- under Demand No.X (10) – Home Administration. "

SRI EATELA RAJENDER (HON'BLE MINISTER FOR FINANCE, PLANNING, SMALL SAVINGS, STATE LOTTERIES, CONSUMER AFFAIRS, LEGAL METROLOGY AND CIVIL SUPPLIES): Speaker sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.2385,22,47,000/- under Demand No.XXXVIII (38) – Civil Supplies Administration. "

SRI KADIAM SRIHARI (HON'BLE DEPUTY CHIEF MINISTER, EDUCATION): (Deputizing the Hon'ble Chief Minister): Speaker sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.194,25,03,000/- under Demand No.XXX (30) – Cooperation. "

## కోత తీర్మానముల ప్రతిపాదన

## DEMAND NO. V - REVENUE, REGISTRATION AND RELIEF

Smt. D.K. Aruna:- Sir, I move:

To reduce the allotment of Rs.1686,80,75,000/- for Revenue Registration and Relief Rs.100/-

రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరిగే విధంగా బడ్జెట్‌ను రూపొందించినందుకు నిరసనగా.

Dr. K. Laxman:- Sir, I move:

To reduce the allotment of Rs.1686,80,75,000/- for Revenue Registration and Relief Rs.100/-

హైదరాబాద్ రాజధానికి వచ్చిపోయే వారి నుండి కంటోన్మెంట్ సికింద్రాబాద్ పరిధిలో టోల్‌టాక్సు వసూలు చేస్తున్న ఎలాంటి చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

Sri Sunnam Rajaiah:- Sir, I move:

To reduce the allotment of Rs.1686,80,75,000/- for Revenue Registration and Relief Rs.100/-

తెలంగాణ రాష్ట్రంలోని మండల కేంద్రాలలో భూమి రికార్డులను సక్రమంగా నిర్వహించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1686,80,75,000/- for Revenue Registration and Relief Rs.100/-

తెలంగాణ రాష్ట్రంలో భూ సర్వే నిర్వహించాలి, కమతాల క్రమబద్ధీకరణను రెగ్యులేట్ చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1686,80,75,000/- for Revenue Registration and Relief Rs.100/-

వి.ఆర్.ఐ.లను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, వేతనాలు 010 పద్దు ద్వారా పాత పద్ధతిలో యివ్వాలని, కనీస, వేతనం పెంచాలని, మెడికల్ ఇన్వాలిడేషన్ జి. ఓ. 679 సవరించాలని, అర్హులందరికీ ప్రమోషన్లు యివ్వాలని, పెన్షతో కూడిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ యివ్వాలని సంవత్సరాల తరబడి కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1686,80,75,000/- for Revenue Registration and Relief Rs.100/-

మహబూబ్‌నగర్ జిల్లా, అమ్రాబాద్ మండలం, లక్ష్మాపూర్ బి.కె. తండ గ్రామానికి చెందిన 377 ఏజన్సీ గిరిజనులు 55 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్న 628 ఎకరాల భూములకు పట్టాలివ్వాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1686,80,75,000/- for Revenue Registration and Relief Rs.100/-

నిజమాబాద్ జిల్లా, దర్పల్లి మండలం, నల్లబెల్లి గ్రామం సర్వే నెం. 157/ అ, 1571/రూలలో 499.12 మరియు 283.06 ఎకరాల ప్రభుత్వ భూమిని నాలుగు సంవత్సరాలుగా 300 కుటుంబాల భూమి లేని నిరుపేదలు సాగుచేసుకుంటున్నారు. ఈ భూమిని ప్రభుత్వం కొనుకోలు చేసైనా భూమి పంపిణీలో భాగంగా పంచి యివ్వాలని కోరుతున్నా, కేసులు, జైళ్లలో నిర్బంధం వంటి చర్యలకు పాల్పడుతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1686,80,75,000/- for Revenue Registration and Relief Rs.100/-

పరిశ్రమలకు కేటాయించే భూమిలో 1 శాతం భూమిని కార్మికుల నివాస స్థలాలకు యివ్వాలని, పరిశ్రమలలో ఉపాధి స్థానికులకు కల్పించాలని నిబంధనలను స్పష్టం చేయకుండా ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేసే ప్రభుత్వ వైఖరికి నిరసనగా.

To reduce the allotment of Rs.1686,80,75,000/- for Revenue Registration and Relief Rs.100/-

రాష్ట్రంలో కరువు చాయలు నెలకొన్నా ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించకుండా, రైతు ఆత్మహత్యలను నివారించకుండా, అప్పులపాలైన కుటుంబాలను ఆదుకోకుండా, రబీ, ఖరీఫ్ దెబ్బతిని ప్రత్యామ్నాయ పంటలు కంటింజెంట్ పథకం అమలు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1686,80,75,000/- for Revenue Registration and Relief Rs.100/-

తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల వద్ద కళ్యాణ కట్టలలో పనిచేస్తున్న వారికి కనీస వేతనాలు అమలు చేయాలని, వారి సంక్షేమానికి నిధి ఏర్పాటు చేయాలని కోరుతూ.

To reduce the allotment of Rs.1686,80,75,000/- for Revenue Registration and Relief Rs.100/-

భద్రాచలం నియోజకవర్గంలో వాజేడు మండలంలో మార్చి, 1, 2 తేదీలలో కురిసిన అకాల వర్షాలకు, 10 వేల ఎకరాల మిర్చి పంట కల్లాలలో తడిసి ముద్దయ్యి వుంది. మిర్చి పంటకు నష్టపరిహారం, సన్న, చిన్న కారు రైతులకు నష్టపరిహారం 1. వాజేడు గ్రామం, 2. నాగారం గ్రామం, 3. చీకుపల్లి గ్రామం, 4. జగన్నాదపురం గ్రామం, 5. ధర్మావరం, 6. పేరూరు రైతులకు పంట నష్టం యివ్వాలని వ్యవసాయ శాఖ అధికారులకు ప్రభుత్వానికి చెప్పినా సహాయం చేయనందుకు నిరసనగా.

DEMAND NO. VI - EXCISE ADMINISTRATION

Sri C. Ram Mohan Reddy:- Sir, I move:

To reduce the allotment of Rs.260,02,31,000/- for Excise Administration Rs.100/-

Staging protest regarding the Governments decision with regard to supply of Cheap Liquor and Toddy through Ration shops.

Smt. D.K. Aruna:- Sir, I move:

To reduce the allotment of Rs.260,02,31,000/- for Excise Administration Rs.100/-

మద్యం నియంత్రణకు ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri R. Ravindra Kumar:- Sir, I move:

To reduce the allotment of Rs.260,02,31,000/- for Excise Administration Rs.100/-

రాష్ట్రంలో గీత పని చేస్తున్న కార్మికులకు ప్రమాదవశాత్తు, వృత్తిలో వుండగా అంగవైకల్యం సంభవిస్తే ఎక్స్‌గ్రేషియా కేటాయింపులో జాప్యానికి నిరసనగా.

Sri Sunnam Rajaiah:- Sir, I move:

To reduce the allotment of Rs.260,02,31,000/- for Excise Administration Rs.100/-

గ్రామాల్లో నాటుసారా విపరీతంగా తయారు చేస్తున్నా, ఎక్సైజ్ అధికారులు, పోలీసులు మామూళ్లు తీసుకొని ప్రోత్సహిస్తున్న వైఖరికి నిరసనగా.

To reduce the allotment of Rs.260,02,31,000/- for Excise Administration Rs.100/-

బేవరేజెస్ గోడౌన్లను ఇన్‌కంటాక్స్ చెల్లించాలనే పేరుతో మూసివేయాలనే ఆలోచనను విరమించుకొని కార్మికుల ఉపాధిని కాపాడాలని, పని భద్రత కల్పించాలని, కనీస వేతనాలు అమలు చేయాలని కోరుతూ.

To reduce the allotment of Rs.260,02,31,000/- for Excise Administration Rs.100/-

50 సంవత్సరాలు దాటిని ప్రతి గీత కార్మికునికి వృత్తి పెన్షన్ 1500/- రూపాయలు యివ్వాలని కోరుతూ.

To reduce the allotment of Rs.260,02,31,000/- for Excise Administration Rs.100/-

తాటిచెట్టు నుండి ప్రమాదవశాత్తు పడి మరణించిన, శాశ్వత వికలాంగులైన బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు ఎక్స్‌గ్రేషియా

వెంటనే చెల్లించాలని, ప్రస్తుతం యిస్తున్న ఎక్స్‌గ్రేషియా 5 లక్షలకు పెంచాలని, గీత కార్మికులకు గుర్తింపు కార్డులు యివ్వాలని కోరుతూ.

To reduce the allotment of Rs.260,02,31,000/- for Excise Administration Rs.100/-

నల్లగొండ జిల్లాలో తాటివనం అధికంగా వున్నందున తాటి ఉత్పత్తులు, నీరా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

DEMAND NO. VII - COMMERCIAL TAXES ADMINISTRATION

Smt. D.K. Aruna:- Sir, I move:

To reduce the allotment of Rs.403,49,13,000/- for Commercial Taxes Rs.100/-

VAT ని పెంచే విధంగా బడ్జెట్‌ను రూపొందించినందుకు నిరసనగా.

Sri R. Ravindra Kumar:- Sir, I move:

To reduce the allotment of Rs.403,49,13,000/- for Commercial Taxes Rs.100/-

తెలంగాణ రాష్ట్రంలో సిమెంట్ ధరలను ప్రభుత్వం నియంత్రించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.403,49,13,000/- for Commercial Taxes Rs.100/-

రాష్ట్రంలో ప్రైవేటు వ్యాపార సంస్థల ధరలను వారి ఇష్టారాజ్యంగ పెంచి విక్రయాలను కొనసాగిస్తున్న వైనం వారిని ప్రభుత్వం నియంత్రించకపోనందుకు నిరసనగా.

Sri Sunnam Rajaiah:- Sir, I move:

To reduce the allotment of Rs.403,49,13,000/- for Commercial Taxes Rs.100/-

తెలంగాణ రాష్ట్రంలో ధనికుల నుండి రాష్ట్రానికి రావలసిన పన్నులు వెంటనే వసూలు చేయడానికి ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టాలని కోరుతూ.

DEMAND NO. VIII - TRANSPORT ADMINISTRATION

Sri S.A. Sampath Kumar:- Sir, I move:

To reduce the allotment of Rs.89,26,04,000/- for Transport Administration Rs.100/-

R.T.C. విభజనకు సంబంధించి ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.89,26,04,000/- for Transport Administration Rs.100/-

R.T.C. ని దెబ్బతీస్తున్న ప్రయివేట్ వాహనాల తీరును అరికట్టనందుకు నిరసనగా.

Smt. D.K. Aruna:- Sir, I move:

To reduce the allotment of Rs.89,26,04,000/- for Transport Administration Rs.100/-

హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్ల విధానాన్ని అమలు పరిచేందుకు తగిన చర్యలను ప్రతిపాదించనందుకు నిరసనగా.

Sri R. Ravindra Kumar:- Sir, I move:

To reduce the allotment of Rs.89,26,04,000/- for Transport Administration Rs.100/-

రాష్ట్రంలో మారుమూల గ్రామాలకు సరైన రవాణ సౌకర్యం లేని కారణంగా బస్సు సర్వీసులను నిలుపుదల చేయడం గురించి.

DEMAND NO. X - HOME ADMINISTRATION

Smt. D.K. Aruna:- Sir, I move:

To reduce the allotment of Rs.4312,73,08,000/- for Home Administration Rs.100/-

Regarding with drawing of security personnel (Gun Mens) to the M.L.A.'s M.L.C.s, M.P.'s and other Public representatives of opposition party.

Sri S.A. Sampath Kumar:- Sir, I move:

To reduce the allotment of Rs.4312,73,08,000/- for Home Administration Rs.100/-

Regarding the Police Personnel, not able to control the chain snatchings in Hyderabad City.

To reduce the allotment of Rs.4312,73,08,000/- for Home Administration Rs.100/-

Regarding not providing of required number of Police Stations as per the population to control the crime.

To reduce the allotment of Rs.4312,73,08,000/- for Home Administration Rs.100/-

Regarding purchase of Out Dated Innova Cars to the Home Department.

Sri C. Ram Mohan Reddy:- Sir, I move:

To reduce the allotment of Rs.4312,73,08,000/- for Home Administration Rs.100/-

Harassment of Traffic Police to the general Vehiclular Persons and Sending e-challans.

Smt. D.K. Aruna:- Sir, I move:

To reduce the allotment of Rs.4312,73,08,000/- for Home Administration Rs.100/-

Regarding not taking proper measures on the shops and establishments where the Child Labour have been appointed.

To reduce the allotment of Rs.4312,73,08,000/- for Home Administration Rs.100/-

Large number of Kidnappings are taking place in the State, but the police departments are not able to control these cases.

Sri Mallu Bhatti Vikramarka:- Sir, I move:

To reduce the allotment of Rs.4312,73,08,000/- for Home Administration Rs.100/-

Regarding non-implementation of Minimum Wages in Factories, Shops and establishments in the State.

To reduce the allotment of Rs.4312,73,08,000/- for Home Administration Rs.100/-

Regarding not able to control the atrocities on Women in the State.

To reduce the allotment of Rs.4312,73,08,000/- for Home Administration Rs.100/-

Regarding Lock death in Pulkal Police Station in Medak District, on 12-03-2015.

Smt. D.K. Aruna:- Sir, I move:

To reduce the allotment of Rs.4312,73,08,000/- for Home Administration Rs.100/-

Regarding not taking action on the Managements of various factories and establishments, where there are no proper safety measures provided.

Dr. K. Laxman:- Sir, I move:

To reduce the allotment of Rs.4312,73,08,000/- for Home Administration Rs.100/-

రంగారెడ్డి జిల్లా, కుత్బుల్లాపూర్ మండలంలోని బేగంపేట గ్రామంలో జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రాన్ని నిర్మించడానికి నిధులు కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.4312,73,08,000/- for Home Administration Rs.100/-

హైదరాబాద్, సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ల పరిధిలో ట్రాఫిక్ క్రమబద్ధీకరించుటకు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది నియామకం, పోలీస్ స్టేషన్లు పెంచడం కోసం నిధులు కేటాయించనందుకు నిరసనగా.

Sri R. Ravindra Kumar:- Sir, I move:

To reduce the allotment of Rs.4312,73,08,000/- for Home Administration Rs.100/-

దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ 65 సంవత్సరాలు దాటిన వృద్ధులైన జీవిత ఖైదీలను రెమిషన్‌తో కలిపి 6 సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించిన జీవిత ఖైదీలను విడుదల చేయాలని కోరుతూ.

To reduce the allotment of Rs.4312,73,08,000/- for Home Administration Rs.100/-

రాష్ట్రంలో ఇసుక మాఫీయా జోరుగా సాగుతున్న తరుణంలో మాఫీయాకు పాల్పడుతున్న అక్రమదారులపై ఎలాంటి చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

Sri Sunnam Rajaiah:- Sir, I move:

To reduce the allotment of Rs.4312,73,08,000/- for Home Administration Rs.100/-

తెలంగాణ రాష్ట్రంలో మావోయిస్టు కాల్పుల్లో మరణించిన అమాయక గిరిజనులు, ఇతర పేదల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా, ఉద్యోగం తదితర సౌకర్యాలు జాప్యం లేకుండా కల్పించాలని కోరుతూ.

To reduce the allotment of Rs.4312,73,08,000/- for Home Administration Rs.100/-

ఖమ్మం జిల్లా, ముదిగొండ మండలం, గోకినేపల్లి గ్రామానికి చెందిన శ్రీ గుగులోతు బాలాజీనాయక్, తండ్రి లక్ష్మను మావోయిస్టులు తుపాకితో కాల్చి చంపారు. అతని భార్య భారతి విద్యార్హతలకు అనుగుణంగా ఉద్యోగం యిప్పించాలని కోరినా ఆలస్యం చేస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.4312,73,08,000/- for Home Administration Rs.100/-

రాష్ట్రంలో మహిళలపై దాడులు, దౌర్జన్యాలను అరికట్టడానికి షీ టీములను ఏర్పాటుచేసి మహిళలకు భద్రత కల్పిస్తామని చెప్ప సక్రమంగా పనిచేయని దానికి నిరసనగా.

To reduce the allotment of Rs.4312,73,08,000/- for Home Administration Rs.100/-

తెలంగాణ రాష్ట్రంలో ప్రతి మండలానికి ఒక మహిళా పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ.

To reduce the allotment of Rs.4312,73,08,000/- for Home Administration Rs.100/-

రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న వరకట్న వేధింపులు, గృహ హింస చట్టం సక్రమంగా అమలు చేయాలని, కోర్టులో దీర్ఘకాలంగా పెండింగ్‌లో వున్న కేసులను పరిష్కరించాలని కోరుతూ.

To reduce the allotment of Rs.4312,73,08,000/- for Home Administration Rs.100/-

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు స్పీడ్ కంట్రోల్, రోడ్ల డీమార్కేషన్, మద్యం సేవించి వాహనాలు నడుపడం, వాహనాల కండిషన్ సక్రమంగా లేకపోవడం వంటి లోపాలను సరిదిద్దేందుకు కఠిన చర్యలు తీసుకునే యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ.

To reduce the allotment of Rs.4312,73,08,000/- for Home Administration Rs.100/-

1969లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం కాల్పుల్లో మరణించిన వారికి ప్రస్తుతం ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సహాయం, భూమి, ఉద్యోగం లాంటి సౌకర్యాలు వర్తింపజేసి, వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.4312,73,08,000/- for Home Administration Rs.100/-

తూర్పు గోదావరి జిల్లా, రాజోలు మండలం, కడలి గ్రామానికి చెందిన యాలంగి సుమిత్ రామారావు, తండ్రి రమేష్ అను బిపిసి ప్రథమ శ్రేణి దళిత విద్యార్థి నారాయణ జూనియర్ కాలేజి, నాగార్జున క్యాంపస్, మాదాపూర్, హైదరాబాదు యందు చదువుతూ అకస్మాత్తుగా బాత్‌రూంలో ఉరి వేసుకొని మరణించిన ఘటన అనుమానాస్పదంగా వున్నదని విచారణ జరిపించాలని కోరినా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.4312,73,08,000/- for Home Administration Rs.100/-

రజకులకు ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీస్ తరహాలో సామాజిక బద్రతా చట్టాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.4312,73,08,000/- for Home Administration Rs.100/-

భద్రాచలం నియోజకవర్గంలోని – వెంకటాపురం మండలం కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం (Fire Station) మంజూరి చేయమని ప్రభుత్వానికి అగ్ని ప్రమాద శాఖకు విజ్ఞప్తి చేసినను – (Fire Station) మంజూరి చేయనందుకు నిరసనగా.

DEMAND NO. XXVII - AGRICULTURE

Sri S.A. Sampath Kumar:- Sir, I move:

To reduce the allotment of Rs.6985,46,17,000/- for Agriculture Rs.100/-

వివిధ వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ చేసేందుకు అవసరమైనన్ని గిడ్డంగులను ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

Sri T. Ram Mohan Reddy:- Sir, I move:

To reduce the allotment of Rs.6985,46,17,000/- for Agriculture Rs.100/-

రుణమాఫీ కాబడ్డ రైతాంగానికి కొత్తగా రుణ పంపిణీకి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri S.A. Sampath Kumar:- Sir, I move:

To reduce the allotment of Rs.6985,46,17,000/- for Agriculture Rs.100/-

వ్యవసాయ సాగు నిమిత్తం నిరంతరాయంగా 7 గంటలపాటు విద్యుత్‌ను సరఫరాను చేయలేకపోతున్నందుకు నిరసనగా.

Sri Ch. Vamshi Chand Reddy:- Sir, I move:

To reduce the allotment of Rs.6985,46,17,000/- for Agriculture Rs.100/-

50 యూనిట్లలోపు విద్యుత్‌ను వినియోగించుకునే విద్యుత్ ఛార్జీల చెల్లింపు నుండి మినహాయింపులను ఇచ్చే పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.6985,46,17,000/- for Agriculture Rs.100/-

రుణభారం బారిన పడిన రైతాంగ ఆత్మహత్యలను నియంత్రించలేకపోతున్నందుకు నిరసనగా.

Smt. N. Padmavathi:- Sir, I move:

To reduce the allotment of Rs.6985,46,17,000/- for Agriculture Rs.100/-

పత్తి పండించే రైతులకు గిట్టుబాటు ధరను కల్పించలేక పోతున్నందుకు.

Sri T. Ram Mohan Reddy:- Sir, I move:

To reduce the allotment of Rs.6985,46,17,000/- for Agriculture Rs.100/-

రాష్ట్రంలో కౌలు రైతు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయలేకపోతున్నందుకు నిరసనగా.

Smt. N. Padmavathi:- Sir, I move:

To reduce the allotment of Rs.6985,46,17,000/- for Agriculture Rs.100/-

అర్హులైన రైతాంగానికి పూర్తి స్థాయిలో రుణ అర్హత కార్డులను పంపిణీ చేయనందుకు నిరసనగా.

Dr. K. Laxman:- Sir, I move:

To reduce the allotment of Rs.6985,46,17,000/- for Agriculture Rs.100/-

మార్కెడ్ యార్డులలో గోడౌన్లు, రైతుల విక్రయ భవనాల నిర్మాణం కోసం నిధులు కేటాయించనందుకు నిరసనగా.

Sri R. Ravindra Kumar:- Sir, I move:

To reduce the allotment of Rs.6985,46,17,000/- for Agriculture Rs.100/-

ఆర్థిక బాధలతో ఆత్మహత్యలకు పాల్పడిన రైతులను ఆదుకొనడంలో విఫలమౌతున్న ప్రభుత్వ విధానాలకు నిరసనగా.

To reduce the allotment of Rs.6985,46,17,000/- for Agriculture Rs.100/-

వ్యవసాయ రంగానికి కనీసం రోజుకు 7 గంటల నిరంతర విద్యుత్‌ను అందించడంలో విఫలమౌతున్న ప్రభుత్వ చర్యలకు నిరసనగా.

To reduce the allotment of Rs.6985,46,17,000/- for Agriculture Rs.100/-

ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు ఆర్థిక సాయం చేయడానికై ప్రభుత్వం తగిన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Sunnam Rajaiah:- Sir, I move:

To reduce the allotment of Rs.6985,46,17,000/- for Agriculture Rs.100/-

రాష్ట్ర వ్యాప్తంగా అటవీ జంతువులు, కోతులు వ్యవసాయ పంటలను ధ్వంసం చేస్తు రైతులను నష్టపరుస్తున్నా, అటవీ శాఖ అధికారులతో వాటిని నియంత్రణా చర్యలు ప్రభుత్వం చేపట్టకపోవడానికి నిరసనగా.

To reduce the allotment of Rs.6985,46,17,000/- for Agriculture Rs.100/-

వ్యవసాయ శాఖలో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.6985,46,17,000/- for Agriculture Rs.100/-

పంటల భీమా పథకాన్ని గ్రామ యూనిట్‌గా తీసుకొని అమలు చేయాలని కోరుతూ.

To reduce the allotment of Rs.6985,46,17,000/- for Agriculture Rs.100/-

పంటల రుణ మాఫీ పథకాన్ని పేద, మధ్య తరగతి రైతులకు పూర్తిగా వర్తింపజేసి, ఖరీఫ్, రబీ దెబ్బతిన్నందున కరువులో కంటింజెన్సీ పథకాన్ని అమలుచేసి వుంటే రైతు ఆత్మహత్యలు జరిగి వుండేవి కావు. ఈ రకంగా రుణ మాఫీ పథకాన్ని అమలు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.6985,46,17,000/- for Agriculture Rs.100/-

నల్లగొండ జిల్లాలో పండ్ల తోటలు అధికంగా ఉన్నందున జూస్ ఫ్యాక్టరీ నెలకొల్పాలని అనేక మార్లు ప్రభుత్వాన్ని కోరినా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.6985,46,17,000/- for Agriculture Rs.100/-

వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్‌లో గిట్టుబాటు ధర అమలు చేయకుండా, మధ్యదళారీ వ్యవస్థను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా.

To reduce the allotment of Rs.6985,46,17,000/- for Agriculture Rs.100/-

అప్పుల బాధతో ఆత్మహత్యలకు పాల్పడుతున్న రైతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించకుండా ప్రభుత్వం మౌనవ్రతం పాటిస్తున్న అమానవీయ వైఖరికి నిరసనగా.

DEMAND NO. XXVIII - ANIMAL HUSBANDRY AND FISHERIES

Smt. N. Padmavathi:- Sir, I move:

To reduce the allotment of Rs. 750,01,71,000/- for Animal Husbandry and Fisheries Rs.100/-

పశుగ్రాసం కొరతను నివారించలేకపోతున్నందుకు నిరసనగా.

Sri T. Ram Mohan Reddy:- Sir, I move:

To reduce the allotment of Rs. 750,01,71,000/- for Animal Husbandry and Fisheries Rs.100/-

రాష్ట్రంలోని పశువులలో అంటు వ్యాధుల వ్యాప్తిని నియంత్రించ లేకపోతున్నందుకు నిరసనగా.

Sri Ch. Vamshi Chand Reddy:- Sir, I move:

To reduce the allotment of Rs. 750,01,71,000/- for Animal Husbandry and Fisheries Rs.100/-

రాష్ట్రంలో కల్తీపాల విక్రయాలను అరికట్ట లేకపోతున్నందుకు నిరసనగా.

Sri Sunnam Rajaiah:- Sir, I move:

To reduce the allotment of Rs. 750,01,71,000/- for Animal Husbandry and Fisheries Rs.100/-

ప్రతి సంవత్సరం మృగశిర కార్తి సందర్భంగా బత్తిన సోదరులు ఉబ్బసం జబ్బుకు అశాస్త్రీయమైన చేప మందు పేరుతో కొర్రమేను చేప పిల్ల జాతిని అంతరించేందుకు కారణమౌతున్న దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 750,01,71,000/- for Animal Husbandry and Fisheries Rs.100/-

తెలంగాణ రాష్ట్రంలో ప్రతి మండల కేంద్రంలో మత్స్య మార్కెట్లను ఏర్పాటు చేయాలని కోరుతూ నిరసనగా.

To reduce the allotment of Rs. 750,01,71,000/- for Animal Husbandry and Fisheries Rs.100/-

తెలంగాణ రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేసి, మిషన్ కాకతీయ సందర్భంగా ఏర్పాటు చేస్తున్న చెరువులలో చేపల పెంపకాన్ని మత్స్యకారుల సొసైటీలకే అప్పగించి, వాస్తవ వృత్తిదారుల ఉపాధిని కాపాడాలని కోరుతూ నిరసనగా.

DEMAND NO. XXX - CO-OPERATION

Sri Ch. Vamshi Chand Reddy:- Sir, I move:

To reduce the allotment of Rs. 194,25,03,000/- for Co-operation Rs.100/-

రాష్ట్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల పనితీరు అధ్వాన్నంగా తయారైనందుకు నిరసనగా.

Sri S.A. Sampath Kumar:- Sir, I move:

To reduce the allotment of Rs. 194,25,03,000/- for Co-operation Rs.100/-

రైతాంగానికి సకాలంలో వ్యవసాయ ఋణాలను అందించడంలో విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 194,25,03,000/- for Co-operation Rs.100/-

జూబ్లీహిల్స్ మరియు ఫిలింనగర్ హౌసింగ్ సొసైటిల్లో అక్రమాలు, అవకతవకలను అరికట్టలేకపోయినందుకు నిరసనగా.

DEMAND NO. XXXVIII - CIVIL SUPPLIES ADMINISTRATION

Sri S.A. Sampath Kumar:- Sir, I move:

To reduce the allotment of Rs.2385,22,47,000/- for Civil Supplies Administration Rs.100/-

నిత్యావసర వస్తువుల పంపిణి విషయంలో రేషన్ షాపులు సమయపాలనను పాటించనందుకు నిరసనగా.

Sri Ch. Vamshi Chand Reddy:- Sir, I move:

To reduce the allotment of Rs.2385,22,47,000/- for Civil Supplies Administration Rs.100/-

అర్హులైన అనేక మందికి ఇంకనూ ఆధార కార్డును జారీ చేయనందులకు నిరసనగా.

Sri S.A. Sampath Kumar:- Sir, I move:

To reduce the allotment of Rs.2385,22,47,000/- for Civil Supplies Administration Rs.100/-

రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో రేషన్ కార్డుల పంపిణీలో అర్హులైన అనేక మంది లబ్దిదారులను జాబితా నుండి తొలగించనందుకు నిరసనగా.

Sri R. Ravindra Kumar:- Sir, I move:

To reduce the allotment of Rs.2385,22,47,000/- for Civil Supplies Administration Rs.100/-

రాష్ట్రంలో ఆహార భద్రతా రేషన్ బియ్యం పక్కదారి పడుతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.2385,22,47,000/- for Civil Supplies Administration Rs.100/-

రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన వారందరికీ తెల్ల రేషన్ కార్డుల జారీలో విఫలమైన ప్రభుత్వ విధానాలకు నిరసనగా.

Sri Sunnam Rajaiah:- Sir, I move:

To reduce the allotment of Rs.2385,22,47,000/- for Civil Supplies Administration Rs.100/-

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పంపిణి దుకాణాల ద్వారా నాణ్యమైన, 12 రకాల నాణ్యమైన నిత్యావసరాలను సరఫరా చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

MR. SPEAKER: Demands moved. The Cut Motion Nos.263 to 348 are deemed to have been moved.

## సభా కార్యక్రమము

## (తెలుగుదేశం పార్టీ సభ్యుల సస్పెన్షన్ ఎత్తివేయుట గురించి)

**డా. కె. లక్ష్మణ్ :** అధ్యక్షా, మన తోటి శాసన సభ్యుల విషయంలో నిన్న కూడా మేమందరం కలిసి సభకు విజ్ఞప్తి చేశాము, వ్రాత పూర్వకంగా కూడా ఇచ్చాము. అదే విధంగా మొదటి రోజు ముఖ్యమంత్రి గారిని అడగడం జరిగింది. ఈ విధంగా మొత్తం పార్టీ సభ్యులను సెషన్ మొత్తం సస్పెన్షన్ ఎందుకు చేశారని అడిగినప్పుడు, ఏదైనా మార్పు వస్తుందేమో రెండు మూడు రోజులు వేచి చూద్దాం, నిర్ణయం తీసుకుందామని అన్నారు. ఎందుకంటే ఇది మంచి సంప్రదాయం కాదు. తప్పుడు సంకేతం వెళుతుంది. ఒక బడ్జెట్ సెషన్ లో మొత్తం ప్రతిపక్ష పార్టీని సస్పెండ్ చేయడమనేది

సంప్రదాయం కాదు. సభ హుందాగా జరుగుతున్నది. ఈ బడ్జెట్ సమావేశాలకు సంబంధించి చర్చలు జరుగుతున్నాయి. ఈ చర్చా సమావేశాలకు వాళ్లను కూడా పాల్గోనిస్తే బాగుంటుందని పదే పదే చెబుతున్నాము. కనుక మీరు ఒక నిర్ణయం తీసుకుని దయ చేసి సస్పెన్షన్‌ను ఎత్తివేసామని ప్రకటిస్తే బాగుంటుందని మేము విజ్ఞప్తి చేస్తున్నాము.

**శ్రీ కె. జానా రెడ్డి (నాగార్జునసాగర్)**: గౌరవ సభ్యులు చెప్పిన విషయమే మేము కూడా అంతకు ముందు సభ దృష్టికి మరియు ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొచ్చాము. పక్క సభలో మనకంటే ఎక్కువ గందరగోళం జరిగినా మూడు రోజుల వరకే పరిమితం చేసిన విషయం ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాము. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి సంకేతంగా వుంటుంది కనుక మరొకసారి పునః పరిశీలించి వారి సస్పెన్షన్‌ని ఎత్తివేసి, మీ రూలింగ్ ని అమలు జరిగేటట్లు చూడడం సబబుగా వుంటుందని చెబుతున్నాను.

**శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ (దేవరకొండ)**: అధ్యక్షా తెలుగుదేశం పార్టీ సభ్యులకు సంబంధించి మొదటి రోజు జాతీయ గీతాన్ని అవమాన పరచారనే ఒక ఆలోచనతో జాతీయ గీతాలాపనకు సంబంధించి సభలో కొంత గందరగోళకరమైన వాతావరణం నెలకొన్నది. ఈ విషయమై మనమందరం BAC లో కూడా ఒక తీర్మానం చేశాము. ఎవరైతే గందరగోళం చేశారో వారితో క్షమాపణ చెప్పించాలని. అప్పటి వాతావరణంలో ఆరోజు వారు క్షమాపణ చెప్పలేకపోయారు. మా గురించి మాట్లాడండి, ఆలోచించండని పదే పదే మమ్మల్నందరిని రిక్వెస్ట్ చేశారు, ఉత్తరాలు కూడా పెట్టారు. ముఖ్యమంత్రిగారు కూడా మీ సమక్షంలోనే చెప్పారు ఈ రోజే సస్పెండ్ చేశాము కదా రెండు మూడు రోజులు చూద్దామని. సభాపతిగా మీరు కూడా ఒక ఆలోచన చేసి ఒక నిర్ణయం తీసుకోండి. ఇది తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఇది రెండవ బడ్జెట్ కాబట్టి అన్ని పక్షాల సభ్యుల యొక్క సలహాలు, సూచనలు, ఆదరాభిమానములు పొందడం చాలా ముఖ్యము. ఆ సభ్యులు లేకపోవడం వలన సభ చాలా వెలితిగా కనపడుతున్నది. ఇప్పటికైనా వారిని పిలిపించి, క్షమాపణ కోరిన తరువాత వారి యొక్క సస్పెన్షన్ ను ఎత్తేసి సభలో కంటిన్యూ చేస్తే బాగుంటుందని CPI పార్టీ నేతగా మేము కూడా భావిస్తున్నాము.

10.45 ఉ. **శ్రీ సున్నం రాజయ్య**: అధ్యక్షా, సస్పెన్షన్‌కు సంబంధించిన అంశం ఆ రోజు బి.ఎ.సిలో, ఫుటేజ్ చూచినపుడు, ఆ రోజే క్షమాపణ చెప్పించాలని అనుకున్నాము. కాని వివిధ పరిణామాలలో రెండో రోజు కూడా గందరగోళ పరిస్థితులలో వారు సస్పెన్షన్‌కి గురయ్యారు. ఏదేమైనా రెండోరోజు ముఖ్యమంత్రిగారు దీని గురించి ప్రస్తావించినపుడు, సస్పెన్షన్ విషయాన్ని రెండు మూడు రోజులు చూసిన తరువాత ఆలోచిస్తామన్నారు. కాబట్టి ఒకసారి పునఃపరిశీలించి టిడిపి వారి సస్పెన్షన్ ఎత్తివేసి వారిని మరల సభకి పిలవాలని సి.పి.యమ్. పార్టీ తరపున స్పీకర్ గారిని కోరుతున్నాను.

**శ్రీ నాయిని నర్సింహారెడ్డి (హోం శాఖ మంత్రి )**: అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులందరు. తెలుగుదేశం పార్టీ సోదరుల సస్పెన్షన్ విత్‌డ్రా చేయాలని కోరుతున్నారు. చాలా సంతోషం, కాని వారు ప్రభుత్వాన్ని బయట ఎంత క్రిటిసైజ్ చేయాలో, అన్‌పాపులర్ చేయాలో, ఎలా డిస్టర్బ్ చేయాలో అన్నీ చేస్తూనే వున్నారు. ఎక్కడ వదిలి పెట్టట్లేదు. లోపల ఏమి చేసారో, బయట కూడా అదే చేస్తున్నారు. మేము కూడా శాసనసభలో సభ్యులుగా ఇంతకు ముందు వున్నాము. మమ్మల్ని కూడా సస్పెండ్ చేశారు. కాని ఇంత కక్షకట్టి చేసే పద్ధతి చూస్తే చాలా అన్యాయంగా ఉందని, పక్క అసెంబ్లీలో మూడు రోజులు సస్పెండ్ చేసినట్లు జానారెడ్డి గారు చెప్పారు. నేను ఒక ఉదాహరణ తెలియచేస్తాను. మహారాష్ట్రలో రెండు సంవత్సరాలు సస్పెండ్ చేశారు. మీరు న్యాయ, అన్యాయాలను చూసి ఆలోచించాలని కోరుతున్నాను.

(అంతరాయం)

**మిస్టర్ స్పీకర్**: ప్లీజ్ సైలెన్స్

**శ్రీ ఈటల రాజేందర్**: అధ్యక్షా, తెలంగాణ ప్రభుత్వం ఈ సభని ఒక పవిత్రమైనటువంటి స్థలంగా, ప్రజాస్వామ్యానికి ప్రతీకగా భావిస్తుంది. ఈ రాష్ట్రం 3కోట్ల 50 లక్షల మంది ప్రజల ఆశలకు, ఆకాంక్షలను ప్రతిబింబించే విధంగా నిలవాలని కోరుకుంటున్నాను. నేను కూడా గతంలో పది సంవత్సరాలు (ప్రతిపక్షంలో) అక్కడ కూర్చొని మాట్లాడాను. ఏనాడైనా ప్రజల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్‌వారు ప్రస్తావించిన సంధర్భాలున్నాయా, మీరు మాకు చెప్పాల్సినక్కరలేదు, ఇక్కడ చర్చ జరిగితేనే పరిష్కారం అవుతుందంటే చర్చ చేస్తాం. తెలంగాణ ప్రభుత్వం చర్చ సజావుగా జరగాలనీ, అవసరమైతే ఇంకా వారం, పది రోజులు పొడిగించడానికి మాకు అభ్యంతరం లేదనే గొప్ప పద్ధతిలో మేము మీ ముందుకు వచ్చాము. ఏ పార్టీకైనా విమర్శించుకొనే అధికారం వుంటుంది. విమర్శ చేయవలసిందే. ప్రభుత్వ పరంగా ఏమైనా లోపాలుంటే ఎత్తి చుపాలి. కాని ఇష్యూ ఏమంటే ఆ రోజు మన జాతీయ గీతానికే అవమానం జరిగింది కాబట్టి, ప్రజా క్షేత్రంలో అంత గంభీరమైనటువంటి వాతావరణం లేకున్నా కూడా ఒక

సంకుచితమైనటువంటి ఆలోచనతో మన జాతీయ గీతాన్ని అవమాన పరిచారు. కనుక తప్పనిసరైన పరిస్థితిలో ఈ నిర్ణయం ప్రభుత్వం తీసుకున్నది. ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నపుడు మేము గొప్పదని, మంచిదని భావించలేదు. మాకూ బాధ వుంటుంది. కాని రెండవ రోజు గౌరవ స్పీకర్‌గారు పదే పదే కోరినప్పటికీ కూడా టి.డి.పి. వారు పోడియమ్ దగ్గరకు వచ్చి సభా కార్యక్రమాలకు కలిగించిన అంత రాయం వల్లనే వారిని బయటకు పంపడం జరిగింది. ఇవాళ ఈ అంశాన్ని స్పీకర్ గారి నిర్ణయానికే వదిలేస్తున్నాము. స్పీకర్ గారు ఏ నిర్ణయం తీసుకున్నా ప్రభుత్వం కట్టుబడి వుంటుంది.

**మిస్టర్ స్పీకర్:** ఈ విషయాన్ని పరిశీలిస్తామని అలాగే ఫైనల్‌గా అందరితో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని, మంత్రిగారు చెప్పారు. కావున, గౌరవసభ్యులందరూ సహకరించాలని మనవి చేస్తూ.....

## సభా కార్యక్రమము :
## వాయిదా తీర్మానాల అన్నుామతి గురించి

1. శ్రీ జానారెడ్డిగారు మరియు ఇతర సభ్యులు రాష్ట్రప్రభుత్వం తెలంగాణ పబ్లిక్ కమీషన్ ద్వారా నోటిఫికేషన్ విడుదల చేసి ఉద్యోగాలు భర్తీ చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల ఆందోళన గురించి ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

2. శ్రీ డా. కె. లక్ష్మణరావు ఇచ్చిన వాయిదా ప్రతిపాదన రాష్ట్రంలోని హౌసింగ్ బోర్డ్ మూసివేత గురించి ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

3. శ్రీ ఆర్.రవీంద్రకుమార్‌గారుఇచ్చిన వాయిదా ప్రతిపాదన సత్ప్రవర్తన కలిగిన ఖైదీలను మరియు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఖైదీలను మరియు వృద్ధ ఖైదీలను విడుదల చేయాలని చేసిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది.

4. శ్రీ సున్నం రాజయ్య గారు ఇచ్చిన వాయిదా ప్రతిపాదన గ్రామ పంచాయితీ ఉద్యోగులకు, కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని మరియు బకాయిలు చెల్లించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : ఈ విషయంలో ఏదైనా వుంటే వేరే ఫామ్‌లో రండి.

శ్రీ సున్నం రాజయ్య గారు మరియు శ్రీ రవీంద్రకుమార్ గారు అనధికార తీర్మానాలను ప్రతిపాదిస్తారు.

**శ్రీ కె. జానా రెడ్డి:** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడితే, నిరుద్యోగుల గురించి, ఉద్యోగాల విషయంలో చాలా సీరియస్‌గా ఆలోచించడంతోపాటు ఆ వైపున చర్యలు తీసుకుంటారని చెప్పి నిరుద్యోగులందరూ ఆశించారు. ఇది చాలా ప్రధానమైన సమస్య. ప్రతిరోజు మేము సహకరిస్తున్నా, వాయిదా ప్రతిపాదనలు ఎన్ని ఇచ్చినా వాటిని మీరు డిస్ అలౌ చేస్తుంటే అది సాంప్రదాయం అనుకుంటున్నారా? ప్రభుత్వం సహకరించకుండా మేము వాయిదా ప్రతిపాదనలు ఇచ్చినప్పటికీ, బడ్జెట్ సమావేశాల సమయాన్ని, సందర్భాన్ని, దృష్టిలో పెట్టుకొని కొంత వరకు సంయమనం పాటిస్తున్నాం. అందుకు అంగీకరించి కొంత వరకు ఓర్చుకుంటున్నాము, కాని వాయిదా తీర్మానంలో ఇచ్చినటువంటి ప్రతి అంశాన్ని రోజు డిస్ అలౌ చేయడం సమంజసమా? కనీసం ఏ అంశం ప్రాముఖ్యత కలదో, ఏది ప్రజా ఆందోళనలో వున్నదో గమనించాలని కోరుతూ, నిన్న నిరుద్యోగులు పెద్ద ఊరేగింపుతో ఆందోళన చేస్తే పోలీస్ వారు లాఠీ చార్జ్ కూడా చేసారు. ఇటువంటి పరిస్థితులలో కూడా సభ జరుపుతున్న సందర్భంలో కొంతవరకైనా ఈ విషయాన్ని చర్చించి దీనిపై ప్రభుత్వం ఏవిధమైన చర్యలు తీసుకుంటుందో ప్రతిపక్షం వారికి తెలియ చెప్పాలని నా మనవి. వాయిదా తీర్మానాలను తిరస్కరిస్తూ పోవడం సరైనది కాదు. ఏదైనా అత్యవసరమైన విషయాన్ని తీసుకోడానికి సభ ఆలోచించాల్సి వుంది. ఈ తీర్మానం చాలా ముఖ్యమైనది కనుక షార్ట్ డిస్కషన్ అలౌ చేయాలని, అలాగే దీనిపై చర్చ జరపాలని మీకు మనవి చేస్తున్నాను.

**శ్రీ ఈటల రాజేందర్:** అధ్యక్షా , నాకు తెలిసి పది సంవత్సరాల కాలంలో అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఎప్పుడూ కూడా చర్చకు రాలేదు. ఏవైనా గంభీరమైనటువంటి విషయం ఉన్న సందర్భంలో చర్చలకు వచ్చాయి. తెలంగాణ ఉద్యమ టాగ్‌లైన్ “మా నిధులు”, ‘మా నీళ్లు’ , ‘మా ఉద్యోగాలు’ ఇందులో ఎటువంటి అనుమానం లేదు.

(అంతరాయం)

**మిస్టర్ స్పీకర్:** ప్లీజ్ సైలెన్స్

**శ్రీ ఈటల రాజేందర్:**రాష్ట్రం ఏర్పడిన సంధర్భం ఇది, ఐ.ఏ.యస్. ఆఫీసర్ల బైఫర్కేషన్‌కి సంబంధించిన సమాచారం ఒక వారం ముందు వచ్చింది. ఇప్పటికీ అనేక విషయాలలో గొడవ పడుతూనే వున్నాము. హైకోర్టు విభజించాలని, ‘కమలనాథన్ కమిటీ’ తక్షణమే రిపోర్ట్ ఇవ్వాలని కోరుతున్నాం. ఒకసారి బైఫర్కేషన్ అయిన తరువాత డిపార్ట్‌మెంట్ వారిగా ఎక్కడెక్కడ ఖాళీలున్నాయో సమాచారం తీసుకుని ఆ ఖాళీల్లో ఆల్‌రెడీ పనిచేస్తున్న కాంట్రాక్టు

ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేస్తామని చెప్పాము. కాబట్టి, రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు కట్టుబడి, మెరిట్ పాటిస్తూ, నియమ నింబధనలను క్రమబద్ధీకరించడం జరుగుతుంది. దాని తరువాత ఏవైతే ఖాళీలున్నాయో తప్పకుండా భర్తీ చేస్తామని అనేకసార్లు గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఆనాడు విద్యార్థులతో వున్నదెవరో, ఈ రోజు విద్యార్థులను రెచ్చగొడుతున్నదెవరో అందరికీ తెలుసు. ప్రభుత్వంపై వ్యతిరేకత వుంటుంది. ఏనాటికైనా ఒకమాట సత్యం. ఉద్యోగాలిచ్చేది మీరు కాదు, మా తెలంగాణ ప్రభుత్వమే. మేము విద్యార్థుల జీవితాలతో పెన వేసుకుని వున్నవాళ్లం, అడుగులో అడుగు వేసిన వాళ్లం. మీకు ఆ హక్కు లేదు. తెలంగాణ ప్రభుత్వానికి ఆ భాధ్యత, జవాబుదారీతనం వున్నది. నూటికి నూరు శాతం యావత్ తెలంగాణలో వున్నటువంటి అన్ని డిపార్ట్‌మెంట్లలో కూడా ఈ ప్రక్రియ పూర్తి అయిన తరువాత పారదర్శకత పాటిస్తూ, ఒకపద్ధతి ప్రకారం నియామకాలు జరగాలని, "తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్"ను ఏర్పాటు చేసి, అనేక మంది మేధావులతో కమిటీలు వేసి, వారు చెప్పే నియమాలు, మరియు పాటించవలసిన పద్ధతులను కమిటీ సిఫార్సు చేసింది. త్వరలోనే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ ద్వారా నియామకాలు చేపట్టబోతున్నాం. ఇప్పటికే పోలీస్ డిపార్ట్‌మెట్‌లో డ్రైవర్ పోస్టుల రిక్రూట్‌మెంట్ కోసం, ఆర్ డబ్లూ యస్‌లో ఇంజనీర్ల రిక్రూట్‌మెంట్ కొరకు, పంచాయతీ రాజ్‌లో ఇంజనీర్స్ రిక్రూట్‌మెంట్ కోసం, నియామకాలు జరుగుతున్న విషయం తెలియదా, త్వరలోనే తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగ నియామకాలను చేపట్టబోతుందని ఈ సందర్భంగా మీ ద్వారా సభకు తెలియచేస్తున్నాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్ మీ సీట్లలో కూర్చోండి.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, ఈ ప్రభుత్వం చేస్తున్న పనులలో ఆలస్యం తెలియపరచడంలో అభ్యంతరం లేదు. కాని అడుగుతున్న ప్రతి ప్రశ్నకు వేరే విధమైనటువంటి జవాబు ఇవ్వడం, అలాగే ఉద్యోగాలిచ్చేది మేము అంటే ఎవరు మీరు.....

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్ సైలెన్స్

శ్రీ కె. జానారెడ్డి: మీరు చేస్తున్న పనులలో జరుగుతున్న ఆలస్యం గురించి, ఇబ్బంది గురించి, అడుగుతున్న ప్రతి ప్రశ్నకు వేరే విధమైన జవాబు ఇచ్చేది మేము అంటే మీరెవరు....

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్ సైలెన్స్

శ్రీ కె. జానారెడ్డి: మీరు ఒక పార్టీగా ఎంపిక కావచ్చు, కాని ఏర్పడ్డ ప్రభుత్వం ప్రజలందరిది. ఇదే ప్రజాస్వామికమైనటువంటి హక్కు. ఈ సభలో వున్నటువంటి సభ్యులు ఆ విషయాలను లేవనెత్తి అర్థం చేసుకోవల్సి వుంది. అలాగే ఈ ప్రభుత్వం ప్రతి విషయానికి మేము, మీరు అన్నటువంటి బేధం చూపడం సరికాదు. ఈ ప్రభుత్వానికి ప్రతిది కూడా సమయాన్ని దాటవేయడానికి, ఏదో ఉద్యమానికి లింక్ చేసి, సెంటిమెంట్ ఆధారం చేసుకోడానికి వీలుగా, అవి ఎలాంటి సమాధానాలంటే, ఇతర ప్రతిపక్షాలను గౌరవిస్తూ ప్రభుత్వం చేయవల్సిన విషయాలను చెప్పకుండా, వాళ్ల అధికారం యొక్క ప్రదర్శనను అడుగడుగునా చూపుతూంటే, మేము ఇలా కూర్చొని వింటామనే వేరు ఉద్దేశం కలిగినటువంటి ప్రభుత్వం చేస్తున్నటువంటి చర్యలకు నిరసనగా మేము ప్రొటెస్ట్ చేస్తూ వాక్ అవుట్ చేస్తున్నాం.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు సభ నుండి వెళ్లిపోయారు)

**11.00 ఉ.** డా.కె. లక్ష్మణ్ : అధ్యక్షా, అధ్యక్షా ............................

మిస్టర్ స్పీకర్ : లక్ష్మణ్ గారు, వాయిదా తీర్మానాలను తిరస్కరించడం జరిగింది. మీరు వేరే ఫార్మ్‌లో రండి.

డా.కె. లక్ష్మణ్ : అధ్యక్షా, ఆర్థిక మంత్రి గారు మొన్న నిరుద్యోగ యువతకు సంబంధించి చెప్పారు. వారికి వయసు దాటిపోతుంది. వారికి పది సంవత్సరాలు రిలాక్సేషన్ ఇవ్వమని అడిగితే, వారు సానుకూలంగా స్పందించారు, పది సంవత్సరాలు రిలాక్సేషన్ ఇస్తామని చెప్పారు, చాలా సంతోషం. కాని జాప్యం జరుగుతుంది. లక్షా ఏడు వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. ముఖ్యమంత్రి గారు వెంటనే చేస్తామని గత బడ్జెట్ సమావేశాలలో చెప్పారు. దాదాపు నాలుగు మాసాలు అవుతుంది. ఐఏఎస్ ఆఫీసర్ల నియామకానికి, దీనికి సంబంధం లేదు. జూనియర్ లెక్చరర్స్, ఎస్.ఐ పోస్టులు, గ్రూప్.2 పోస్టులు, విలేజ్ సెక్రటరీ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీనిపై చర్చ పెట్టండి. మీకు నోటీసు ఇచ్చి వేరే ఫార్మ్‌లో వస్తాము.

మిస్టర్ స్పీకర్ : మీరు నోటీసిచ్చి వేరే ఫార్మ్‌లో రండి. ఇప్పుడు అనధికార తీర్మానాలు.

## అనధికార తీర్మానాలు

### 1. తెలంగాణ సంస్కృతిని పెంపొందించడానికి ఒక విధానాన్ని రూపొందించడం గురించి

SRI SUNNAM RAJAIAH: I beg to move:

"That this House unanimously resolves to evolve procedure for developing Telangana culture"

MR. SPEKAER: Motion moved.

**2. రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో అవసరమైన డాక్టర్లు, వైద్య పరికరాలు, మందులను సమకూరుస్తూ 100 పడకల ఆసుపత్రులను నెలకొల్పడం గురించి**

SRI R. RAVINDRA KUMAR: I beg to move:

"That this House unanimously resolves to set up 100 bedded hospital with sufficient number of Doctors, medical equipments and medicines at all mandal centres in the State."

MR. SPEKAER: Motion moved. వీటికి సంబంధించి చర్చ తరువాత చేపడదాము. Now, tea break for ten minutes.

(The House then adjourned at 11.03 AM )

**11.45 ఉ.** (తేనీటి విరామానంతరం సభ తిరిగి ఉ.11.45 గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఉపసభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

**2015-2016 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై చర్చ**

MR.SPEAKER:Now, discussion on Demands.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ః అధ్యక్షా, ఈ రోజు మునిసిపల్ పరిపాలనకు సంబంధించిన పద్దులపై మా పార్టీనుంచి మాట్లాడే అవకాశం నాకు కల్పించినందుకు ధన్యవాదాలు. ఈ పద్దులపై ప్రధానంగా కొన్ని సూచనలు చేయాలనే ఉద్దేశంతో ఉన్నాను.

**సభా కార్యక్రమము**

SRI AKBARUDDIN OWAISI(Chandrayanagutta): Hon'ble Deputy Speaker Madam, it is a very important issue I am raising right now. Today in the IAS & IPS Quarters at Punjagutta, a woman was found dead and she was raped in such a secured area which is very nearer to the CM's residence in the Hyderabad City. If this is the situation, it will be very hard for Girl Child and Woman to move around in the City. It is a very serious issue.

Through you I would request the Government and the Hon'ble Chief Minister to at least please give a statement in the House as to what happened and how it happened in Security Zone and what is the action that has been initiated and how far the investigation reached.

جناب محمد محمود علی (Janab Mohd.Mahmood Ali): میڈم ڈپٹی اسپیکر صاحبہ! محترم اکبرالدین اویسی صاحب نے ابھی جو بتایا ضرور ایکشن لیں گے۔ ابھی ہمارے ہوم منسٹر صاحب یہاں پر نہیں ہے، وہ آرہے ہیں۔ ضرور اس پر انکوائری کرکے رپورٹ بھی پیش کریں گے اور ضرور ایکشن لیں گے۔

మేడమ్ డెప్యూటీ స్పీకర్ః అక్బరుద్దీన్ గారూ, ఉపముఖ్యమంత్రిగారు తీసుకొనబోయే చర్యల గురించి చెప్పారు. హోంమంత్రిగారు వచ్చిన తరవాత ఆ విషయంలో ఎంక్వైరీ వేయించడంతోబాటు వారినుంచి ప్రకటన కూడా చేపిస్తామన్నారు.

SRI AKBARUDDIN OWAISI: That is what the Hon'ble Deputy Chief Minister said. He raised to the occasion and replied saying that enquiry was going on. Obviously enquiry goes on. My demand is that I want the Government to give a statement in the House. There is a Parliamentary Practice if any such incident happens, the Government gives statement.

میں عورتوں کے تحفظ کے سلسلہ میں یہی کہہ رہا ہوں۔ ان کا دن دہاڑے rape ہو رہا ہے، ان کو جلا دیا جارہا ہے، انہیں مار دیا جارہا ہے، یہ اتنا بڑا واقعہ ہے۔ شہر حیدرآباد کو ہم کو محفوظ بنانا ہے۔ سارے ہندوستان میں عورتوں کے ساتھ ایسا ہو رہا ہے، میں نے اس پر Statement دینے کے لئے کہا۔ تو آپ ایک دو گھنٹے میں وہ Statement دے سکتے ہیں۔ تو میں یہی کہنا چاہ رہا ہوں۔

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా, గౌరవసభ్యులు చాలా ముఖ్యమైన అంశాన్ని సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ అంశాన్ని గౌరవ హోంమంత్రిగారు దృష్టికి తీసుకొచ్చి వారితో తప్పకుండా సభలో ప్రకటన చేసే ఏర్పాటుచేస్తాం.

**2015-2016 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై చర్చ (కొనసాగింపు)**

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ః అధ్యక్షా, ప్రభుత్వం బడ్జెట్‌లో మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖకు ప్రణాళిక, ప్రణాళికేతర బడ్జెట్‌లో రూ.4,023.84కోట్లు కేటాయించారు. ప్రణాళికేతర వ్యయం కింద రూ.848.32, ప్రణాళికా వ్యయం కింద రూ.3,170.52 కోట్లు కేటాయించడం జరిగింది. మొత్తం రూ.1,15,000 కోట్ల బడ్జెట్‌లో మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధికి రూ.4,023 కోట్లు అంటే 4

శాతం మాత్రమే వస్తుంది. When we see the urban population including the fast migrating urban population from the rural areas - మీరిచ్చిన సోషియో-ఎకనమిక్ పుస్తకంలో తెలంగాణలో మొత్తం జనాభాలో దాదాపు 35శాతం పట్టణాలు, నగరాలలో ఉంది. మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధికి కేటాయించిన రూ.4,023 కోట్లలో హైదరాబాద్ నగరంకోసం రూ.526కోట్లు, మెట్రోరైలుకోసం రూ.416కోట్లు, హైదరాబాదు మహానగర తాగునీటి సరఫరా, మురుగునీటిపారుదల సంస్థకు రూ.1,000కోట్లు కేటాయించారు. అంటే రూ.1,941కోట్లు హైదరాబాద్ నగరం కోసం కేటాయించడం జరిగింది. రూ.3175కోట్ల ప్రణాళికా వ్యయంలో రూ.1,941కోట్లు పోతే రూ.1,236కోట్లు మాత్రం 5 కార్పోరేషన్లు, 68 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు కేటాయించారు. హైదరాబాదుకు సంబంధించి నేను తరవాత తెలియజేస్తాను. రూ.1,236కోట్ల బడ్జెట్‌తో 5కార్పోరేషన్లు, 68మున్సిపాలిటీలు, నగర పంచాయతీలలో ఏమేర అభివృద్ధి సాధిస్తారనేది పెద్ద ప్రశ్నగా ఉంది. ఇందులో కేంద్రం ప్రతిపాదించిన స్మార్ట్‌సిటీ పథకంలో భాగంగా రూ.182.46 కోట్లు మన వాటాగా కేటాయించినట్లు ఆర్థికమంత్రిగారు వారి ప్రసంగంలో చెప్పారు. స్మార్ట్ సిటీలకు సంబంధించి కేటాయించిన రూ.182.46 కోట్లలో ఏయే నగరాలకు ఎంత కేటాయిస్తారో మీ సమాధానంలో చెప్తారని ఆశిస్తున్నాను. నేను గత బడ్జెట్ సమావేశంలో ప్రస్తావించాను. మునిసిపల్ పరిపాలన శాఖను ముఖ్యమంత్రిగారు వారివద్దే ఉంచుకున్న సందర్భంగా హైదరాబాద్‌తోబాటు, వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మం, రామగుండం మున్సిపల్ కార్పోరేషన్లను అభివృద్ధిచేసే బాధ్యత నాదేనని ముఖ్యమంత్రిగారు చెప్పారు. వరంగల్, ఖమ్మం నగరాలను డల్లాస్, న్యూయార్క్ నగరాలుగా అభివృద్ధి చేస్తానని, ఆ నగరాలు అద్దంలాగా ఉండేలా చూసే బాధ్యత నాదేనని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ప్రతి కార్పోరేషన్‌కు రింగ్‌రోడ్డు ఏర్పాటుచేస్తానని చెప్పారు. వాటిని దృష్టిలో పెట్టుకొని నేను కూడా చాలా ఆశావహదృక్పథంతో మునిసపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి పద్దుపై నేను సభలో చర్చలో పాల్గొన్నాను. 2015-16 బడ్జెట్‌లో కార్పోరేషన్లు, మునిసిపాలిటీలకు కేటాయించిన అరకొర నిధులతో మన రాష్ట్రంలోని కార్పోరేషన్లను న్యూయార్క్, డల్లాస్ నగరాలుగా రూపొందించగలమా అనే అనుమానం నాలో రేకెత్తించబడింది. హైదరాబాద్ నగరం మనకు ప్రతిష్ఠాత్మకమైనది కాబట్టి నిధులు కేటాయించాల్సిన అవసరముంది. హైదరాబాద్ నగరానికి కేటాయించిన రూ.1,941కోట్లలో రూ.1,000కోట్లు కృష్ణా మూడోదశ నీటికోసం, గోదావరి మొదటి దశకోసం కేటాయించారు. మిగిలిన రూ.941కోట్లలో రూ.416కోట్లు మెట్రో రైలుకు పోయాయి. మీరు చెప్పినట్లు ఇతరకేంద్ర ప్రభుత్వ పథకాలనుంచి కొంతమొత్తం రావచ్చు. మన మహానగరంలో స్కైవేస్, హైవేస్, స్కైస్క్రాపర్స్, మరో రెండు రింగ్ రోడ్లు ప్రతిపాదిస్తూ, మరో ఎయిర్‌పోర్టు మరో దిక్కున కట్టుకుందామంటూ చెప్పిన రోజులు నాకు గుర్తొస్తున్నాయి. మిగిలిన కార్పోరేషన్లు, మునిసిపాలిటీలలో ప్రధానంగా ఉన్న సమస్యలను ఈ సభ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి, ఆర్థికమంత్రిగారి దృష్టికి, ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తాను. అన్ని మున్సిపల్ కార్పోరేషన్లు, మున్సిపాలిటీలలో ప్రధాన సమస్య తాగునీరు. మీరు చెబుతున్నట్లుగా మున్సిపల్ కార్పోరేషన్లు, ఒక్కొక్కరికి రోజుకు 150లీటర్లు, మున్సిపాలిటీలలో రోజుకు 130 లీటర్లు అందిస్తామని చెప్పారు. వాటర్‌గ్రిడ్ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ నల్లా ఏర్పాటుచేసి తాగునీరు అందిస్తామని చెప్పారు. మాకున్న సమాచారం ప్రకారం పంచాయతీరాజ్, గ్రామీణ నీటిసరఫరా, ఐ.టి. శాఖమంత్రిగారు చెప్పినట్లుగా మున్సిపల్‌కార్పోరేషన్లు, మున్సిపాలిటీలలో బల్క్‌వాటర్ సరఫరా చేస్తున్నారు తప్ప ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు ఇంటింటికీ నల్లా ఏర్పాటుచేసి నీటిసరఫరా చేసే పరిస్థితి వాటర్‌గ్రిడ్ ప్రతిపాదనల్లో లేదని మాకున్న సమాచారం. ఒకవేళ నేను చెప్పినది తప్పు అయితే నేను సవరించుకోవడానికి అనుమతించండి. మున్సిపల్‌కార్పోరేషన్లు, ఒక్కొక్కరికి రోజుకు 150లీటర్లు, మున్సిపాలిటీలలో రోజుకు 130లీటర్లు తాగునీరు అందించాలని మేరకు లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారో అందుకు ఒక్కొక్క మునిసిపాలిటీకి కావలసిన బడ్జెట్ రూ.50కోట్ల నుంచి రూ.100కోట్లు. వరంగల్, ఖమ్మం, కరీంనగర్ మున్సిపల్ కార్పోరేషన్లకు అందుకు సుమారు రూ.300కోట్లు నుంచి రూ.400కోట్లు కావాలని అంచనా. ఇపుడున్న తాగునీటి సరఫరా కాకుండా ఫర్దర్‌గా రాబోయే 20, 25 సంవత్సరాలు తీసుకుంటే దీని అవసరాలు ఇంకా ఎక్కువ ఉన్నాయి.

**12.00 మ.** ఉదాహరణకు మా ఖమ్మం కార్పోరేషన్‌లో ప్రస్తుతం ఉన్న పరిస్థితుల దృష్ట్యా .. గతంలో చెప్పిన విధంగానే 20 MLD వాటర్ సప్లై అవుతున్నది. గత కాంగ్రెస్ మరో 16 MLD ల కొరకు 74కోట్ల రూపాయలతో చేపట్టిన పథకానికి ఇంకా నిధులందించాల్సిన అవసరమున్నది. 36 MLD ల నీటిని అందించే సదుపాయం ఖమ్మం కార్పోరేషన్‌కి ఇప్పటివరకు కూడా పూర్తి కాలేదు. మనం నిర్ధేశించుకున్న లెక్కల ప్రకారం ప్రస్తుతం ఖమ్మం కార్పోరేషన్‌కి 60 MLD నీళ్లు అవసరం. మీరు వాటర్ గ్రిడ్ ద్వారా త్రాగు నీటిని సప్లై చేస్తామని చెబుతున్న విషయంలో బల్క్‌గా నీటిని తీసుకువచ్చి ఖమ్మం లేదా,

నిజామాబాద్ లేదా కరీంనగర్ దగ్గర ఒక ప్రాంతానికి తీసుకువచ్చి కార్పోరేషన్‌లకి గానీ, మున్సిపాలిటీలకు వదిలేసిన తరువాత ప్రతి మున్సిపాలిటీల్లోని డిస్ట్రిబ్యూటరీ వ్యవస్థకే కొన్ని వందల కోట్ల రూపాయలు అవసరం అవుతాయి. ఆ నిధుల కొరకై బడ్జెట్‌లో ఎటువంటి ప్రతిపాదనలు కూడా చేయలేదు. పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్‌కు కేటాయించిన నిధులతో వచ్చే 50 సంవత్సరాల్లోనైనా ఈ లక్ష్యాన్ని చేరుకోగలుగుతామనేది ప్రశ్నార్థకంగా ఉంటుంది. ప్రతి మున్సిపాలిటీ, కార్పోరేషన్లలో అంతర్గత రోడ్ల సమస్య చాలా ముఖ్యమైనది. ఆ ఉన్నటువంటి అంతర్గత రోడ్లు కూడా చాలా ఘోరమైన స్థితిలో ఉన్నాయి. గతంలో ఉన్న రోడ్లను మున్సిపల్‌వాటర్ నిమిత్తం, డ్రైనేజీ కొరకు త్రవ్వటం జరిగింది. ప్రస్తుతం ఆ రోడ్ల మెయింటనెన్స్ చాలా మున్సిపాలిటీల్లో ప్రధానంగా ఉన్నది. పట్టణీకరణలో భాగంగా శివారు గ్రామాలన్ని కూడా మున్సిపల్, కార్పోరేషన్‌లలో, పట్టణాల్లో కలుస్తున్నప్పటికీ కూడా అంతర్గత రోడ్ల అభివృద్ధి మాత్రం అక్కడే ఆగిపోయింది. ఈ సంవత్సరం బడ్జెట్‌లో రాష్ట్రంలోని అన్ని అంతర్గత రోడ్లకు రూ.70కోట్లు కేటాయించినట్లుగా పద్దుల పుస్తకాలు చెబుతున్నాయి. ఈ 70కోట్లతో 68 అర్బన్ సివిల్ బాడీలలో ఎన్ని రోడ్లను మరమ్మత్తులు చేసుకోగలుగుతామనేది ఒక మిథ్య. స్వయం పాలక మున్సిపాలిటీలు, కార్పోరేషన్లు వాళ్లకు వచ్చే ఆస్తి పన్ను మరియు ఇతర పన్నుల ద్వారానే వాళ్ల రోడ్లను అభివృద్ధి చేసుకోవాలంటే వారికి రెండు, మూడు దశాబ్ధాల సమయం పడుతుంది. కావున, ముఖ్యమంత్రి గారు చెప్పినవిధంగా ఈ 4 కార్పోరేషన్లను కూడా దీటుగా అభివృద్ధి పరుస్తూ, దానితోబాటుగా మున్సిపాలిటీని అభివృద్ధి చేయాలంటే ముఖ్యంగా త్రాగునీరు, పారిశుధ్యం, అంతర్గతరోడ్ల పై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలి. నాకు తెలిసినంత వరకు నల్లగొండ మున్సిపాలిటీలో తప్పా మరే ప్రాంతంలో కూడా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లేదు. అది కూడా మొత్తం పూర్తి కాలేదు. గతంలో మిత్రులు చెప్పిన విధంగా దానికి STPకి కనెక్ట్ చేయాల్సిన అవసరమున్నది. కరీంనగర్ మరియు నిజామాబాద్‌లో జరుగుతున్న పనులు నత్తనడకనే సాగుతున్నాయి. మిగతా కార్పోరేషన్‌లలో మరియు ఎక్కువ మున్సిపాలిటీల్లో కూడా ఓపెన్ డ్రైనేజీ వ్యవస్థే ఉన్నది. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న స్మార్ట్‌సిటీలు కావాలంటే ప్రతి కార్పోరేషన్‌కు కూడా సీవరేజీ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ తప్పకుండా అవసరమని నిర్దేశించినట్లుగా తెలుస్తోంది. కార్పోరేషన్లల్లో, పెద్ద మున్సిపాలిటీల్లో సీవరేజీ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ని నిర్మించాలంటే ఒక్కో ప్లాంటుకు దాదాపుగా 25కోట్ల రూపాయలు అవసరమవుతాయని అధికారులు చెబుతున్నారు. మున్సిపాలిటీల్లో మనని వేధిస్తున్న మరో ప్రధాన సమస్య సిబ్బంది కొరత. మినిస్టీరియల్ స్టాఫ్ మరియు క్లాస్4 సిబ్బంది కొరత వల్ల చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. మా ఖమ్మం విషయంలోనే ఖమ్మం మున్సిపాలిటీని కార్పోరేషన్‌గా నోటిఫై చేసిన తరువాత స్టాఫ్ ప్యాటర్న్ క్రమబద్ధీకరించాలని 146 పోస్టులను ప్రతిపాదించి ఒక సంవత్సర కాలం అవుతున్నది.

(బెల్)

మేడమ్ డిప్యూటి స్పీకర్: మీరు 11.45కి ప్రారంభించారు. ఇప్పటికే 20 నిమిషాలవుతోంది.

శ్రీ పి. అజయ్‌కుమార్: సిబ్బంది కొరత కారణంగా చాలా మున్సిపాలిటీల్లో పారిశుధ్యం సమస్య ఉంది. మురికి కాలువల్లో ఉన్నటువంటి మురికిని ఎప్పటికప్పుడు క్లీన్‌చేయకపోవడం, మురుగును ఎత్తకపోవడం వల్ల దోమలు పెరిగి తద్వారా చికెన్‌గున్యా , డెంగ్యూ జ్వరాలు మరియు అనేక రకమైన వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నది. మ్యాన్‌పవర్‌ని పెంచుకోవడంతోబాటుగా, చెత్తను ఎత్తేవిధానం కూడా చాలా చోట్ల లోపభూయిష్టంగా ఉంది. ఈ అన్నింటిని సరిచేయాలంటే మ్యాన్‌పవర్‌ని తప్పకుండా పెంచాల్సిన అవసరమున్నది. మున్సిపాలిటీల్లో, కార్పోరేషన్స్‌లో చెత్తను ఎత్తడాన్ని కాంట్రాక్టర్లకు ఇవ్వడం జరుగుతోంది. కాంట్రాక్టార్లు చెత్త ఎత్తే విధానంలో అవినీతికి పాల్పడుతున్నారనేది నిర్వివాదాంశం. వాళ్లు చూపించే రోల్‌కాల్‌కి మరియు వాస్తవంగా పనిచేసే కార్మికులకు చాలా వ్యత్యాసం ఉంటుందనే విషయాన్ని మనం గమనంలోకి తీసుకోవాల్సిన అవసరమున్నది. త్రాగు నీరు, పారిశుద్ధ్యం మరియు అంతర్గత రోడ్ల విషయంలో గౌరవ ముఖ్యమంత్రి గారు కార్పోరేషన్‌లకు ప్రత్యేకమైనటువంటి పాలనా అనుమతిలిస్తే తప్పా కార్పోరేషన్‌ల పరిస్థితులు మెరుగుపడేటట్లుగా కనబడటం లేదు. మున్సిపాలిటీల్లో, కార్పోరేషన్‌లలో వీధి దీపాల కొరత మరియు ఉన్నటువంటి వీధి దీపాలకు బల్బులు వెలుగక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. హౌసింగ్ విషయంలో మున్సిపాలిటీల ద్వారా పాలన జరుగుతున్న ప్రాంతాల్లో పేదలపై వివక్ష చూపడం జరుగుతోంది. గతంలో ప్రారంభించిన మరియు ప్రారంభించపోయే కొత్త ఇళ్ల నిర్మాణ కార్యక్రమంలో కూడా పట్టణ పేదలకు పెద్దపీట వేసి ఇండ్లను నిర్మించి ఇవ్వాలని కోరుతున్నాను. పట్టణ పేదల్లో కూడా చాలాశాతం వరకు బడుగు, బలహీనవర్గాలకు చెందిన వాళ్లే ఉంటున్నారు. ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయం ద్వారా జీ.ఓ.నెం .58 ప్రకారం పట్టణాల్లోని అనేకమంది పేదల ఆధీనంలో ఉన్నటువంటి

స్థలాలను క్రమబద్ధీకరించుకోవడానికి ధరఖాస్తులు చేసుకున్న పేదవారి ధరఖాస్తులన్నింటిని రెగ్యులరైజ్ చేస్తే వారందరు కూడా తప్పకుండా సంతోషిస్తారని తెలియజేస్తున్నాను. ప్రభుత్వం ప్రవేశ పెట్టినటువంటి ఈ పథకం విజయవంతం కావాలని, ప్రభుత్వానికి కూడా మంచి పేరు రావాలని కోరుకుంటున్నాము. కానీ, గ్రౌండ్ రియాలిటీలో ఎక్కువ శాతం క్రమబద్ధీకరణ కోసం కార్పోరేషన్ మరియు మున్సిపాలిటిల నుంచే వస్తాయి. మీకు ఎక్కువ శాతం రంగారెడ్డి, హైదరాబాద్ నుంచే వస్తాయి కొంత మేరకు ఇతర కార్పోరేషన్ల నుండి కూడా వచ్చినప్పటికీ వారికి చిన్నచిన్న కారణాలు చూపించి వాళ్లకు అనర్హత చూపిస్తున్నారు.

మేడమ్ డిప్యూటి స్పీకర్: ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ పి. అజయ్‌కుమార్: ఇండ్ల స్థలాల విషయంలో కూడా అధికారులు దొడ్డ మనసు చూపించినట్లయితే చాలా మంది పేదలకు ఈ జీ.ఓ.నెం .58 ద్వారా ఇండ్లస్థలాలు సమకూరే పరిస్థితి ఉన్నది. గౌరవ ముఖ్యమంత్రి గారు మున్సిపల్ అధికారులను పేదల విషయంలో దొడ్డమనసు చేసుకొని పని చేయమని చెప్పడాన్ని మేము కూడా వార్తా పత్రికల్లో చూడటం జరిగింది. దీని ద్వారా వచ్చినటువంటి 3లక్షల పైచిలుకు ధరఖాస్తులకు మున్సిపాలిటీలో ఉన్నటువంటి పేదవాళ్లందరికి కూడా రెగ్యులరైజేషన్ స్కీము ద్వారా మేలు జరిగితే ఆ తరువాత వాటిలో మీరు నిర్మించబోయే రెండుపడకగదుల ఇండ్ల నిర్మాణం విషయంలో మరింత గొప్ప కార్యాచరణతో ముందుకు పోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మేడమ్ డిప్యూటి స్పీకర్: ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ పి. అజయ్‌కుమార్: అధ్యక్షా, మనకు అనేక రకాల కేంద్ర ప్రభుత్వ పథకాలు కూడా ఉన్నాయి. మన రాష్ట్రం, కేంద్రం మున్సిపాలిటీల్లో ప్రవేశపెడుతున్న పథకాల్లో మెప్మా ఒకటి. పట్టణ పేదరిక నిర్మూలనకు సంబంధించిన మెప్మా చాలా మంది అధికారుల నోళ్లల్లో ఉప్మా లాగా తయారయ్యింది. దీనిలో తీవ్రమైన అవినీతి జరుగుతోందనే విషయం కూడా వార్తపత్రికల్లో రావడం జరిగింది. మా ఖమ్మం జిల్లాలో జరిగిన అవినీతిని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. మెప్మా వ్యవస్థలోని అవినీతి పై దృష్టిసారించాల్సిన అవసరమున్నది. దానితోబాటుగా ఖమ్మం కార్పోరేషన్‌కు గత 6నెలలుగా ఇన్‌ఛార్జ్ కమీషనరే ఉన్నారు. పూర్తిస్థాయి కమిషనర్‌ను నియమిస్తామని ముఖ్యమంత్రి గారు గతంలో చెప్పడం జరిగింది. మిగతా కార్పోరేషనల వలె మా ఖమ్మం కార్పోరేషన్‌కు కూడా వీలైన సందర్భంలో IAS అధికారిని లేదా గ్రూప్-1 స్థాయి అధికారిని పూర్తిస్థాయి కమీషనర్‌గా నియమించి మా ప్రాంతాన్ని కూడా అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. హైదరాబాద్ మహా నగరాన్ని విశ్వ నగరంగా మారుస్తామనే ప్రక్రియలో మెట్రో రైల్ కు అధిక ప్రాధాన్యత ఉంది. ఈ మహానగరానికి మెట్రో రైల్ ఒక మణిహారం. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా అధునాతన పరిజ్ఞానంతో all - above the pillars ఈ ప్రాజెక్టు. ఈ మెట్రో రైల్ ప్రాజెక్టు మన నగరానికే కాకుండా దేశానికి కూడా గర్వకారణం. ఈ నిర్మాణాలను పూర్తి చేసి మెట్రో రైల్‌ను 2017కు ప్రజలకు అందుబాటులో తెస్తామని అధికారులు చెప్పడం జరిగింది. ఈ ప్రాజెక్టుకు అలైన్‌మెంట్ మార్పు అతిపెద్ద సమస్యగా ఉంది. మెట్రో రైల్ అసెంబ్లీ ముందు నుంచి కాకుండ వెనుక నుంచి వెళ్లాలనే పట్టుదలతో ముఖ్యమంత్రి గారు ఉన్నారు. ఇలా చేయడం వల్ల ప్రజలపై ఎంత భారం పడుతుందనే విషయాన్ని కూడా ఆలోచించాల్సిన అవసరం ఉన్నది. ఈ విధంగా చేయడం వల్ల మొదటి నుండి చివరి వరకు తీసుకున్నటువంటి మొత్తం అలైన్‌మెంట్ .. కేవలం ఈ నాలుగు లేదా 10 పిల్లర్లు మార్చి చేయడం వల్ల ఈ మెట్రో రైల్ ప్రాజెక్టు సరైన సమయంలో పూర్తవుతుందా లేదా అనే డౌట్ ప్రజల్లో ఉంది. దీంట్లో శషబిషలకు పోకుండా ప్రభుత్వం కూడా పెద్ద మనసుతో, ఈ ప్రాజెక్టు ఎంత త్వరగా పూర్తయితే హైదరాబాద్‌కు మరియు తెలంగాణకు కూడా బ్రాండ్ ఇమేజ్ అంతగా పెరుగుతుంది. విశ్వనగరంలో అనేక లక్షల మంది రవాణా మరియు ట్రాఫిక్ జామ్ వంటి సమస్యలను అధిగమిస్తారు. కాబట్టి ప్రస్తుతం ఉన్న అలైన్‌మెంట్ ద్వారానే మెట్రో రైల్‌ను అనుకున్న సమయంలోనే పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి గారిని ప్రజలు కోరుతున్నారని తెలియజేస్తున్నాను. ఈ విషయంపై మాట్లాడాన్ని నేను అదృష్టంగా భావిస్తున్నాను. ఈ సంబంధిత మంత్రిత్వ శాఖ కూడా ముఖ్యమంత్రి గారి దగ్గరే ఉన్నందున, గతంలో ఉన్నటువంటి 4 కార్పోరేషన్‌లను మరియు ఈ మధ్యనే ఏర్పడిన ఖమ్మం కార్పోరేషన్‌పై కూడా శ్రద్ధ చూపించాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. నిధులు ఎక్కువ శాతం గ్రామల్లో ఉండే పిఆర్ రోడ్లు లేదా ఆర్ అండ్ బి రోడ్లకు వెళ్తున్నాయని, పట్టణ ప్రాంతాల్లో, మున్సిపాలిటీల్లో రోడ్లకు ప్రత్యేక నిధులను కేటాయిండబడటం లేదు. మున్సిపాలిటీల్లో స్వయం పరిపాలన ద్వారా వచ్చే అరకొర నిధులు అభివృద్ధికి ఏమాత్రం కూడా సరిపోవడం లేదు. ఈ కార్పోరేషన్‌లను విశ్వనగరాలుగా కాకపోయిన మంచి నగరాలుగా తయారు చేసుకునే విషయంలో ముఖ్యమంత్రి గారు శ్రద్ధ చూపించాలని అదే విధంగా త్రాగునీటి విషయంలో వాటర్ గ్రిడ్ ద్వారా నీళ్లందిస్తామని చెప్పిన విషయంలో ఇంతకు ముందు

ఒక సూచనను చేయడం జరిగింది. వాటర్ గ్రిడ్ ద్వారా మున్సిపాలిటీలకు, కార్పోరేషన్‌లకు బల్క్ వాటర్‌ను అందిస్తామని, అక్కడ నుండి ఏర్పాటు చేసే డిస్ట్రిబ్యూటరీ వ్యవస్థకు వందలాది కోట్ల రూపాయలు ఖర్చు అయ్యే అవకాశం ఉంది. అదేవిధంగా ప్రతి కార్పోరేషన్‌లో కూడా ప్రతి ఒక్క వ్యక్తికి 150లీటర్లను ఇవ్వడానికి కూడా మనం ఖర్చు చేయాల్సిన డబ్బులు పెద్ద ఎత్తున ఉన్నందున దయచేసి ఈ బడ్జెట్ ఎస్టిమేట్స్ ద్వారా మరియు అప్రోప్రియేషన్ బిల్లును పెట్టే సందర్భంలోపునే కార్పోరేషన్‌లకు మరింత నిధులు పెంచాల్సిన అవసరమున్నదని తెలియజేసుకుంటూ ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

12.15 మరియు 12.30 మ.

**శ్రీ కె. జానారెడ్డి :** అధ్యక్షా, సభ్యులు ఆల్‌రడీ సబ్జెక్ట్ మాట్లాడుతున్నారు. ఆ విషయంలో మా సభ్యుడు మాట్లాడుతున్న సందర్భంలో ఒక విషయం తెలియజేశారు. కార్పొరేషన్ లో జరుగుతున్న మెట్రో రైలు పనుల విషయాన్ని గురించి స్పష్టమైన సమాధానం ఇచ్చే సమయంలో మార్గం "డైవర్షన్" అవుతుందా? ఒకవేళ డైవర్ట్ అయితే ఎన్ని కిలో మీటర్లు అవుతుంది? దానికి ఎన్ని అదనపు నిధులు అవసరమౌతాయి? దాని మీద ప్రభుత్వ దృక్పథం ఏమిటి? ఈ అవసరాన్ని, సాధ్యాసాధ్యాలను, ఆలస్యమైతే జరిగే ప్రమాదాన్ని దృష్టిలో పెట్టుకుని స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన అవసరంవుందని ఆ సబ్జెక్ట్‌తో నేను యాఇడ్ చేస్తున్నాను.

ఆగిపోయాయంటే it is because of this water grid. గతంలో 40లీటర్లుగా ఉన్న ప్రపోజల్‌ని 100లీటర్లుగా చేయాలనే సందర్భంగా ఈ ప్రాజెక్టులన్నీ కూడా టెండర్లు క్యాన్సిలైనటువంటి పరిస్థితి ఉన్నది. వాటర్ గ్రిడ్ పథకం ఉన్నప్పటికి కూడా ఎక్కడైతే కొద్దిమేర పనులను నిర్వహించినట్లయితే నీటిని అందించే అవకాశం ఉన్నవాటిని త్వరితగతిన పూర్తి చేయాలని కోరుకుంటున్నాను. ముఖ్యంగా నా నియోజకవర్గంలో ఆలంపూర్, గద్వాల లో త్రాగునీటి ప్రాజెక్టుకు సంబంధించిన సివిల్ పని మొత్తం కూడా పూర్తి కావడం జరిగింది. ఈ విషయం సంబంధిత మంత్రి గారికి కూడా విధితమే. కేవలం డిస్ట్రిబ్యూటరీ పనులను చేపట్టినట్లయితే నీటిని అందించే సౌకర్యం ఉన్నది. గతంలో వేసినటువంటి పైప్ లైన్ ఫెయిల్ అవడం వల్ల, స్కీము మొత్తం రెండు సంవత్సరాలుగా నిరుపయోగంగా పడి ఉన్నది. సివిల్ పనులన్నీ పూర్తయినప్పటికి కూడా కేవలం డిస్ట్రిబ్యూటరీ పనుల కారణంగా నా నియోజకవర్గ ప్రజలకు త్రాగు నీరందించలేని పరిస్థితుల్లో ఉన్నాము. కావున, ఆర్థికమంత్రి గారిని సంబంధిత విషయాన్ని నోట్ చేసుకోవాలని కోరుతున్నాను. మా నియోజకవర్గంలో కేవలం డిస్ట్రిబ్యూటరీ పనులను చేపట్టినట్లయితే నీరందించే ఆస్కారమున్నది అదీ కూడా మీరు చెప్పినట్లుగా పనులు వేగవంతమైతే 3నెలల్లోనే పనులు పూర్తయ్యే అవకాశమున్నది లేదా కనీసం 6నెలల్లోపైనా మా నియోజకవర్గంలో నల్లాల ద్వారా త్రాగు నీరందించే పరిస్థితి ఉంటుంది. కావున, ఎక్కడ ఏఏ పనులను చేపడితే ఫలితం వస్తుందనే విషయాన్ని ప్రయారిటైజ్ చేసుకొని ఆయా పనులను వెనువెంటనే టేకప్ చేసి త్రాగునీరందించాలని కోరుతున్నాను. వాటర్ గ్రిడ్ పథకమనేది 5 సంవత్సరాల పథకం. ఈ 5 సంవత్సరాల్లో ఇప్పటికే ఒక సంవత్సరం ముగిసింది. గత సంవత్సరం ఈ ప్రాజెక్టు రూ.2వేల కోట్లు, ఈ సంవత్సరం రూ.4వేల కోట్లు ఇవ్వడం జరిగింది. గత సంవత్సరం కేటాయించిన రూ.2వేల కోట్లల్లో ఇప్పటివరకు ఏమీ ఖర్చు చేయలేదు. ఈసంవత్సరం కేటాయించిన 4వేల కోట్ల రూపాయలను కూడా ఎంతమేరకు ఖర్చు చేస్తామనే విషయాన్ని ప్రయారిటైజ్ చేసుకోవాలని, ఎక్కడైతే తొందరగా నీళ్లివ్వగల్గుతామో మొదటగా వాటిని గుర్తించి టేకప్ చేయాలని కోరుతున్నాను. వాటర్ గ్రిడ్ టెండర్లపై పెద్ద దుమారం ఉన్నది. కొంత మంది కాంట్రాక్టర్లను దృష్టిలో పెట్టుకునే ఈ టెండర్ల నిబంధనలను రూపొందించారనే అపవాదు కూడా బయట ఉన్నది. గతంలోనూ, ఇప్పుడూ కూడా అడుగడుగునా తెలంగాణ సెంటిమెంట్‌తో మనం ముందుకు పోవడం జరుగుతోంది. కానీ, వాటర్ గ్రిడ్ టెండర్ల విషయానికి వచ్చేసరికి మాత్రం టెండర్లన్నంటిని కూడా ఆంధ్ర కాంట్రాక్టర్లకు అప్పగించే విధంగా నిబంధనలను రూపొందించారనే ఆరోపణలు ఉన్నాయి. కావున, ఆ ఆరోపణల్లోని వాస్తవాలను తెలియజేయాలని కోరుతున్నాను. ఆరోపణలను నేను చేయడం లేదు. వార్తా పత్రికల్లో వచ్చినటువంటి విషయాలు వాస్తవమా కాదా అని నేను అడుగుతున్నాను. C.D.R., వెళ్లిన కంపెనీలకు ఎలిజిబిలిటి లేకుండా నిబంధనలను రూపొందించడం వల్ల ప్రభుత్వ ఖజానాకు పెద్దఎత్తున నష్టం వాటిల్లితుందనే సమాచారం మాకు ఉన్నది. దీని వల్ల కాంపిటీషన్ లేకుండా చేశారని, ప్రభుత్వం కొంత మంది పెద్ద కాంట్రాక్టర్లకు, ప్రభుత్వం ఇవ్వాలనుకుంటున్న వాళ్లకు సరిపోయే విధంగా, వాళ్లకే టెండర్లు దక్కేవిధంగా నిబంధనలను రూపొందించుకున్నారని తెలుస్తోంది. మనం తెలంగాణ సెంటిమెంట్‌ను అడుగడుగునా కూడా వినియోగించుకుంటున్నాము. కానీ, ఆంధ్ర కాంట్రాక్టర్లకు టెండర్లు దక్కే విధంగా నిబంధనలు రూపొందించడమంటే మన తెలంగాణ ఖజానాకు పెద్ద బొక్క పడుతుందని, కేవలం కాంట్రాక్టర్లకు మేలు చేసే విధంగానే నిబంధనలను రూపొందించారని బయట చర్చ జరుగుతున్నది. కావున, మంత్రి ఈ విషయాలపై సమాధానం చెప్పాలని కోరుతున్నాను. CDR క్లాస్‌కు టెండర్స్ కూడా అవసరం లేదనే విషయాన్ని మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్ నుండి నిర్దిష్టమైన ఆదేశాలు ఉన్నాయని కూడా చెబుతున్నారు. ఈ విషయంలో నాకు పెద్దగా అవగాహన లేనందున నాకున్నటువంటి సమాచారాన్ని మాత్రమే మీకు తెలుపుతున్నాను. మంత్రి గారు సమాధానం చెప్పే సమయంలో ఈ విషయంలో ఉన్నటువంటి వాస్తవాస్తవాలను చెప్పాలని కోరుతున్నాను.

(బెల్)

విద్యుత్ విషయంలో కూడా ముఖ్యమంత్రి గారు పెద్దఎత్తున కృషిచేస్తూ విద్యుత్ లోటున్న మన తెలంగాణ రాష్ట్రాన్ని విద్యుత్ మిగులు రాష్ట్రంగా చేయడానికి వారు చేస్తున్న ప్రయత్నాలను మేము రోజు కూడా వార్తా పత్రికల్లో చూస్తున్నాము.

**1.30 మ.** గౌరవ ముఖ్య మంత్రిగారు విద్యుత్తు పైన పెద్ద ఎత్తున కసరత్తు చేస్తూ, పెద్ద ఎత్తున విద్యుత్తు లోటు వున్న మన తెలంగాణ రాష్ట్రాన్ని "విద్యుత్తు లోటు లేని రాష్ట్రం" గా తీర్చిదిద్దడానికి వారు చేస్తున్న ప్రయత్నం రోజు పత్రికల్లో మేము చూస్తూనే వున్నాము. చాలా సంతోషం. ఇరవై మూడు వేల ... ...

(అంతరాయం)

మీరు చేసిన మంచి పనుల గురించే చెప్తున్నాము. ఇంతకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చేయనట్టు, విద్యుత్తు పోతే మీరు వచ్చిన తరువాతే విద్యుత్తు తెచ్చినట్టు చెప్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఇప్పుడే పుట్టింది. దయ చేసి విమర్శలు చేయడం మానుకోండి. ఐదేళ్ల మీరేమి చేస్తారో చూపించండి. మీరు చేశారు మీరు చేశారు అనే మాటలు బంద్ చేసి ఏమి చేయాలో దాని గురించి మాట్లాడండి.

(అంతరాయం)

మేడమ్ డిప్యూటి స్పీకర్ : అరుణ గారు దయచేసి కంటిన్యూ చేయండి.

శ్రీమతి డి.కె. అరుణ : 2018 సంవత్సరానికి వచ్చే సరికి 23675 మెగావాట్ల విద్యుదుత్పత్తిని పెంచాలని గౌరవ ముఖ్య మంత్రిగారు చెప్పారు. వెనుకబడిన మా మహబూబ్ నగర్ జిల్లాకి ముఖ్యమంత్రిగారు, ముఖ్యమంత్రి కాకముందు మా జిల్లా ఎమ్.పి గా వున్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చింది. మా జిల్లాకు పెద్ద ఎత్తున ప్రాధాన్యతను ఇస్తారు. థర్మల్ పవర్ ప్రాజెక్ట్ వచ్చినా, సోలార్ పవర్ ప్రాజెక్ట్ వచ్చినా మా జిల్లాకు కూడా పదవ స్థానంలో చోటు వుంటుందని అనుకున్నాము. కాని మా జిల్లాలో గట్టు నియోజక వర్గంలో సోలార్ పవర్ ప్రాజెక్ట్ నిమిత్తం గతంలో ఐదు వేల ఎకరాలకు పైగా ప్రపోజల్స్ పంపించడం జరిగింది. దానిలో కొంత అసైన్డ్ లాండ్ వుంది. రేడియేషన్ వున్నటువంటి ప్రాంతం సోలార్‌కి సూట్ అవుతుందని, సోలార్ పార్క్ ఏర్పాటు చేయాలని గతంలోనే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ప్రతిపాదనలు పంపించడం జరిగింది. మన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రిగారు డిల్లీకి వెళ్లినప్పుడు కేంద్ర పభుత్వం వారు ఇమీడియట్ గా ల్యాండ్ హాండ్ఓవర్ చేస్తే ప్రాజెక్ట్ చేపడతామని చెప్పడం జరిగింది. ఇప్పుడు ల్యాండ్ హాండ్ఓవర్ చేయడానికి ఎందుకు లేటు అవుతోంది? ఈ ప్రాజెక్ట్ ఇక్కడి నుండి తరలిపోతుందని, అక్కడ భూమి లేదని కొన్ని తప్పుడు సంకేతాలు వస్తున్నాయి. కాని అక్కడ ప్రభుత్వ అసైన్‌మెంట్ ల్యాండ్ వుంది. అసైనీస్ ఆ ల్యాండ్‌లలో లేరు గుట్టలు గుట్టలు వున్నటువంటి ల్యాండ్.

బెల్. . .

అధ్యక్షా, పూర్తి చేయనివ్వండి, మాటి మాటికి బెల్ కొడితే మాకు డిస్టబెన్స్ అవుతుంది. కేవలం అక్కడ 600 ఎకరాల్లో ప్లెయిన్ ల్యాండ్‌లో వ్యవసాయం చేసుకుంటున్నారు. మిగతా ల్యాండ్ అంతా ఖాళీగానే వుంది. వెంటనే దాని రిపోర్ట్ తెప్పించుకుని ఆ ల్యాండ్‌ను అప్పగించి సోలార్ పవర్ ప్రాజెక్ట్‌ను వెంటనే చేపట్టాలని కోరుతున్నాను. NTPC ద్వారా 4000 మెగావాట్ల థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌ను తెలంగాణ రాష్ట్రంలో చేపడతామని కేంద్రం తెలంగాణ బిల్లులోనే పెట్టడం జరిగింది. మొత్తం 4000 వేల మెగావాట్ల ప్రాజెక్టు నల్గొండలో పెడుతున్నట్లు పేపర్లలో చూడడం జరిగింది. ముఖ్యమంత్రిగారు హెలికాప్టర్‌లో అక్కడికి వెళ్లి పరిశీలించినట్లు, నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. పాలమూరు జిల్లా వెనుకబడిన జిల్లా. నాలుగు ఇరిగేషన్ ప్రాజెట్లు ఇప్పటికే వున్నాయి. ఇంకా కొత్తవి పాలమూరు ఎత్తిపోతల పథకం ద్వారా మనం ప్రారంభించబోతున్నాము. పాలమూరు జిల్లాలో సోలార్ కాకుండా థర్మల్ పవర్‌కు కూడా ప్రాధాన్యత ఇవ్వండి. మహబూబ్‌నగర్ జిల్లాలో 2000 మెగావాట్ల థర్మల్ పవర్ ప్రాజెక్టును ఏర్పాటు చేసే విధంగా ముఖ్యమంత్రిగారు మా జిల్లాను కూడా పర్యటించి చర్యలు తీసుకోవలసిందిగా గారిని కోరుతున్నాను. కార్నాటక, రాయలసీమ బార్డర్‌లో వున్నటువంటి, వెనుకబడినటువంటి మా గట్టు ప్రాంతంలో కూడా ఏరియా సర్వేలు చేయాలని కోరుతున్నాను. ఇటువంటి ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే ఇండస్ట్రీస్ రావాల్సిన అవసరం వుంది. ఇటువంటి ఇండస్ట్రీస్ అన్ని జడ్చర్లకే పరిమితమైపోతున్నాయి. థర్మల్ ప్రాజెక్ట్ కొరకు నీళ్లు దండిగా వున్నాయి. జూరాల ప్రాజెక్ట్ మా దగ్గరే వుంది. రాయచూర్‌కు మా ప్రాంతం గుండానే రైలు మార్గం ద్వారా కోల్ పోతుంది. కాబట్టి, కోల్‌ను లింకేజ్ చేయించి అక్కడ కూడా థర్మల్ పవర్ ప్రాజెక్ట్ ను ప్రారంభించాలని కోరుతున్నాను. వెనుకబడిన పాలమూరు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయమని కోరుతున్నాను. మా మహబూబ్‌నగర్ జిల్లా లో పెద్ద ఎత్తున లో-ఓల్టేజ్ సమస్య వుంది. లో-ఓల్టేజ్‌ను తగ్గించడానికి ఎన్ని సబ్ స్టేషన్స్ కావాల్సి వుంటే అన్ని సబ్ స్టేషన్‌లు దశల వారీగా చేపట్టాలని కోరుతున్నాను. ప్రతి నియోజక వర్గానికి లక్ష ఎకరాలకు సాగు నీరు అందజేసేందుకు TRS పార్టీ ప్రభుత్వాధికారంలోకి రాకముందు ఎన్నికల హామీలో చెప్పడం జరిగింది. గత సంవత్సరం ఇరిగేషన్‌కు కేటాయించిన నిధులు పూర్తిగా ఖర్చు పెట్టలేదు. కాకతీయ మిషన్, మైనర్ ఇరిగేషన్‌కు కలిపి ఈ సంవత్సరం 8,500 కోట్ల రూపాయల నిధులు కేటాయించారు. గత ప్రభుత్వం లో చేపట్టిన, నెట్టంపాడు, భీమా, కల్వకుర్తి, కోయల్‌సాగర్ ప్రాజెక్టులు దాదాపు పూర్తయ్యే దశలో వున్నాయి. దానిలో ప్రత్యేకత కలిగిన బాటిల్‌నెక్స్ కొన్ని వుండొచ్చు, వాటిని ఏ విధంగా పరిష్కారించాలి? నెట్టంపాడు ప్రాజెక్టును ఈ సంవత్సరం జూన్ కల్లా పూర్తి చేస్తామని గత సంవత్సర బడ్జెట్‌లోనే చెప్పారు. కల్వకుర్తిలో లక్ష ఎకరాలకు పైగా నీళ్లు ఇస్తామని చెప్పారు. భీమా లో కొత్త ఆయకట్టుని పూర్తి చేస్తామని చెప్పారు. కాని, ఇప్పటి వరకు ఒక్క కొత్త ఆయకట్టు కూడా రాలేదు. నేను కోరుకునేది ఏమంటే. . .

బెల్ . . .

శ్రీమతి డి.కె. అరుణ : అధ్యక్షా, మాట్లాడనివ్వండి, మా జిల్లాకు సంబంధించిన ముఖ్యమైన విషయం, మీరు మాటి మాటికి బెల్ కొడితే ఎలా?

మేడమ్ డిప్యూటి స్పీకర్ : అరుణ గారు 52 నిమిషాలు మాట్లాడిన తరువాత కూడా బెల్ కొట్టండ్దంటే ఎలా అండి? మిగతా గౌరవ సభ్యులు కూడా మాట్లాడాలి కదా.

శ్రీమతి డి.కె. అరుణ : అధ్యక్షా, ఇరిగేషన్ ప్రాజెక్టులు చాలా ముఖ్యమైనవి. వేల కోట్ల రూపాయల ఖర్చుకు సంబంధించిన విషయం. వేరే సభ్యులకు గంటల గంటల సమయం ఇస్తారు. నేను మా జిల్లాకు, నియోజక వర్గానికి, అంతే కాకుండా ఈ రాష్ట్రానికి సంబంధించిన విషయమే మాట్లాడుతున్నాను.

మేడమ్ డిప్యూటి స్పీకర్ : ఎవరైనా సభ్యులను బట్టే సమయం ఉంటుందండి. ఆల్‌రడీ మీ సభ్యులు మాట్లాడారు. ఇప్పుడు మీరు కూడా మాట్లాడుతున్నారు. ఇంకా స్టేట్‌మెంట్ కూడా వుంది.

శ్రీమతి డి.కె. అరుణ : అప్పుడు TDP పార్టీలో వున్న చంద్రబాబు నాయుడు గారు మా జిల్లాను దత్తత తీసుకుని కూడా గ్రామానికి ఏమీ చేయలేదని అనేక ఉద్యమాలు చేశాము. మా జిల్లాకు ఈ ప్రాజెక్టులు కావాలని పాద యాత్రలు చేశాము. RDS ప్రాజెక్టు కోసం రాయలసీమ వారితో యుద్ధమే చేశాము. ఎన్నో నిరాహార దీక్షలు, ఉద్యమాలు చేసిన తరువాతనే ఈ ప్రాజెక్టులు మేము సాధించుకున్నాము. సమైఖ్య రాష్ట్రంలో కూడా ఎన్నో ఉద్యమాలు చేస్తేనే మాకు ఈ నాలుగు ప్రాజెక్టులు వచ్చాయి. మా జిల్లా కరువు జిల్లా, వలసల జిల్లా అని మా జిల్లాకు ప్రాధాన్యత ఇచ్చి గౌరవ రాజశేఖర రెడ్డి గారు ముఖ్య మంత్రిగా నాలుగు ప్రాజెక్టులు టేకప్ చేశారు. ఆ ప్రాజెక్ట్‌లన్నీ పూర్తి చేసే దశలో ఉన్నాయి. కొత్త ప్రాజెక్టులైనటువంటి జూరాల, పాకాల, నక్కలగండి, పాలమూరు ఎత్తిపోతల వంటి కొత్త ప్రాజెక్ట్‌లను మనం ప్రతిపాదించుకున్నాము. గత ప్రభుత్వం చేపట్టిన వాటిని పూర్తి చేయకుండా కొత్త వాటి మీద దృష్టి పెట్టడం వలన మీకు వచ్చే మెరిట్స్ ఉండవు. కాబట్టి కొత్త వాటి మీద దృష్టి పెట్టే ఆలోచన చేయవద్దని నేను కోరుతున్నాను. ఈ పాత ప్రాజెక్టులు నెట్టంపాడు, భీమా, కల్వకుర్తి, కోయల్‌సాగర్, RDS అంతర్ రాష్ట్ర ప్రాజెక్టు, ప్రాజెక్టు వుండి కూడా నీళ్లు రానటువంటి పరిస్థితి RDS లో వుంది. అక్కడ కూడా సీనియర్ మరియు రిటైర్డ్ ఇంజనీర్లు ఒక లిఫ్టుని ప్రతిపాదించారు. ఆ లిఫ్టుని కూడా వెంటనే పూర్తి చేయాలని కోరుతున్నాను. భీమా ప్రాజెక్టుకు రూ.160 కోట్లు కేటాయించారు. దానిలో రూ.150 కోట్లు AIBP నుండే ఆశిస్తున్నట్లుగా చూపిస్తున్నారు. అంటే ఈ సంవత్సరం జూన్ నాటికి కూడా భీమా ప్రాజెక్టు పూర్తయ్యే అవకాశం లేదు. నెట్టంపాడు లో కొన్ని ఇబ్బందులు వున్నాయి. అందులో 99 ప్యాకేజ్ వుంది అందులో పనులు పూర్తిగా జరగలేదు. ఒక కాంట్రాక్టరు మధ్యలోనే పనులు వదిలేసి వెళ్లారు. దానిలో 1-18 వరకు అంటే కెనాల్ మొత్తం 36కి.మీ. వరకు వుంటుంది.

మేడమ్ డిప్యూటి స్పీకర్ : రెండు నిమిషాల్లో పూర్తి చేయండి.

శ్రీమతి డి.కె. అరుణ : అధ్యక్షా, మరల వేరే సభ్యులు మాట్లాడిన తరువాత సమయం ఇస్తామంటే కూర్చుంటాను.

మేడమ్ డిప్యూటి స్పీకర్ : లేదు మీరు రెండు నిమిషాల్లో పూర్తి చేయండి. వేరే సభ్యులు కూడా వున్నారు.

శ్రీమతి డి.కె. అరుణ : అధ్యక్షా, నాకు పదిహేను నిమిషాల సమయం కావాలి.

మేడమ్ డిప్యూటి స్పీకర్ : 50 ని.మి. లు సమయం ఇచ్చిన తరువాత కూడా మీరు టైం డిమాండ్ చేయడం కరెక్ట్ కాదండి. గౌరవ సభ్యులు స్టేట్‌మెంట్ కూడా అడుగుతున్నారు. అరుణగారు మీరు పూర్తి చేయండి.

جناب اکبر الدین اویسی (Janab Akbaruddin Owaisi): میڈم، ہوم منسٹر صاحب کو Statement دینے دیجیے۔ ہمیں Friday کی نماز کو جانا ہے، آج جمعہ ہے میڈم۔

سرمتی ڈی کے ارونا (Smt.D.K.Aruna): میں وہی بول رہی ہوں، میں بیٹھنے کے لئے تیار ہوں، مجھے بعد میں وقت دیجیے کے لئے بول رہی ہوں۔

అధ్యక్షా, వాళ్లు నమాజ్‌కి వెళ్లడానికి సమయం అయిపోతుందని అంటున్నారు. నేను మరల మాట్లాడడానికి సిద్ధంగా వున్నాను. వాళ్ల స్టేట్‌మెంట్ అయిపోయిన తరువాత సమయం ఇవ్వండి మరల మాట్లాడతాను.

(అంతరాయం)

మేడమ్ డిప్యూటి స్పీకర్ : దయ చేసి పూర్తి చేయండి.

శ్రీమతి డి.కె. అరుణ : అధ్యక్షా, ఇరిగేషన్, పాలమూరు ఎత్తిపోతల పథకం, జూరాల, పాకాల, ప్రాణహిత చేవెళ్ల ఇవన్నీ వున్నాయి కాబట్టి వాళ్ల స్టేట్‌మెంట్ అయిపోనివ్వండి. వాళ్లు హర్రీలో వున్నారు.

మేడమ్ డిప్యూటి స్పీకర్ : అరుణ గారు మీరు తొందరగా పూర్తి చేయండి. తరువాత స్టేట్‌మెంట్ తీసుకుందాము.

(అంతరాయం)

రెండు నిమిషాల్లో పూర్తి చేయండి.

శ్రీమతి డి.కె. అరుణ : అధ్యక్షా, 20 నిమిషాలైన పడుతుంది.

మేడమ్ డిప్యూటి స్పీకర్ : అరుణ గారు 20 నిమిషాల సమయం ఇవ్వమండి. సభ్యులను బట్టి సమయం వినియోగించుకోవాలి. ప్రధానమైన అంశాల కోసం 50 నిమిషాలు ఇచ్చాము. రెండు నిమిషాల్లో పూర్తి చేయండి లేదంటే ప్రభాకర్ గారికి అవకాశం ఇస్తాము.

శ్రీమతి డి.కె. అరుణ : అధ్యక్షా, నాకు పదిహేను నిమిషాలు కావాలి.

మేడమ్ డిప్యూటి స్పీకర్ : గౌరవ మంత్రిగారు.

## పంజాగుట్ట ఆఫీసర్స్ కాలనీ ప్రక్కన ఉన్న పార్క్‌లో పూర్తిగా కాలిపోయి గుర్తు తెలియని శవంపై హోం శాఖ మంత్రి వివరణ.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి :

ఈ రోజు ఉదయము 6.40 నిమిషాలకు సమాచారం అందిన వెంటనే పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్, ఎసిపి మరియు డిసిపి సంఘటన స్థలానికి వెళ్ళడం జరిగినది. అట్టి సంఘటనా స్థలం పంజాగుట్ట ఆఫీసర్స్ కాలనీలో మెయిన్ రోడ్ పక్కనే వున్న కాంపౌండ్ వాల్ లోపల ఉన్న పార్క్‌లో పూర్తిగా కాలిపోయిన గుర్తు తెలియని యువతి శవము కనిపించడం జరిగినది. అట్టి యువతి వయసు దాదాపుగా 20 నుండి 25 సంవత్సరములు. అట్టి శము పూర్తిగా కాలిపోయినందున గుర్తు పట్టలేని స్థితిలో ఉన్నది. అట్టి శవము పక్కన ఒక అగ్గిపెట్టె, కిరోసిన్ బాటిల్ కాలిన స్థితిలో ఉన్నవి. వెంటనే పోలీసులు క్లూస్ టీం, ఫింగర్ ప్రింట్ టీం, డాగ్ స్క్వాడ్ పిలిపించి కేసు విచారణ ప్రారంభించడం జరిగినది.

శవము ఆనవాలు తెలిసుకొనుటకు చుట్టుపక్కల కాలనీ ప్రజలందరినీ సంప్రదించడం జరిగినది. శవము పూర్తిగా కాలిపోయిన స్థితిలో ఉండడంద్వారా ఎవరు గుర్తు పట్టలేదు. శవ పంచనామా చేసిన తర్వాత మరణ కారణాలు తెలిసుకొనుటకు అట్టి శవాన్ని గాంధీ ఆసుపత్రికి పంపించడం జరిగినది. టీం ఆఫ్ డాక్టర్స్‌తో పోస్టుమార్టం నిర్వహించుటకు కోరడమైనది. ఈ సంఘటన పూర్తిగా స్థాయిలో పరిశోధించి ఇది హత్యా లేక ఆత్మహత్య అని తెలిసుకొనుటకు, ఇది హత్య అయితే దానికి కారకులైన వారినిపట్టుకొనుటకు మూడు ప్రత్యేక బృందాలను నియమించడం జరిగినది.

ఇట్టి సంఘటనను కేసు నెంబరు 229/2015 u/s 174 Cr. PC (అనుమానాస్పద మృతి) క్రింద పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగినది.

(Hon'ble Speaker in the Chair)

MR. SPEAKER : Now N.V.S.S. Prabhakar garu……..

(అంతరాయం)

మీది ప్రసంగం ఇంకా పూర్తి కాలేదా? చాలా సేపు అయింది కదా.

(అంతరాయం)

## 2015-2016 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై చర్చ (కొనసాగింపు)

శ్రీమతి డి.కె. అరుణ : అధ్యకా, ఒక పది నిమిషాల్లో పూర్తి చెస్తాను. ఫైనల్ కి వచ్చింది. జస్ట్ ఇరిగేషన్...

MR.SPEAKER : I request to conclude within 5 minutes. దయచేసి ఐదు నిమిషాల్లో పూర్తి చేయండి. ఐదు నిమిషాల తరువాత మైక్ కట్ చేయడం జరుగుతుంది.

శ్రీమతి డి.కె. అరుణ : అధ్యకా, నెట్టంపాడు ప్రాజెక్టులో 99 ప్యాకేజ్ ఇంత వరకు ప్రారంభం కాకుండా ఆలస్యం జరుగుతుంది. కాబట్టి దానిని తొందరగా పూర్తి చేయించి వచ్చే సంవత్సరం ఖరీఫ్ కల్లా పూర్తి చేసి నెట్టంపాడుకు రూ.2 లక్షల ఎకరాలకు గద్వాల, అలంపూర్ నియోజకవర్గాలకు ఆయకట్టు ఇవ్వాలని కోరుతున్నాను. RDS అంతర్ రాష్ట్ర ప్రాజెక్టు కాబట్టి అక్కడ వున్న సుంకేసుల ఆయకట్టుకు RDS ద్వారా నీళ్లు అందడం లేదు. దానిని దృష్టిలో వుంచుకుని రిటైర్డ్ ఇంజనీర్స్ అందరు ఒక ప్రతిపాదన చేసారు. అక్కడ వున్న లిఫ్ట్ వుంటే దానిని లిఫ్ట్ చేసుకుని RDS ఆయకట్టుకు నీళ్లు అందించే అవకాశం వుంది. కాబట్టి, దానిని త్వరగా చేపట్టి వచ్చే ఏడాదికల్లా పూర్తి చేయాలని కోరుతున్నాను.

1.45 మ. అధ్యక్షా, జూరాల, పాకాల, పాలమూరు ఎత్తిపోతల మరియు నక్కలవాగులో కొత్త ప్రాజెక్టులు చేపడు

తున్నట్టుగా ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. జూరాల, పాకాల ప్రాజెక్టులను చేపడితే మా జిల్లాలో వున్నటువంటి ప్రాజెక్టులకు ప్రమాదం వుందనే భావన ప్రజలలో వుంది. లాంగ్ గోయింగ్‌లో ఎత్తిపోతల ప్రాజెక్టులను పూర్తి చేశాక జూరాల, పాకాల ప్రాజెక్టులను చేపడితే, ప్రజలు ఎటువంటి అపోహలకు లోనుకాకుండా వుండగలరు. లేనిచో మా జిల్లాలోని ప్రజలందరూ, అన్ని పక్షాల వారు వ్యతిరేకిస్తారు. పాలమూరు ఎత్తిపోతలు ద్వారా 10లక్షల ఎకరాలకు నీళ్లు అందించాలనే ఉద్ధేశంతో గతంలో కాంగ్రెస్ పార్టీ వున్నప్పుడే ఒక సర్వేకి ఆదేశిస్తూ జీ.ఒ. ఇవ్వడం జరిగింది. కాని జీ.ఒ ఎన్నికల సమయం ముందు విడుదలైనందు వల్ల, ఆ సమయంలో టెండర్ వేసినా సరైనటువంటి వారు ఎంపిక కాలేదు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత దీని మీద డి.పి.ఆర్. తీసుకొని 15 వేల కోట్ల రూపాయల పైచిలుకు అడ్మినిస్ట్రేటివ్‌వారు శాంక్షన్ చేశారని చెప్పారు, కాని వంద కోట్లు మాత్రమే దీనికి కేటాయించారు. ప్రాజెక్టును ఎన్ని సంవత్సరాల్లో పూర్తి చేసే ఆలోచన వున్నదో ప్రభుత్వం తెలపాలి. ప్రాణహిత చేవెళ్ల డిజైన్ మారిస్తే ప్రమాదం అనే భావన అందరిలో వుంది. గతంలోనే ప్రభుత్వం అన్ని విషయాలను పరిశీలించిన తరువాతే ఆదిలాబాదు దగ్గర తుమ్మడిహాట్‌లో ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టింది. 160 టి.ఎమ్.సిలు ఈ ప్రాజెక్టు యొక్క నిర్మాణం కొరకు చేపట్టింది. మన ముఖ్యమంత్రిగారు, మహారాష్ట్రముఖ్యమంత్రిగారితో ఈ విషయంపై చర్చించినపుడు ప్రాజెక్టు ఎత్తు తగ్గించడానికి ఒప్పుకున్నారనే విషయం పత్రికలలో చూడడం జరిగింది. దీనిపై జీవన్‌రెడ్డిగారు కూడా ప్రస్తావించారు. మహారాష్ట్రలో 18వందల ఎకరాలు మాత్రమే ఉంది. కాబట్టి, ఖర్చు ఎక్కువైనా కూడా ముంపు గ్రామాలకు, భూములకు నష్టపరిహారాన్ని ఇచ్చి, ఈ ప్రాజెక్టు ఎత్తు ఏ మాత్రం తగ్గకుండా చూడాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. ఈ ఎత్తు తగ్గించడం వల్ల, డిజైన్ మార్చడం వల్ల, నాలుగు వేలకోట్ల రుపాయల నిధులు వృధా అవుతాయి, కనుక ఈ ప్రాజెక్టును ఎలా డిజైన్ చేసారో అలాగే నిర్మించడానికి మహారాష్ట్రముఖ్యమంత్రి గారిని ఒప్పించాలని నేను కోరుతున్నాను. పోలవరం కోసం 7 మండలాలను పోగొట్టుకున్నాము. జూరాల ప్రాజెక్టులో కొన్ని అప్రూవల్స్ పెండింగ్‌లో వున్నాయని ఆర్థిక శాఖ మంత్రి గారికి మనవి చేస్తున్నాను. ఆర్ అండ్ ఆర్ సెంటర్స్ పనులు, రోడ్ల పనులు, కంపెన్సేషన్ పేమెంట్స్, స్ట్రక్చర్స్ పేమెంట్స్, అన్నీ అప్రూవల్ కాకుండా ఆగి పోయాయి. కావున, పి. ఆర్. ఇ వెంటనే అప్రూవ్ చేసి పేమెంట్స్ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని నేను కోరుతున్నాను. ఈ జూరాల ప్రాజెక్టు వల్ల రైతులు, ఆయకట్టదారులు, "ఆర్ అండ్ ఆర్" సెంటర్లలో, తాగునీటి సమస్యను, ఇబ్బందుతని చాలా పెద్ద ఎత్తున ఎదుర్కొంటున్నారు. కావున సమస్యలు పరిష్కారం కావాలంటే పి.ఆర్.ఇ. ద్వారా వెంటనే నిధులు ఇవ్వాలని కోరుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్: అధ్యక్షా, డిమాండ్స్‌పై మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఇరిగేషన్ విషయానికి వస్తే, గత ప్రభుత్వం 2005లో జలయజ్ఞాన్ని చాలా అట్టహాసంగా ప్రారభించి కోటి ఎకరాల భూమిని సాగులోకి తేవాలని, అలాగే అనేక ప్రాజెక్టులను నిర్మించుకోవచ్చనే ఉద్దేశంతో జలయజ్ఞాన్ని ప్రారంభించారు, కాని 2015 వరకు ప్రాజెక్టు కొనసాగుతున్నది. ఇలాగే మరొక 5 సంవత్సరాలు కొనసాగేటటువంటి పరిస్థితి వున్నట్టుగా అర్థం అవుతోంది. కొత్త రాష్ట్రం, కొత్త ప్రభుత్వం, గౌరవసభ్యులు మంత్రులైనటువంటి వారు ఆనాటి కాలంనుంచి ఈనాటి కాలం వరకు పరిశీలించినట్లయితే..... ఈనాటి గౌరవ మంత్రులు ఆనాడు శాసనసభలో సభ్యులుగా వున్నపుడు ఈ జలయజ్ఞం మొత్తము అవినీతి మయమని, ధనయజ్ఞమని, ఆయకట్టంతా కనికట్టని, పదే పదే ఈ సభలో ఎన్నోసార్లు ప్రభుత్వాన్ని నిలదీసినటువంటి సందర్భాలు, ప్రశ్నించినటువంటివైనం, అనేక అంశాలను వెలుగులోకి తీసుకువచ్చినటువంటి దృశ్యాలు మనం చూశాము. ఇప్పుడున్నటువంటి కొత్త ప్రభుత్వానికి ఇరిగేషన్, జలయజ్ఞానికి సంబంధించినటువంటి విషయాలలో ఎలాంటి విధానాలు వున్నాయో ఈ రోజు స్పష్టం చేయవల్సినటువంటి అవసరం వుందని నేను భావిస్తున్నాను. ముఖ్యంగా పాలెంవాగు, మోడికుంటవాగు, కిన్నెరసాని, వట్టివాగు, సుద్ధవాగు, ఎర్రవాగు, నీలివాగు, రాలివాగు, గొల్లవాగు, వంటి అనేక మధ్యతరహా ప్రాజెక్టులున్నాయి. డి.కె.అరుణగారు చెప్పినట్టుగా నెట్టెంపాడు, భీమ, కల్వకుర్తి కూడా వీటిలో వున్నాయి. ఈ ప్రాజెక్టులు 60నుండి80 శాతం వరకు పనులు పూర్తయి తుది దశకు చేరుకున్నటువంటి సందర్భం కనిపిస్తున్నది. వీటిని ఎంత తొందరగా పూర్తి చేశారో, అలాగే మిగిలిన వాటిని పూర్తి చేయడంలో ప్రభుత్వం ఏ రకమైనటువంటి ఆలోచన చేస్తున్నదో స్పష్టము చేయాల్సిన అవసరం వున్నదని కోరుతున్నాను. వాస్తవ పరిస్థితులను చూస్తే ఇప్పటి వరకు జరిగిన జాప్యానికి కాంట్రాక్టర్లపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో మీ ద్వారా ప్రభుత్వం సమాధానం తెలియచేయాలి. నిధుల కేటాయింపులో కూడా ప్రాధాన్యతా క్రమంలో కేటాయింపులు జరుగకపోవడం వల్ల ఈ ప్రాజెక్టులన్నీ సాగతీస్తూపోతూ వున్నటువంటి పరిస్థితి, దుస్థితి

మనకు తెలుసు. వీటితోపాటు ప్రత్యేక కాంట్రాక్టరీపై, భారీ ప్రాజెక్టులపై, మధ్యతరహా ప్రాజెక్టులపై, ఎస్కలేషన్ కొరకు ప్రభుత్వానికి దరఖాస్తులు పెట్టుకున్నారు. ఆ ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ పొంది రెండు నుండి ఐదు సంవత్సరాల్లో పూర్తి చేయవల్సినటువంటి ప్రాజెక్టులు పూర్తికాక, జాప్యము జరిగిన నేపథ్యంలో, ఆనాటి నుంచి ఈనాటి వరకు ఎస్కలేట్ ఇవ్వాలని కోరుతున్నారు. దీనిపై ప్రభుత్వం ఏం ఆలోచిస్తోంది, ఎలా నిర్ణయం చేయబోతోందో సభ దృష్టికి తీసుకురావల్సిన అవసరం వుందని భావిస్తున్నాను. ఎస్.ఎల్.బి.సి. కి సంబంధించిన ఒక ప్రాజెక్ట్ ఎస్కలేషన్ గురించిన సమావేశంలో, జూన్ రెండు నుంచి ఎస్కలేషన్‌కి అవకాశం ఇవ్వాలని నిర్ణయం జరిగినట్టుగా పత్రికలలో చూశాము. ఈ సమావేశంలో నేను కూడా పాల్గొన్నాను. ఈ విధానాన్నే కాంగ్రెస్ పార్టీ కూడా పాటించింది. జలయజ్ఞం అవినీతి యజ్ఞమని, ఎస్కలేషన్‌ని ఇవ్వకూడదని ఈనాటి గౌరవమంత్రులు సభలో చాలాసార్లు పోడియం మధ్యలో నిరసనలు చేసిన సందర్భాలున్నాయి. కావున, కొత్త ప్రభుత్వం ఏ రకంగా, ఏ మేరకు ఎస్కలేషన్‌పై ఆమోదం తెలపాలని ప్రయత్నం చేస్తోందో వివరణ ఇవ్వవలసిన అవసరం వుందని నేను భావిస్తున్నాను. ప్రాధాన్యత కలిగిన మధ్యతరహా ప్రాజెక్టులపై ఏకధాటిగా 2వేలకోట్ల రుపాయలు యుద్ధప్రాతిపదికన నిధులు ఖర్చు పెట్టడానికి కేటాయింపు చేస్తే ప్రాజెక్టులు తొందరగా పూర్తి అవడానికి అవకాశం వుందని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియచేసుకుంటున్నాను. ఇవన్నీ ఒకవైపు కనపడుతున్న అంశాలైతే, మరొకవైపు ఇ.పి.సి. సిస్టమ్‌ని రద్దు చేశామని కొత్త ప్రభుత్వం వారు చెబుతూనే, వాటిని మరల కొత్తగా చేపడుతున్నారు. రాజశేఖర్ రెడ్డిగారు ఆనాడు ఒక ప్రాజెక్టు పూర్తి కాకముందే ఎక్కువ ప్రాజెక్టులుండాలనే ఉద్దేశంతో, కొత్తకొత్త ప్రాజెక్టులను ప్రారంభం చేశారు. ఏ ఒక్క ప్రాజెక్టు కూడా రెండు పర్యాయాలు శాసనసభ కాలం పూర్తైనా కూడా పూర్తి చేయలేని పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు మరీ మూడు కొత్త ప్రాజెక్టులు తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించాలని, వీటిని ముందుకు తీసుకువెళ్లాలని ఆలోచిస్తున్నది. గత ప్రభుత్వం చేసిన అదే నినాదం, అదే విధానం, ఆ యొక్క అవినీతికే మనం చట్టబద్ధత కల్పిస్తూ ముందుకు పోదామనుకుంటున్నారా, లేదా అన్ని అంశాలను సమీక్షించి పారదర్శకతతో మొత్తం వ్యవస్థనే ప్రక్షాళన చేయడం కొరకు ప్రయత్నం చేద్దామనుకుంటున్నారా, అనే విషయంపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం వుందని నేను భావిస్తున్నాను. ఇప్పటి వరకు వున్నటువంటి సిస్టమ్‌లో 10వేల ఎకరాలు ఒక టి.యమ్.సి.కి వచ్చేటటువంటి విధంగా వ్యవసాయానికి అనుగుణంగా ప్రాజెక్టులు రూపొందించినటువంటి విషయం మనందరికి తెలుసు. 15వేల నుండి 25వేల వరకు స్ప్రింక్లర్, డ్రిప్‌లను ఎత్తిపోతలకు పెట్టి నటువంటి విషయం మనందరం చూస్తున్నాం. ప్రాజెక్టు యొక్క వయబిలిటీ అనే అంశం వచ్చింది, కాబట్టి ఎత్తిపోతల యొక్క ప్రాజెక్టు కింద 15వేల నుండి 25వేల మేరకు ఆయకట్టను ఒక టి.యమ్.సి. కింద చూపించాల్సిన పరిస్థితి ఏర్పడిందని మనకు అర్థం అవుతున్నటువంటి అంశం. గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక సందర్భంలో శాసనసభలో మాట్లాడుతూ 15వేల నుండి 20వేలు పెట్టేటటువంటి విషయంలో మేము సమీక్షిస్తామని తెలియచేసినటువంటి విషయం మనకు తెలుసు. ఈ విషయాల్లో అనేక అనుమానాలకు దారితీస్తున్నటువంటి అంశం ఒకటి ఉంది. ఎత్తిపోతల వయబిలిటీ లేకపోయినట్లయితే, రాష్ట్రప్రభుత్వం నిధులు కేటాయించడంలో ఖర్చు పెట్టడంలో వున్నటువంటి రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ అడ్డు వచ్చేటటువంటి పరిస్థితులున్నాయి. ఎ.ఐ.బి.పి. నిధుల యొక్క వాడకం వినియోగంలో ఆంక్షలు, అడ్డు వచ్చే పరిస్థితి వున్నది. కనుక ప్రాజెక్టుకి ఏదైనా బ్యాంకు ఫండింగ్ చేయాలన్న విషయంలో వయబిలిటీ అనే అంశమే ప్రధానంగా ఫిజబిలిటీ అని చూసేటటువంటి అవకాశం వున్నటువంటి నేపథ్యంలో ప్రభుత్వం ఏ రకంగా ముందుకు వెళుతుందనే అంశంపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం వున్నది. మా యొక్క నియోజకవర్గం విషయాలకు వచ్చినప్పుడు 'కాకతీయమిషన్' లోనూ, 'వాటర్ గ్రిడ్'లోనూ మేము లేము. ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతనిస్తూ ముందుకు వెళుతున్నటువంటి ఈ రెండు ప్రధానమైనటువంటి ప్రాజెక్టులలో హైదరాబాదు నగరం కాని, రంగారెడ్డి జిల్లా శివారు ప్రాంతాలు ఇన్‌వాల్వ్ అయ్యే పరిస్థితి లేనటువంటి నేపథ్యంలో, జంటనగరాల్లో వున్నటువంటి చెరువులను, శివారు ప్రాంతాలలో వున్నటువంటి చెరువులను, అలాగే వ్యవసాయం లేనటువంటి దృశ్యం ఒకవైపున కనపడుతున్నటువంటి నేపథ్యంలో, భూగర్భ జలాలను పైకి తీసుకురావడం కోసం, నీటి నిల్వ యొక్క సామర్థ్యం పెంచడం కొరకు, వర్షపు నీటిని పూర్తిగా ఆదా చేసి నిల్వ చేసుకోడానికి మిషన్ కాకతీయ కింద ఈ హైదరాబాదును, రంగారెడ్డి జిల్లా శివారు ప్రాంతాల్లో వున్నటువంటి చెరువులను, నీటి పరిధిలోనికి తేవడానికి ప్రయత్నం చేయాలని నేను కోరుతున్నాను.

**2.00 మ.** వాటర్ గ్రిడ్‌కి సంబంధించి, జిల్లాలలోనే ఎక్కువ కేటాయింపులు చేసినట్లు మనకు కనబడుతుంది. నా ఉప్పల్ నియోజకవర్గంలోని నలభై కాలనీలలో కనీసం పైప్‌లైన్లు, ట్యాంకులు లేవు. నా నియోజకవర్గంలో కాప్రా సర్కిల్, చిల్కానగర్,

మల్లాపూర్ సర్కిల్, ఏ.ఎస్.రావ్ నగర్, సాయిబాబా నగర్‌లలో అయిదు రోజులకొసారి, వారం రోజులకొకసారి తాగునీటిని సరఫరా చేస్తున్నారు. వాటర్ గ్రిడ్ పథకాన్ని హైదరాబాదు శివారు ప్రాంతాలలో, పంచాయత్ రాజ్‌శాఖ ద్వారా, ప్రభుత్వం ఏ రకంగా చేస్తుందో చెప్పాలి. పురపాలక సంఘాలకు సంబంధించి, పట్టణాభివృద్ధికి పెద్ద పీట వేశారని చెబుతున్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్నటువంటి హైదరాబాద్ శివారు ప్రాంతాలలో ఘోరమైన పరిస్థితి ఉంది. జీహెచ్ఎంసీ కనీస సదుపాయాలను కూడా కల్పించలేని స్థితిలో ఉంది. పన్నులు పెంచి బలవంతంగా వసూలు చేయడం ఏమిటని మీ ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. ఇంటిపన్ను, నీటిపన్ను, వృత్తిపన్ను, బెటర్‌మెంట్ ఛార్జెస్, లేఅవుట్ ఛార్జెస్, ఓపెన్ ల్యాండ్ ట్యాక్సులు ఇలా అనేక రకాల పన్నులను విపరీతంగా పెంచి ప్రజలపై భారం మోపుతున్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్నటువంటి శివారు ప్రాంతాలలో ప్రజలకు తీవ్రమైన ఇబ్బందులు ఎదురవుతున్న దృష్ట్యా, వారి సమస్యలను మీకు తెలియజేసుకుంటున్నాను. పన్నులు పెంచడం కాకుండా అక్రమంగా వసూలు చేస్తున్నారు. దీనికి సంబంధించిన జీఓను అయిదు సంవత్సరాలుగా అబయెన్స్‌లో పెట్టారు. ఈ జీఓ అమలుకు ఏ అధికారి ముందుకు తీసుకురాని నేపథ్యంలో, సడన్ ముందుకు తీసుకొచ్చి, మూడు సంవత్సరాల నుండీ బకాయిలు కట్టాలని, చిన్న షాపులున్న వారిని, ఇళ్లు కట్టుకున్న పేద వారిని ఏ రకంగా వేధిస్తున్నారో మనం పత్రికలలో కూడా చూశాము. ఈ రకంగా బలవంతంగా వసూలు చేస్తున్నారు. చివరికి వాళ్లు కూడా చెత్త తీసుకొచ్చి ఇంటి ముందు పెట్టి ప్రదర్శనలు జరుపుతుంటే, జీహెచ్ఎంసీకి హైకోర్టు మొట్టికాయలు కూడా వేసింది. ఈ విషయం జీహెచ్ఎంసీ అధికారులకు, పురపాలక శాఖ అధికారులకు తెలుసు. రాష్ట్రప్రభుత్వం మన వార్డు, మన పట్టణం, మన ప్రణాళిక అనే కార్యక్రమాలను తీసుకొని మనకు కావలసిన అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటుచేసుకోవడం కోసం మనమే ప్రణాళిక రూపొందించుకున్నామంటే, ఎంతో మంది ఎన్నో ఆశలతో, ఆకాంక్షలతో ఈ ప్రభుత్వం అన్ని రకాలుగా ఉద్ధరిస్తుందని అనుకున్నారు. వాస్తవంగా చూసినట్లయితే, మన వార్డు ఎక్కడో తెలియడం లేదు, మన పట్టణం ఎక్కడో తెలియడం లేదు, మన ప్రణాళిక ఎక్కడో తెలియడం లేదు. జీహెచ్ఎంసీ సిబ్బంది కేవలం పన్నులు మాత్రమే వసూలు చేస్తున్నారు. పన్నుల మీదే దృష్టిపెట్టారు కాని పనులపై దృష్టి పెట్టలేదు. దోమల పరిస్థితి అంతా, ఇంతా కాదు. దోమలు విపరీతంగా వేధిస్తున్నాయి. డెంగీ వ్యాధితో మన భాగ్యనగరంలోనే సుమారు పది మంది మరణించారు. అయినా ప్రభుత్వం పారిశుధ్యంపై దృష్టి సారించలేదు. ఎంటమాలజీ డిపార్ట్‌మెంట్ అధికారులు ఏ మాత్రం పట్టించుకోకపోవడం శోచనీయమని మీ ద్వారా మనవిచేసుకుంటున్నాను. జీఓ నెం. 58, 59 లను జారీ చేశారు. జీఓ నెం. 58 పేదలకు ఊరట కలిగించే విధంగా ఉంది. జీఓ నెం. 59 మాత్రం మధ్య తరగతి ప్రజల నడ్డివిరిచే విధంగా ఉందని మనవిచేసుకుంటున్నాను. శివారు ప్రాంతాలలో 20-25 సంవత్సరాల క్రింద కొనుక్కున్నటువంటి ప్లాట్లలో ప్రజలు ఇళ్లు కట్టుకున్నారు. రిజిస్ట్రేషన్ ఛార్జెస్ కట్టారు, ఇంటి పన్ను, నీటి పన్ను కడుతున్నారు. బెటర్‌మెంట్ ఛార్జెస్, డెవలప్‌మెంట్ ఛార్జెస్, ఓపెన్ ల్యాండ్ ట్యాక్సులు కట్టారు. దీనితోపాటు ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ తీసుకొస్తే, ఆ ఛార్జీలు కట్టారు, బీఆర్ఎస్ తీసుకొస్తే, ఆ ఛార్జీలు కట్టారు. మళ్లీ ఇప్పుడు కొత్తగా, అది సీలింగ్ ల్యాండ్ అని చెప్పి, వారికి నోటీసులు జారీ చేసి అయిదు లక్షల రూపాయల నుండి ఎనిమిది లక్షల రూపాయల వరకూ వసూలు చేయాలని ఆలోచించడం ఎంతమాత్రం సమంజసం కాదని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. రిజిస్ట్రేషన్ వాల్యూని నిర్ణయించడంలో పూర్తిగా అక్రమాలు జరిగాయి. జీఓ నెం. 59 ని అమలు చెయ్యాలని అనుకున్నారు. ఎవరైతే అక్రమంగా ప్లాటును అమ్మారో, ఆ అమ్మినటువంటి వారి దగ్గర నుండి ప్రభుత్వం వసూలు చెయ్యాలి. అప్పుడు ఎల్ఆర్ఎస్, బీఆర్ఎస్ కట్టినటువంటి వారికి మినహాయింపు ఇవ్వాలి. ఆనాటి రిజిస్ట్రేషన్ వాల్యూ ప్రకారం క్రమబద్ధీకరణ చేయాలి కాని, ఈ రకంగా అశాస్త్రీయ పద్ధతిలో వసూలు చేయడం పద్ధతి కాదని మనవిచేస్తున్నాను. జీహెచ్ఎంసీ అధికారులు కనీసం వసతులు, సౌకర్యాలు కల్పించలేని పరిస్థితిలో ఉంటే, కొత్తగా మెట్రో వాటర్ వర్క్స్‌ని తీసుకోవాలని ఆలోచిస్తున్నారు. ఆర్ అండ్ బీ రోడ్ల నిర్వహణ, ఏర్పాట్లను చేతుల్లోకి తీసుకున్నారని వార్తల ద్వారా తెలుసుకున్నాము. శాసన సభాపతి గారు మా నియోజకవర్గంలో పర్యటించారు, ముఖ్యమంత్రి గారు మా నియోజకవర్గంలో రెండు సార్లు పర్యటించారు. రోడ్ల పరిస్థితి ఘోరంగా ఉంది. నా నియోజకవర్గంలో ఉప్పల్, మల్లాపూర్, చర్లపల్లి, నాచారం, జీడిమెట్ల, కాటేదాన్ ప్రాంతాలలో మున్సిపల్ ఇండస్ట్రియల్ ఎస్టేట్స్ ఉన్నాయి. ఆ సంస్థలకు చట్టబద్ధత కల్పించి, ఇండస్ట్రియల్ మున్సిపాలిటీలుగా ఏర్పాటు చేసి కమీషనర్లను, ఛైర్మన్లను పెట్టి, పాలకమండలిని ఏర్పాటుచేసుకొని కార్యక్రమాలు నిర్వహించే విధంగా అవకాశం కల్పించారు. ఇప్పుడు కొత్తగా జీహెచ్ఎంసీ, ఇండస్ట్రియల్ ఎస్టేట్స్‌ని కూడా కలుపుకోవాలని ప్రయత్నం చేస్తుంది. కనీస సదుపాయాలు అందించలేని జీహెచ్ఎంసీ, వాటిని కలుపుకోవడం

ఏమిటి అధ్యక్షా? అధికారాల కోసం జీహెచ్ఎంసీ ప్రయత్నం చేస్తుంది కాని అధికార వికేంద్రీకరణకు, ప్రజలకు కావలసిన సౌకర్యాలు కల్పించడంలో ప్రయత్నం చేస్తున్న దాఖలాలు ఎక్కడా లేవని మనవిచేస్తున్నాను. వరంగల్, ఖమ్మం, నిజామాబాద్, మహబూబ్‌నగర్‌లలో నీటి ఎద్దడి ఏర్పడింది. మనం మార్చి నెలలో ఉన్నాము. ఎండా కాలం మధ్యలో ఉన్నామనే విషయం మనకు తెలుసు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించుకోకపోతే రేపు ఎండాకాలాన్ని ఎలా తట్టుకుంటాము? ప్రజానీకం నీటి ఎద్దడి నుండి తప్పించడం కోసం చర్యలు తీసుకోవలసిన సమయంలో, మనం పన్నులు వసూలు చేసుకుంటూ పక్కదారి పట్టి కాలయాపన చేస్తున్నాము కాని ప్రజల సమస్యలను గుర్తించడంలో వైఫల్యం చెందామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. మిషన్ కాకతీయ, వాటర్ గ్రిడ్ పథకాలకు సంబంధించి హైదరాబాద్ లేదు. ఇళ్లు లేనటువంటి అనేక మంది పేదవారికి ఇళ్లు హైదరాబాదులో ఉన్నాయి. గతంలో ఉన్న ప్రభుత్వాలు, పేదలకు ఇళ్లు ఇస్తామని పది సంవత్సరాల నుండి చెబుతూ వచ్చి ఒక్క ఇల్లు కూడా కట్టిన పాపాన్న పోలేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రెండు పడకగదుల ఇళ్లు కట్టిస్తామని చెప్పారు. మొన్న ఒక ఆర్థిక సంవత్సరం అయిపోయింది. ఈ ఆర్థిక సంవత్సరంలో కేటాయింపులు లేకపోవడం వల్ల ఇది కూడా ఎండమావిగా మిగిలిపోయే పరిస్థితి ఉంది. స్లమ్‌లెస్ సిటీని చెయ్యాలన్నా, స్మార్ట్ సిటీని చెయ్యాలన్నా, విశ్వనగరంగా రూపొందించాలన్నా ఇళ్ల నిర్మాణానికి ప్రాధాన్యతనివ్వాలని నేను ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నిధులు ఎక్కువగా కేటాయించాలి. ఎన్నో రకాలుగా ఇబ్బందులు ఎదురవుతున్న పరిస్థితులను జంటనగరాలలో, ఇతర ప్రాంతాలలో చూస్తున్నాము. ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకి, కేంద్ర ప్రభుత్వోద్యోగులకు ఇళ్లు ఉన్నాయి. ప్రభుత్వాలు బీడి కార్మికులకు ఇళ్లు కట్టిస్తామని చెప్పారు. డీజిపి గారు పోలీస్ కానిస్టేబుళ్లకు ఇళ్లు కట్టిస్తామని చెప్పారు. జీహెచ్ఎంసీకి సంబంధించి శివారు ప్రాంతాలలో సుమారు నలభై వేల మంది పారిశుధ్యం పనిచేస్తున్నారు. అయిదారు వేల మంది ప్లంబింగ్ పని చేస్తున్నారు. ఎలక్ట్రిసిటీ పనులు చేస్తున్నారు. వీళ్లందరూ పేద ప్రజలు. ఒక్కరికి కూడా ఇల్లు లేని పరిస్థితి ఉంది. పారిశుధ్యం పనిచేస్తున్న సిబ్బందికి తప్పకుండా ఇళ్లు కట్టించవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. ఇది మామూలు అంశం కాదు. ఇన్ని రకాల శాఖలకు సంబంధించిన వారికి ఇళ్లు ఉన్నప్పుడు, తెల్లవారుజామున మూడు గంటలకు వచ్చి రోడ్లు ఊడుస్తున్న వారికి ఇళ్లు లేకపోవడం బాధాకరం. ఎండల్లో, చలిలో ప్రాణాలను చేతిలో పట్టుకొని రోడ్లు ఊడుస్తున్న పారిశుధ్య సిబ్బందికి ఇళ్లు లేకపోవడం ఆశ్చర్యకరమైన విషయం. వారికి ఇళ్లను నిర్మించడంలో ప్రత్యేక దృష్టిని సారించాలని కోరుతున్నాను. సిబ్బంది కొరత చాలా తీవ్రంగా ఉంది. ఏఈలుంటే ఈఈలు ఉండరు, ఈఈలుంటే టౌన్‌ప్లానింగ్ సిబ్బంది ఉండరు, వీళ్లందరూ ఉంటే శ్యానిటేషన్ సిబ్బంది ఉండరు. ఉద్యోగ నియామకాలు జరపడం లేదు. పంచాయత్‌రాజ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖల్లో ఉద్యోగులు లేరు, పాఠశాలల్లో, కళాశాలలో ఉద్యోగులు లేరు. ఉద్యోగాల నియామకాలు జరపకపోవడం వల్ల బంగారు తెలంగాణకి జాప్యం జరుగుతుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

**2.15 మ.** ఇంకా రెండు విషయాలున్నాయి. సర్వీస్ ఓరియంటేషన్‌తో అనేకమంది మధ్యతరగతికి చెందినవారు పాఠశాలలు, కళాశాలలు నిర్వహిస్తుంటే వాటిని కమర్షియల్ కింద చూపుతూ పాఠశాలలపై 400రెట్లు పన్ను, కళాశాలలపై 600రెట్లు పన్ను వసూలుచేయడాన్ని ప్రభుత్వం ఏవిధంగా సమర్థించుకొంటుందో నాకు అర్థం కావడంలేదు. ఈ పన్నులను తగ్గించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఈటెల రాజేందర్: అధ్యక్షా, ప్రభాకర్‌గారు మాట్లాడుతూ అక్కడ ఇక్కడ ఖాళీలున్నాయని బ్రహ్మాండంగా చెప్పారు. ఆ సమస్యలపై మీరెన్నిసార్లు ప్రధానమంత్రిగారిని కలిశారో చెప్పాలి. చంద్రబాబునాయుడుగారు ఉద్యోగులను విభజించవద్దు, కార్పోరేషన్లను విభజించవద్దు, హైకోర్టు విడిపోవద్దు, కాళ్లలో కట్టె పెట్టాలని ప్రయత్నిస్తున్నందున మీరైనా ఆ కుట్రలను గమనించి విభజించాలని చెప్పాలి కదా! కేంద్రంలో తెలుగుదేశం పార్టీకి చెందినవారు, రాష్ట్రంలో వారి మిత్రపక్షం భారతీయ జనతాపార్టీకి చెందినవారు మంత్రులుగా ఉన్నారు. అవన్నీ వారు చేస్తూ మమ్మల్ని ప్రశ్నించడం తగునా అని అడుగుతున్నాను. వారు, మీరూ కలిసి ప్రభుత్వంలో కలిసి పనిచేస్తున్న మాట వాస్తవం కాదా? విభజన తర్వాత వచ్చిన సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిది కాదా? తెలంగాణ ప్రభుత్వానికి సీరియస్‌నెస్ లేదని, పట్టించుకోవడంలేదని వారు చెప్పడం మంచిది కాదు. కుట్రలు జరుగుతున్నాయని మీరు అంగీకరిస్తున్నారు కాబట్టి మీ పరపతిని ఉపయోగించండి. కమలనాథన్ కమిటీ రిపోర్టును వ్యతిరేకిస్తున్నారు, హైకోర్టు విడిపోవద్దని కూడా వారు కుట్రలు చేస్తున్న విషయం, జలవివాదాలు, కరెంటు విషయం కూడా మీకు తెలుసు కాబట్టి మీరెందుకు తగు విధంగా స్పందించడంలేదని గౌరవసభ్యులు ప్రభాకర్‌గారిని మీద్వారా అడుగుతున్నాను.

శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్: అధ్యక్షా, గౌరవమంత్రిగారు చెప్పినట్లు కేంద్ర న్యాయశాఖ మంత్రి సదానందగౌడగారు హైకోర్టు విభజనకు సిద్ధమని రాష్ట్రప్రభుత్వానికి లేఖ కూడా రాశారు. తాత్కాలిక వసతి ఏర్పాటుచేయమని కేంద్రం లేఖ రాసి ఇప్పటికి నాలుగు నెలలైతే ఎవరు జాప్యం చేసినట్లు? రాష్ట్రప్రభుత్వమే జాప్యం చేసింది. తాత్కాలిక వసతి చూపించినట్లయితే తెలంగాణకు ఎపుడో హైకోర్టు ఏర్పాటయ్యేది. అలాగే ఐఏఎస్, ఐపిఎస్ విభజనకు సంబంధించిన విషయంలో కొంత జాప్యం జరిగిన మాట వాస్తవమే. రాజకీయంగా నేను మాట్లాడడంలేదు. కొత్త రాష్ట్రంలో, కొత్త ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను తీర్చడంలో మనం ఏవిధంగా ముందుకెళ్లాలి, ఏవిధంగా పరిష్కరించుకోవాలనే అంశాలపైన నేను నిర్మాణాత్మకమైన సూచనలు, సలహాలు ఇవ్వడంతోబాటు నా కర్తవ్యాన్ని నేను గుర్తించే నడుచుకుంటాను. పేదలకు ఇళ్ల నిర్మాణంకోసం నరేంద్ర మోదీగారు కూడా సిద్ధంగా ఉన్నారని, అందుకోసం కొత్త పథకం తీసుకురాబోతున్నారని మనందరికీ తెలిసినదే. ఆ అంశంలోకేంద్రానికి ప్రతిపాదనలు పంపి 50:50 నిష్పత్తిలో పేదలకు ఇళ్ల నిర్మాణం చేయాల్సిన అవసరముందని మేం భావిస్తున్నాం.

శ్రీ ఈటెల రాజేందర్: అధ్యక్షా, నిన్న గాక మొన్న గౌరవ ముఖ్యమంత్రిగారు సమాధానం చెబుతూ నరేంద్ర మోదీగారి నాయకత్వంలో కేంద్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడింది కాబట్టి రూ.5,75,000 ప్రణాళికా బడ్జెట్‌నుంచి రూ.4,65,000కోట్లకు పెట్టుకున్నా కూడా వారి పరిస్థితి ఎలా ఉందో అని చిన్న విమర్శ కూడా చేయని వ్యక్తి మా ముఖ్యమంత్రిగారు. మీ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలకు కూడా మీరు సర్టిఫికెట్లు ఇవ్వకపోవచ్చు కానీ మా ప్రభుత్వం ప్రతి విషయంలో కేంద్రంతో ఢీకొట్టేలా ఉండి ఉంటే మీరు ఈ మాట మాట్లాడితే బాగుండేది. మన ముఖ్యమంత్రిగారు పదిసార్లు న్యూఢిల్లీకి వెళ్లి ప్రధానమంత్రిగారిని కలిసి మా పరిస్థితి బాగాలేదు, ఈ సమస్యలు పరిష్కరించమని కోరారు. కానీ సమస్య పరిష్కారం కాకపోవడంతో న్యాయవాదులు రోడ్లమీదకు వచ్చి పోరాటం చేశారన్న విషయం అందరికీ తెలుసు. పోరాడి, కొట్లాడి తెచ్చుకుంటే తప్ప కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి సహకరించిన దాఖలాలు లేవు. భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం పార్టీ చెట్టాపట్టాలు వేసుకునే ఉన్నాయి కాబట్టే ఈ పరిస్థితి దాపురించిందని ప్రజలకు అర్థమైనది ప్రభాకర్‌గారూ.

శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్: అధ్యక్షా, గౌరవ పార్లమెంటు సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానంలో భాగంగానే కేంద్ర న్యాయశాఖమంత్రి సదానందగౌడగారు లేఖ రాసిన విషయాన్ని చూపించారు. తాత్కాలిక వసతిని రాష్ట్రప్రభుత్వం కల్పిస్తేనే హైకోర్టు విభజన జరుగుతుందని ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు, ఉభయరాష్ట్రాల ఉమ్మడి ఉన్నత న్యాయస్థానానికి చెప్పారు. ఆ విషయంలో జాప్యం మన రాష్ట్రప్రభుత్వంవల్లనే జరిగిందని మరోసారి మీద్వారా సభకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఏ.ఇంద్రకరణ్ రెడ్డి (గృహ, న్యాయ మరియు దేవాదాయ శాఖ మంత్రి): న్యాయవాదులు ఎన్నోసార్లు పోరాటంచేసి చివరకు వారు 45రోజులు కోర్టులను బహిష్కరించారు. సదానందగౌడ గారు హైదరాబాదుకు వచ్చినపుడు న్యాయవాదుల జెఎసి నాయకులు కలిసిన తర్వాత పార్లమెంటు సభ్యులు వినోద్‌కుమార్ గారు లోక్‌సభలో ప్రశ్నించినపుడు హైకోర్టు విభజన ప్రారంభించామని మూడు నెలల కిందట చెప్పారు. వారు చెప్పినట్లు విభజన ప్రారంభం కాలేదు. చివరకు ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకొని శాసనసభలో, శాసనపరిషత్తులో తీర్మానం చేసి కేంద్రానికి పంపించి హైకోర్టుకు భవనం ఏర్పాటుచేస్తామని చెప్పిన తరవాత కూడా ఇప్పటికీ హైకోర్టు విభజన కాలేదు. హైకోర్టు విభజనలో జాప్యం కేంద్రం వద్దే జరిగిందని తెలియజేస్తున్నాను.

శ్రీ టి.రామోహన్ రెడ్డి (పరిగి): అధ్యక్షా, నాకు మాట్లాడే అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. తెలంగాణలోని 119 నియోజకవర్గాలలో 25 నియోజకవర్గాలు పూర్తిగా పట్టణ ప్రాంతంలో ఉన్నాయి. 22 నియోజకవర్గాలలోని భూములకు ఇప్పటికి అందుబాటులో ఉన్న నీటిపారుదల వ్యవస్థద్వారా పాక్షికంగా సాగునీరు అందుతున్నది. రాబోయే కాలంలో 75 నియోజకవర్గాలలో ఒక్కొక్క నియోజకవర్గంలో లక్ష ఎకరాల చొప్పున నీరందించాలని ఎన్నికల సమయంలో చెప్పారు, మేనిఫెస్టోలో కూడా పేర్కొన్నారు. ఆ 75 నియోజకవర్గాలలో ఏయే జలవనరుల నుంచి సాగునీరు అందిస్తారో తెలియజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు భారీఎత్తున చేపడతామని అధికారంలోకి వచ్చినప్పటినుంచి ప్రభుత్వం భారీస్థాయిలో ప్రచారం చేసుకుంటున్నది కానీ ఫలితం కనబడడంలేదు. 2015-16 బడ్జెట్‌లో సాగునీటిరంగానికి రూ.6500కోట్లు కేటాయించారు కానీ ఇప్పటివరకు కేవలం రూ.3200కోట్లు మాత్రమే ఖర్చుచేసినట్లు రికార్డులు తెలుపుతున్నాయి. వచ్చే ఆర్థికసంవత్సరానికి కూడా ఇదే స్థాయిలో కేటాయించేందుకు ప్రభుత్వం కసరత్తు చేసింది. ప్రాజెక్టుల నిర్మాణంలో జాప్యం కారణంగా ఈ ఏడాది నిర్దేశించుకున్న లక్ష్యం ముందుకు

సాగడంలేదు. తక్షణ ఆయకట్టు ఏర్పడే ప్రాజెక్టులకు భారీగా నిధులు కేటాయించి వెంటనే పూర్తి చేస్తామని, మార్చి నాటికి ఆరు లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కానీ ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో కేవలం రెండువేల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందించగలిగింది. రాష్ట్రంలో నీటిపారుదల ప్రాజెక్టులకు సకాలంలో నిధులు విడుదల చేయకపోవడంతో అవి ఎప్పటికి పూర్తవుతాయో తెలియని పరిస్థితి ఏర్పడింది. ప్రాజెక్టుల నిర్మాణంలో జాప్యం కారణంగా ప్రాజెక్టుల వ్యయం మూడురెట్లు పెరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇదే పరిస్థితి కొనసాగుతోంది. తెలంగాణ రాష్ట్రసమితి అధికారంలోకి వచ్చిన తరవాత నీటిపారుదల ప్రాజెక్టులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తిచేస్తామని గౌరవ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు ప్రకటించారు. ఇప్పటికీ పలుమార్లు సమావేశమై సమీక్షించారు. ప్రభుత్వం గత సంవత్సరం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో భారీ, మధ్యతరహా ప్రాజెక్టులకోసం రూ.6500కోట్లు కేటాయించడం పట్ల వ్యవసాయదారులు చాలా అసంతృప్తిని వ్యక్తంచేస్తున్నారు. ఇదే తరహాలో బడ్జెట్‌లో ఆ రంగానికి కేటాయింపులు చేస్తే పెరుగుతున్న వ్యయానికి కేటాయించిన మొత్తం ఏమాత్రం సరిపోదని రైతాంగం బాధపడుతున్నారు. మార్చి నెలాఖరుకు ఆర్థికసంవత్సరం ముగుస్తున్నప్పటికీ కేటాయించిన బడ్జెట్‌లో సగం నిధులు కూడా విడుదల చేయకపోవడం చర్చనీయాంశంగా ఉంది. పూర్తయ్యే దశలో ఉన్న ప్రాజెక్టులకు నిధులు కేటాయించక, నిధులు కేటాయించిన ప్రాజెక్టులు పూర్తిగాక ఎక్కడ ఉన్నవి అక్కడే ఉన్నట్లుగా పరిస్థితి ఉంది. భూసేకరణకు సంబంధించి పరిహారం చెల్లించకపోవడం, ఎస్కలేషన్ పేరుతో కాంట్రాక్టర్లు పనిచేయకపోవడంతో పనులు ఆగిపోయాయి. ఈ ఏడాది కొత్తగా ఆరు లక్షల ఎకరాలకు సాగునీరందిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీ కూడా నీటిలో కలిసిపోయేలా ఉంది. మహబూబ్‌నగర్ జిల్లాలోని కల్వకుర్తి, నెట్టెంపాడు, రాజీవ్ భీమా, కోయిల్‌సాగర్, వరంగల్లు, కరీంనగర్ జిల్లాలలోని ప్రాజెక్టులలో ముఖ్యంగా ఎస్సారెస్పీ వరదకాలువ, ఎల్లంపల్లి, దేవాదుల ప్రాజెక్టు, ఖమ్మం జిల్లాలో రాజీవ్‌సాగర్, ఇందిరాసాగర్ ప్రాజెక్టులలో 80శాతం నిర్మాణం పూర్తయినది. ఆ విషయాలన్నింటిపై మా నాయకుడు జానారెడ్డిగారు ఈ సభలోనే మాట్లాడుతూ 80శాతం పూర్తయిన ప్రాజెక్టులకు సత్వరమే నిధులు కేటాయించి పూర్తి చేయాలని తెలియజేయడం జరిగింది. 2015-15లో సాగులోకి తేవాలనుకున్న ఆయకట్టు లక్ష్యం 6,27,607 ఎకరాలు, స్థిరీకరించాల్సిన ఆయకట్టు 12వేల ఎకరాలు కాగా ఫిబ్రవరి 2015 లోగా కొమరం భీమ్ ప్రాజెక్టు ద్వారా మాత్రమే 2000ఎకరాలకు నీరందించారు. 2015-16లో నిర్దేశించుకొన్న ఆయకట్టు లక్ష్యం 6,72,000 కాగా ప్రభుత్వ ప్రణాళికాలోపం వల్ల అధికారులు చొరవ చూపలేకపోతున్నారు. ప్రధాన ప్రాజెక్టుల పరిధిలో భూసేకరణ సమస్యలు, పరిహారం చెల్లింపులో జాప్యం, ఎస్కలేషన్ ఛార్జీలు పెంచాలంటూ పనులు నిలిపివేసిన కాంట్రాక్టర్లపై ఏమి చర్యలు తీసుకోవాలో తేల్చుకోలేని స్థితిలో ప్రభుత్వం ఉంది. మీ ప్రభుత్వం నిర్దేశించుకొన్న లక్ష్యం 47,47,736ఎకరాలను సాగులోకి తీసుకురావడంతోబాటు అదనంగా స్థిరీకరించాల్సిన ఆయకట్టు 42వేల ఎకరాలు. ఇప్పటివరకు అందుబాటులోకి వచ్చింది కేవలం 4,20,601 ఎకరాలు. ఇంకా వృ ద్ధిలోకి రావలసింది 41,27,275 ఎకరాలు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులలో పెరిగిన ధరలకు అనుగుణంగా ఎస్కలేషన్ జరపాలన్న కాంట్రాక్టర్ల డిమాండ్లపై ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుందో చెప్పడంలేదు. వార్షిక ప్రణాళికలో ఈ రంగానికి రూ.8,500కోట్లు మాత్రమే ప్రతిపాదించారు. చెరువుల అభివృద్ధి అంటూ ఆరునెలలుగా చెబుతున్నా ఒక్క చెరువులో కూడా పనులు ప్రారంభం కాలేదు. నా నియోజకవర్గంలో నాకు తెలియకుండా ఓడిపోయిన అభ్యర్థి చెరువుల అభివృద్ధి పనులు ప్రారంభిస్తే నేను మీవద్దకు వచ్చి ఫిర్యాదు చేశాను. ఇక్కడ శాసనసభ సమావేశాలు జరుగుతుండగానే అక్కడ పనులు ప్రారంభిస్తున్నారు. వ్యవసాయరంగానికి ముఖ్యమైన ఎత్తిపోతల పథకాలకు, ప్రాజెక్టుల ఆధునీకరణకు ఆశించిన స్థాయిలో నిధులు కేటాయించలేదు. 15ఎత్తిపోతల పథకాలకు ఈ సంవత్సరం కేటాయింపులు లేవు. నిజాంసాగర్ ఆధునీకరణకు రూ.200కోట్లు అవసరమైతే కేవలం రూ.89.86లక్షలు మాత్రమే కేటాయించారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గురించి అసలు ప్రస్తావనే లేదు. నల్గొండ జిల్లాలోని చిన్న ప్రాజెక్టులైన డిండికి రూ.30లక్షలు, ఆసిఫ్‌నగర్‌కు రూ.80లక్షలు, మూసీ ప్రాజెక్టుకు కోటి రూపాయలు కేటాయించి మొండిచేయి చూపించారు. ఇక జూరాల-పాకాల ప్రాజెక్టు సర్వే సంగతి చూస్తే గత ఏడాది రూ.5కోట్లు కేటాయించగా, ఈసారి రూ.3.67కోట్లకు తగ్గించారు. జిల్లాలో సాగు, తాగునీటికోసం రెండు ప్రాజెక్టులు ప్రకటిస్తున్నామని చెప్పారు. ఈటెల రాజేందర్‌గారు పాలమూరు ఎత్తిపోతల పథకం, నక్కలగండి ప్రాజెక్టులద్వారా లక్షలాది ఎకరాలకు సాగునీరు అందిస్తామని చెప్పినా కేటాయింపులు మాత్రం లేవు. మరో పెద్ద ప్రాజెక్టు అయిన ఎస్సారెస్పీ రెండోదశకు ఈసారి కేటాయింపులు తగ్గాయి. గత సంవత్సరం కన్నా రెండు కోట్లు తగ్గించి కేవలం రూ.23కోట్లతో సరిపెట్టారు. దాదాపు వెయ్యి కోట్ల రూపాయల అంచనాతో ప్రారంభించిన ఈ ప్రాజెక్టుకు గత నాలుగేళ్లలో కేవలం

రూ.150కోట్లు మాత్రమే కేటాయించడంతో మా జిల్లాలోని తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలకు తాగునీరు, సాగునీరు అందించడం ఇప్పట్లో సాధ్యమయ్యే పరిస్థితులు కనిపించడంలేదు. నాగార్జునసాగర్ ఆధునీకరణకు భారీస్థాయిలో కోతలు విధించారు. గత ఏడాదికాలంగా రూ.425కోట్లు కేటాయించిన ప్రభుత్వం ఈసారి రూ.200కోట్లకు తగ్గించింది. ఆధునీకరణకు కేటాయించినది రూ.154.63కోట్లు, మరో రూ.12.50కోట్లు డ్యాం భద్రతకు కేటాయించారు. ఈ పరిస్థితుల్లో కాలువ చివరి భూములకు నీరందకపోవడంతో కనీసం కాలువలకు మరమ్మతులు చేయరా అని రైతులు బాధపడుతున్నారు. గతంలో రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు చేవెళ్లవరకు మాత్రమే ఉంది. అప్పుడు ముఖ్యమంత్రిగారు వికారాబాద్ పర్యటనకు వచ్చినపుడు రైతులను వారి దగ్గరకు తీసుకెళ్లి రంగారెడ్డి జిల్లాలో వ్యవసాయం ఎక్కువగా పరిగి ప్రాంతంలోనే జరుగుతున్నది కాబట్టి పరిగివరకు ఆ ప్రాజెక్టును కొనసాగించాలని నినాదాలు చేయించి ఆ ప్రాజెక్టును పరిగి వరకు పొడిగించమని కోరినపుడు అప్పుడు ముఖ్యమంత్రిగారు వేదికపైనుంచి ఆ ప్రాజెక్టును పరిగివరకు పొడిగిస్తున్నానని ప్రకటించారు. మన ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుగారు మహారాష్ట్ర ముఖ్యమంత్రిగారితో సమావేశమైనపుడు ప్రాణహిత-చేవెళ్ల డ్యాం ఎత్తును తగ్గిస్తానని చెప్పారు. గజ్వేల్‌లోని ప్రాజెక్టుల సామర్థ్యం పెంచుతామని కూడా చెప్పారు. ఆ విషయం తెలిసి పరిగి నియోజకవర్గ ప్రజలు చాలా ఆందోళన చెందుతున్నారు. ఎందుకంటే డ్యాం ఎత్తు తగ్గించడం మూలంగా ఈ ప్రాజెక్టులో టెయిల్‌ఎండ్ నా పరిగి నియోజకవర్గం రాకుండా నీళ్లు ఆగిపోతాయని రైతులు బాధ పడుతున్నారు. నా నియోజకవర్గమైన పరిగిలోని శంకర్‌పల్లి దగ్గర రూ. 200 కోట్ల పనిని పటేల్ ఇంజనీరింగ్ కంపెనీ ఇప్పటికే పూర్తి చేసింది.

2.30 మ. కాబట్టి, ఈ రూ.200కోట్లు నిరుపయోగం అయ్యే పరిస్థితి ఉన్నది. ఈ ప్రాజెక్టు నిర్మాణం కొరకు ఇప్పటివరకు రూ.8,000 కోట్లను ఖర్చు పెట్టడం జరిగింది. కావున, గతంలో ఉన్న డిజైన్ ప్రకారంగానే ప్రాజెక్టును పూర్తి చేయాలి. మహారాష్ట్ర ప్రభుత్వానికి రూ.500 కోట్ల రూపాయలను పరిహారం కింద ఇవ్వడం జరిగిందనే విషయాన్ని ముఖ్యమంత్రి గారు తెలియజేశారు. ఇంకా ఏమైనా ముంపు గ్రామాలు మిగిలి ఉన్నట్లయితే వాటికి కూడా పరిహారం ఇచ్చి గతంలో ఉన్న డిజైన్ ప్రకారమే ఈ ప్రాజెక్టును కొనసాగించాలని కోరుతున్నాను. అదే విధంగా పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము విషయంలో కోయిల కొండ దగ్గర 70 TMC ల మొట్టమొదటి లిఫ్ట్ వస్తుంది. రెండో లిఫ్ట్ పరిగి నియోజకవర్గంలో గండ్రేడు వద్ద 35 TMC ల లిఫ్ట్ వస్తుంది. మూడో లిఫ్ట్ కూడా పరిగి మండలంలో వస్తున్నది. గతంలో గవర్నర్ ప్రసంగంలో కూడా ఈ ప్రాజెక్టు గురించి చెప్పడం జరిగింది. ఈ ప్రాజెక్టుకు ప్రాధాన్యతను ఇస్తామని కూడా చెప్పడం జరిగింది.

మిస్టర్ స్పీకర్: ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ టి.రాంమోహన్ రెడ్డి : రూ.25వేల కోట్ల అంచనాతో పేర్కొన్నప్పటికి కేవలం రూ.100 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది. గౌరవ నీటి పారుదల మంత్రి హరీష్‌రావు గారి దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లినప్పుడు ఈ రూ.100కోట్ల ను తీసి వేసి బడ్జెట్‌లో ఉన్నటువంటి రూ.6,500 కోట్లల్లో రూ.1,500-2,000 కోట్ల రూపాయలను ఈ ప్రాజెక్టు కొరకు ఉపయోగించుకునే విధంగా సమకూర్చడం జరుగుతుందని చెప్పడం జరిగింది.

(బెల్)

ఈ మూడు లిఫ్ట్‌లకు కూడా ఒకే టెండర్‌ను పిలవడం జరిగింది. ముఖ్యమంత్రి గారు గతంలో ఒక సభలో ప్రసంగిస్తున్న సమయంలో ఈ ప్రాజెక్టును డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు ప్రారంభించారని పొరపాటున చెప్పడం జరిగింది. కానీ, ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దీని కొరకు టెండర్స్‌ని పిలవడం జరిగింది. ముఖ్యమంత్రి గారు షాద్‌నగర్ నియోజకవర్గం కొత్తూర్‌లో ఆసరా పింఛను పథకాన్ని ప్రారంభిస్తున్న సమయంలో ఒకనెల లోపల పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్‌కు పనులు ప్రారంభిస్తామని వేలాది ప్రజల ముందు ముఖ్యమంత్రి ప్రకటన కూడా చేయడం జరిగింది.

మిస్టర్ స్పీకర్: ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ టి.రాంమోహన్ రెడ్డి : ఇది జరిగి కూడా ఆరు మాసాల కాలం దాటి పోయింది. కోయిల కొండ నుండి మొదలుకొని షాద్‌నగర్ నియోజక వర్గం కొందుర్ వరకు మూడు లిఫ్ట్‌లు వస్తున్నాయి. వీటిలో 45 TMCలకు సంబంధించిన ప్రాజెక్టులు పరిగి నియోజక వర్గంలో ఉన్నాయి. కాబట్టి, ముఖ్యమంత్రి గారు అతి తొందరగా ఈ ప్రాజెక్టుకు సంబంధించిన శిలాఫలకాన్ని వేయాలని మీ ద్వార కోరుతున్నాను. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును డిజైన్ చేసిన ఇంజనీర్స్ ''రెయిన్ వాటర్ హార్వెస్ట్''కు సంబంధించిన విషయంలో ఒక కొత్త ప్రతిపాదనను శాసన సభ్యులందరికి ఇవ్వడం జరిగింది. పొలాల్లో జేసీబి ద్వారా ప్రతి 100 మీటర్లకు కొంత డెప్త్‌లో **ట్రెంచ్ చేసి** కాలువను తీసినట్లయితే

వర్షం ద్వారా వచ్చిన ప్రతి చుక్క నీరు కూడా పొలానికి వెళ్లి చేను కింద చెరువు లాగా మారుతుందని, దాని కొరకు ఎకరానికి రూ.1000 మాత్రమే ఖర్చు అవుతుందని రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ చంద్రమౌళి గారు చెప్పడం జరిగింది. రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ చంద్రమౌళి గారు నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి దగ్గర పాల్వాయిలో సొంత ఖర్చులతో ఈ కార్యక్రమాన్ని సక్సెస్‌ఫుల్ గా చేయడం జరిగింది. కేవలం రూ.1,200 కోట్ల ఖర్చుతో తెలంగాణను మొత్తం కూడా సస్యశ్యామలం చేయవచ్చనే రిపోర్ట్‌ను కూడా ఇవ్వడం జరిగింది. ఇలాంటి పథకాన్ని తీసుకవచ్చినట్లయితే తక్కువ ఖర్చుతో తెలంగాణ ప్రజలను ఆదుకున్నవాళ్లం అవుతాము. అదే విధంగా మిషన్ కాకతీయ విషయంలో........... (మైక్ కట్ చేయడం జరిగింది)

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: మీ మైక్ ఆన్‌లో లేదు.ప్లీజ్ వైండ్ అప్. మీరు ఒక్క నిమిషంలో పూర్తి చేయండి.

శ్రీ టి. రామ్ మోహన్ రెడ్డి : రోడ్లు, భవనాలకు రూ.2,421 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. (మైక్ కట్ చేయడం జరిగింది)

MR. SPEAKER: The House is adjourned to meet at 9.30 a.m., tomorrow.

(Then the House adjourned at 2.35 p.m., to meet again at 9.30 a.m., on Monday, the 23th March, 2015)

**“Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad.”**